శ్రీ

సంగీతరసతరంగిణి

యను

బుద్ధనాటకము.

ఇది

తృతీయాంకము సగమువఱకు

దాసు నారాయణరావు B.A., B.L., గారిచేతను,

తక్కినది

దాసు శ్రీరాములుగారిచేతను

రచియింపఁబడినది.

[illegible]

కాకినాడ.

శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడెను.

1907.

వెల రు 0-12-0 లు.

పీ ఠి క.

ఈనాటకమును క్రోధిసంవత్సర చైత్రమాసములో (1904 యేప్రిల్) నారంభించి దాసు నారాయణరావు B.A., B.L., రెండంకములును మూడవయంకములో ఇఱుకుగృహంబులుఁ మలినహేయనివాసములు అను వృత్తముసగమువరకును రచియించినపిమ్మట క్రోధిసంవత్సర భాద్రపదశుద్ధమున (1904 సెప్టెంబరు) రోగపీడితుఁడై యొకసంవత్సరముమాత్రము భూలోకమునందుజీవించి విశ్వావసుసంవత్సర భాద్రపదశుద్ధమున (1905 సెప్టెంబరు) పునరావృత్తి రహితశాశ్వతపదవినొందెను. అంతట అతనితండ్రినగు నేనతనియిష్టమును గైకొనియున్నవాఁడనైనందున ఆపద్యముయొక్క మూడవచరణమును మొదలుచేసుకొని తుదముట్టించితి.

ఇది ఆర్నాల్డుదొరగారి లైట్ ఆఫ్ యేష్యాననుసరించి వ్రాయబడినదిగాని కొన్నిచోటుల రసోచితముగా ఎక్కువచేయబడినది. కొన్ని భాగములు విడువబడినవి.

పదుగురికి తెలియునట్లు తేలికశైలిని వ్రాయబడినది. తప్పులు కుప్పలుతెప్పలు అయినను సాధారణముగా నాటకము జనానందకరముగా నేయుండునని తలంచెదను. దృశ్యప్రబంధముగాన ప్రయోగకాలమునందు సరసులు రసము గ్రహింపవలయుఁగాని పఠనీయమని యూరక పఠించినమాత్రముచే నట్టియానందము ననుభవింపవలను గలుఁగదు. ఎట్లైన సజ్జనులకువందనములుచేసి తప్పులు క్షమింపఁగోరెదను.

విధేయుడు

దాసు శ్రీరాములు.

శ్రీరామసహాయము.

సంగీతరసతరంగిణి

యను

బుద్ధనాటకము.

ప్రస్తావన.

సూత్రధారుడు—(వచ్చి).

(సరస్వతీప్రార్థనము)

పాట.

దేవీకటాక్షముం దనుమ్మా - దీనపాలినీ
దివ్యభవ్య సద్గుణాలు - దీప్తమగుననీ॥ దే॥
సత్యమైనవాక్యమిమ్మా - సర్వసాక్షిణీ
జ్ఞానానూన మానసాన - సంనిధానమునీ॥ దే॥
కలావతీసుశోభినీ - గదే సరస్వతీ
ఘనాఘనాభ వేణివాణి - కలభాషిణీ॥ దే॥

(గణపతిప్రార్థనము)

పాట.

భజేహం - గజాననమ్
ప్రణావనమ్ - ఫలాశనమ్॥ భజే॥
పరాత్పరమ్ - గణేశ్వరమ్
మనుష్యగమ్ - మహోదరమ్॥ భజే॥
సుధీవరమ్ - గుణాకరమ్
సుధాంబరమ్ - సుపుష్టిదమ్॥ భజే॥

(హారతిపళ్లెమును కనులనద్దుకొని లోపలయిచ్చి పువ్వులుచేతిలోనుంచుకొని)

(నాంది)

సూత్ర—

సీ॥ ఆద్యంతరహితాబ్జ జాండజాలము నాత్మ
విజ్ఞానదీప్తిచే వెలుఁగఁజేసి
సంఖ్యాతిగతభూత సంచయంబాత్మీయ
కారుణ్యజలధిమగ్నంగఁజేసి
సకలధర్మతమరా చారసంఘము నాత్మ
సంకల్పహోమాగ్ని సంస్కరించి
దుర్జ్ఞేయభవకర్మ దుర్దాంతఫలమాత్మ
దివ్యయోగప్రౌఢిఁ దేటపఱచి॥
గీ॥ ధరనహింసయె పరతరధర్మమనుచు
పరమసౌఖ్యంబునిర్వాణ పదవియనుచు
తత్త్వమెఱిఁగించు నవమావతారమైన
బుద్ధదేవుండుమిమ్ములఁ బ్రోచుఁగాత॥
(అని పుష్పములసభ మీఁదఁజల్లి)

నటీ! యీయాలస్యమేమి? ఇంక బయలుదేరవమ్మ.

నటి—(వచ్చి)

అయ్యా! వచ్చితి నేమియాజ్ఞ సెలవిండు?

సూత్ర—ఈరాత్రియందు ఒకరసవంతమైన క్రొత్త నాటకము నభినయించవలసి దని యీసభవారు సెలవిచ్చుచున్నారు. కావున నీశరదృతువునధికరించి యొకపాటపాడుము.

నటి—చిత్తము. ఆలాగున నేజరగించెదను.

పాట.

ఈశరన్మాసముఖము ఎంతయుసుఖమా
కేశవుండునిదురవిడిచి మేలుకొనియెనా॥ ఈ
ఆకసంబువిమలమాయె నభ్రరహితమై
పోకమ్రానుమిగులఁబండె జోకమీఱనా॥ ఈ

ఎల్లమొడలరెల్లు పూఁతలేపుమీఁ జెనూ
భిల్లివెదురుపొదలక్రిందఁ బాటఁబాడెనూ॥ ఈ॥
యతికివాల్గునెలలవి యతిసాంతమాయెనూ
ప్రతిభటించియుద్ధమునకు రాజువెడలెనూ॥ ఈ॥
మందయానకంటదాయె మలయవాయువూ
గందమొల్లదాయెకస్తురి కనకమాయెనూ॥ ఈ॥

సీ॥ విఱచినవరికంకిఁ గఱచిననోటితోఁ బలుకక రాచిల్కపాఱఁజొచ్చె
క్రొమ్మావిలేలేఁ జిగురులేకమదమఱి కూయకకోయిలకొమ్మలెక్కె
గగనంబుకైచూచి కార్హాయిల్ గనరాక పురివిప్పకయ నెమ్మిపొదలదూరె
కోఁతవేగిరమునఁ గొడవలిచేఁబూని పాడకకాపెతపోఁడుఁబొచ్చె॥

గీ॥ మన్మథవికారహేతు సామగ్రికెల్ల
నోరుమూయించెఁగాని యీశారదంబు
శుద్ధతత్త్వప్రసంగైక బుద్ధులకును
జాకచక్యంబుఁగలిగించె సాధువగుచు॥

సూత్రధారమూర్ధన్యా! ఇంక నేమిసెలవు?

సూత్రి—మఱియిప్పుడే నాటకమునభినయించి యీసభను సంతోషపెట్టఁగలమో యాలోచించుము.

నటి—ఆలోచించవలసినదేమున్నది. మొన్న మొన్న నే విశ్వావసు సంవత్సరంబున దాసు నారాయణరావు పంతులు బి. యె. బి. యల్. గారును వారితండ్రిగారగు దాసు శ్రీరామపండితులవారును రచియించియున్న సంగీతరసతరంగిణి యను బుద్ధ నాటకమును మనభరతులందఱును జక్కఁగా నేర్చుకొని యుండిరిగదా! అది యీసభను సంతోషపెట్టునని నేనుతలంచెదను.

సూత్రి—నీయాలోచనము చక్కఁగానున్నది. అట్లేకావించెదముగాని త్వరగాఁ బోదముపద.

(అని యిరువురు నిష్క్రమించుచున్నారు)

ప్రస్తావనసరి.

సంగీతరసతరంగిణి

యను

బుద్ధ నాటకము.

ప్రథమాంకము.

ప్రథమరంగము—అరణ్యము.

(దేవదత్తుఁడును సేవకుఁడును ప్రవేశించుచున్నారు.

దేవ—సేవకా! అల్లదే యారాయంచపిండునుగనుఁగొమ్ము.

ఉ॥ నీలతరాభ్రభాగమున నిద్దపుకాంతులుగ్రుమ్మరించుచున్
మాలికగట్టిపోవుసుమమ్ముల భంగిఁ జెలంగిలీలవా
తూలహతిన్ విదల్చుచునుదారపుఁ బక్షముల్లల్లనల్లనన్
వేలకొలందినంచలవిపింతగఁ జూడ్కులవిందొనర్చెడున్॥

సేవకా! వింటనుసాయకంబుసంధించి నాబాణవిద్యానైపుణ్యమును గనఁబఱు చెదఁగాక.

సేవ—స్వామీ! అమోఘఫలసంధాయకంబగు మీసాయకంబున కీపిట్టపిట్టలేమిలెక్క?

దేవ—సేవకా! అందున్కైకాదు. హంసమ్ములమాంసమ్ము మిగులరుచ్యమ్మని వాడుకొందురు. కావున నేఁడువీనిఁబట్టి మాంసంబుఁజవిగొనవలయును.

సేవ—దేవా! అట్లయిన వేగమేబాణమును సంధింపుఁడు.

దేవ—ఇదిగో సాయకమువిడుచుచున్నాను. (బాణమునువిడిచి పైఁజూచి) ఔరా! సేవకా! ఈయంచలపిండు పరుగుపరుగున నెగురుచుంటచే నాకోల దగిలిన రాయంచయాదూరముననున్న చెట్లులపట్టునవ్రాలియున్నట్లున్నది. పోయివెదకివచ్చెదముగాక రమ్ము.

సేవ—అల్లదిగో వటవృక్షముచాయనుగూలెను. వేగమేరండు. (ఇద్దఱు ముందునకు నడుతురు).

(తెరయెత్తగా సర్వార్థసిద్ధుఁడును ఛన్నుఁడును బ్రవేశింతురు).

సర్వా—(హస్తమునఁబక్షితో)

చ॥ కటకటయెట్టికాలమిది గాడిలినెచ్చెలియీపులుంగునే
కుటిలకిరాతుఁడస్త్రమునఁగూల్చెను తన్మృదులాంగకంబులన్
బొటపొటజారునెత్తురులు మోడ్చినచూడ్కులుజాలిగొల్ప నీ
చిటిపొటిమేనుఁజూచినను జిత్తమునీరయిపోవుజల్లునన్॥

మిత్రమా! ఈసుకుమారశరీరంబున నరంబులంటి గ్రుచ్చుకొనిన నూదివంటి యీశరీరంబుఁగనుఁగొమ్ము. (బాణము పెఱికి) అక్కటా! రాజహంసమా! నీవేమిదుష్కృత మొనర్చితివని యీదుష్టుండు నిన్నిట్లుగా శిక్షింపందొడంగె? కానిమ్ము ఛన్నా! నీయొద్దనున్న పానీయమిటు తెమ్ము. కాసంతనీరమ్మొసంగిన నీపక్షిరాజము సేదఁదీర్చికొనునుగదా!

ఛన్న—రాజకుమారా! ఇదిగోఁ బానీయము. (ఇచ్చుచున్నాఁడు) దేవా! యీపిట్టం బడఁగొట్టినవాఁడెవ్వఁడో యీచాయల నేయుండును. వెదకిచూచెదఁగాక.

(దూరమున నెదురుగా)

సేవ—(దేవదత్తునితో) స్వామీ! అదిగో ముందర నెవ్వఁడో మనపిట్టంబట్టుకొనియున్నాఁడు. (పాఱఁజూచి) ఔరా యెంతటిమూర్ఖత. స్వామీ! మఱియెవ్వరనుగారు. రాజకుమారుఁడైన సర్వార్థసిద్ధుఁడేసుమా!

దేవ—మూర్ఖా! ఎవ్వరైననేమి? నేనుగొట్టినపిట్టను వేఱొకఁడు పట్టుటకేమిక్షతంబు?

సర్వా—

పాట. కన్నడ—ఆదితాళము.

ఎటువలెఁగడఁగితి వింతటిపాపము॥ నెటు॥
కటకటయెంతటి కఠినతఁబూనితి॥ నెటు॥
నిసితశరమ్ముల నెత్తురుగుఱియఁగ
నశనముకొఱకై యంచలఁజంపఁగ॥ నెటు॥

దేవదత్తా! జాలిమాలి నోరులేని యీపులుఁగు నీయట్లుగుఱ నలయించినదిచాలక యీలీలఁ గాలుద్రివ్వరవ్వచేసెదవేల?

దేవ—రాజకుమారా! వాదమేల? అవును నాకోలతగిలి కూలినరాయంచను నాకిమ్ము నటయును దోషమేయాయెనా?

గీ॥ ఎగసిమింటనుజరియించు ఖగములందు
నగ వనమ్ములఁజరియించు మృగములందుఁ
దగిలిపట్టినవారి స్వాతంత్ర్యమొందు
దగవుదీనికిసుజనులు తప్పరెందు॥

సర్వా—దేవదత్తా! నీధర్మోపదేశములటుండనిమ్ము. కోమలాంగంబులును, స్వేచ్ఛాముల్లైన పక్షులును, స్వచ్ఛతరమైన మానసంబునుగల యీమానసౌకంబును నీవేలహింసింపఁదలంచితివో యెఱుఁగఁజాలనుగదా!

దేవ—ఆహా! ఆహారార్థమయ్యెను, వినోదార్థమయ్యెను.

సర్వా—(అధిక్షేపించి) ఆహారార్థమఁట. వినోదార్థమఁట. ఔరా! మాంసాహారుల మానసంబెంతటి హింసకోర్చుచున్నది?

సీ॥ మేపిమచ్చికజేసి మెడద్రిప్పియొకనాఁడు గొంతుఁగోసెడిజంతుహంతయొకఁడు
చిఱుతపాయమునుండి చేతులాఱఁగఁ బెంచి కట్టిచంపెడుపాపిష్ఠియొకఁడు
దారిఁబోవుచున్న నోరెఱుంగని జీవరాశిహింసించుపలాశియొకఁడు
దైవంబుపేరిట దయమాలిపసుల నోర్మూసిఖండించెడిమూర్ఖుఁడొకఁడు॥

గీ॥ చండిమగటిమిఁ దమమేనికండక్రొవ్వఁ
బెంపవేఱొకజీవిని జంపువారు
నిర్దయాత్ములుకఠినులు నీతిదూరు
లఖిలజగదపకారకులైనవారు॥

దేవ—ఔరా! రాజకుమారా! మిన్నుమన్నుఁగానక నన్నీరీతి నెన్నరానిమిన్నతనంబున దూషింపసమకట్టితివి. నీకిదిధర్మంబుకాదు. నారాయంచను నాకొసంగుము.

పాట. జంఝూటి—ఆదితాళము.

విడువిడు రాయంచ విడువవదేలా
అడుగడుగున నిన్నడుగఁగనేలా
వడివడినీరీతి వాదములేలా॥ విడు॥

సర్వా— సరిసరియీపిరిసలిపెదు జీవీ
శరమునఁగూల్చనీ కరములెట్లాడెనో

కరుణయొకించుక కలుగక యుండెనో॥ పరి॥

దేవ— వెడవెడబింకము నుడివెదవేలా
పొడిపొడిమాటల బొంకెదవేలా
మిడిమిడినీతుల మీఱెదవేలా॥ విడు॥

సర్వా— కొరకొరయేటికిఁ గొరతనీకేటికి
మురిపెపుటంచల ముట్టఁగ నేటికి
పరిపరివిధములఁ బలుకఁగ నేటికి॥ విడు॥

తమ్ముఁడా! దేవదత్తా! దయారాహిత్యంబునకును గాఠిన్యంబునకును గ్రౌ
ర్యంబునకును మూలబీజంబై తామసవృత్తికిఁ బ్రధానకారణంబై పలువిధంబు
లయిన రోగంబులకు సాధనంబైన మాంసభక్షణమును పెద్దలుగర్హింతురుగదా!
అట్టిదానిని నీయట్టిజ్ఞానసంపన్నులైన మానవులంగీకరింపఁ బాడియగునే. అది
యటుండఁగాఁ దమ్ముఁజూచునందటి కన్నులకువిందొనర్చుచు సల్లాపముద్దుగ
సంచరించుచు మురిపెముగా ఱెక్కలల్లార్చుచు వింతవింతగాఁ దలయెత్తుచు
నేమేమోయాటలాడుచుఁబాడుచుఁదనలోఁదానే సంతసించుచు నేపున్నెమును
బాపమునెఱుంగక యొరులకించుకయును బాధయొనర్పక మింటినంటి-చరియిం
చునోరులేని యీరాయంచనలయింప నీకెట్లుమనసొప్పెనో యెఱుంగఁజాలను
గదా! సూదిమొనవంటి ముఖంబుగల నీశిలీముఖము పూవుమొగ్గవలె సుకుమా
రమైన యీహంసశరీరంబునఁ జివుక్కునఁ గ్రుచ్చికొనినప్పుడది యెంతగా(సు
క్కునో, యెట్టిబాధననుభవించెనో? ఆబాణప్రఘాతంబునకుఁ దాళకయెగ
యనేరక రాతివలెనింగినుండి భూమికింబడువేళ నెట్లుపరితపించెనో యూ
హింపఁజాలవైతివిగదా! అనుజా! ప్రాణికోటికెల్లను సుఖదుఃఖానుభవంబు
లొక్కరీతినెయుండునుగదా! అట్టిప్రాణికోటి ననవసరంబుగాను వినోదా
ర్థమయ్యును హింసించుట స్థూలసూక్ష్మశరీరంబులురెంటికి సపాయకరంబేకాని
ప్రయోజనమొక్కింతయు లేదుగదా! మనుష్యశరీరపోషణార్థమై భూతలం
బున నానావిధధాన్యంబులును, ఫలంబులును, శాకపదార్థంబులును, పెక్కు
లుకొల్లలుగనుండఁ గ్రూరకర్మంబగు మాంసభక్షణంబునకు మనుజుఁడాసఁజెం
దనేల? దేవదత్తా! నాచేఁజిక్కిన యీరాయంచనీకిచ్చునదికాదు. వృథా
కలహమేటికి? నాదయిన కారుణ్యబుద్ధిచే దీనినేనార్జించుకొంటిని. మారాడ
కపొమ్ము.

దేవ—ఆహా! ఏమి యీరాజపుత్త్రిని వేదాంతము? నానాఁట వెఱ్ఱితనమునఁబడుచున్నదే. అందుచేనొకయుక్తివెదకి వీనియున్మాదముపోఁదోలెదఁగాక.

(ఒకఋషిప్రవేశించును)

పాట. సురటి—ఆదితాళము.

ఋషి— దయాసత్యశౌచంబులే గురుతపఃఫలంబెంచున్ ఇల॥ దయా॥
తత్వముశాస్త్రము ధర్మములెల్లన్
ధర్మంబిదియంచున్ గణించున్॥ దయా॥
పరపీడనమే పాపంబనుచున్
ప్రాజ్ఞుఁడుయోజించున్ ద్యజించున్॥ దయా॥

దేవ—(తనలో) ఎవ్వఁడో మునివర్యుఁడిట్లువచ్చుచున్నాఁడు. ఇదిమంచిసమయము గదా! (ప్రకాశముగా) మునివర్యా! నమస్కరించుచున్నాను. వెదుకఁబోయిన తీఁగపాదములకుఁ దగిలెనన్న రీతిని మాపుణ్యవశమున మీదర్శనము చేకూరెను. ఆయెదుటనున్న రాజకుమారునకును నాకును నొకధర్మసందేహము కల్గి యింతవఱకును వాదులాడుచుంటిమి. నాకోలందగిలి నింగినుండి యాతని చేతనువ్రాలిన నారాయంచను నాకొసంగుమనిన నీయకున్నవాఁడు. ఇది యేటితగవు?

సర్వా—కరుణామయా! ఈపులుఁగు తనయొడలినంటిన బాణంబుతోఁగూడి బోట బోటనెత్తురులుగురియుచు నాకరంబుల దైవికంబుగావ్రాలిన, నాబాణము నూడ్చి నాశక్తికొలంది సాయమొసంగి ప్రాణరక్షణము సేయఁజూచుచున్నాఁడను. ఈపక్షిరాజముపై, దీనింజంపిన శత్రువునకుస్వాతంత్ర్యమెట్లుగలదు?

ఋషి—ఓహో! కార్యావసరంబున వేవేగంబోవుచున్న నాకిదియొక పెద్దచిక్కుపెట్టితిరే? రాజకుమారులారా! కానిండు. వినుండు.

గీ॥ బాణహతిఁదీర్చి పోనున్న ప్రాణమిచ్చి
కరుణఁజూపినమాత్రనే కాదుసుమ్ము
దైవికంబుగనొకనికై ధరణిఁగూలె
దేవదత్తార్థమిదికాదె తెలివిలేదె॥

రాజకుమారులారా! నేనింకనిలువఁదడవులేదు.

(అని నిష్క్రమించుచున్నాఁడు)

సేవ—రాజకుమారా! ఈయంచ మా దేవదత్తునిదేయనియును నీయది కాదనియును నీ ఋషి చెప్పి పోయె. మా పక్షిని మాకొసంగుము. (లాగి పుచ్చుకొనఁబోవును).

దేవ—ఔను. సేవకా! సరియైనమాట చెప్పితివి. పక్షి నొసంగకున్న నీవే గ్రహింపుము.

ఛన్న—పరెసరి. ఈ ఋషి సత్యముని వాక్యమును యదార్థముగా గ్రహింపనేరక దేవదత్తాఖ్యుని పలికినంతనే నీదే యనుకొంటివి కాఁబోలును.

సర్వా—ఆహా! యేమి యీ వినోదము! కారుణ్యబుద్ధి కనపఱచుటం జేసియును దేవుఁడే నాచేతంబడునట్లు చేయుటచే దేవదత్తంబగుటను, ఈపక్షి నాదేయని ఋషి వక్కాణించెం గాని నీ పేరు దేవదత్తుఁడనియు నది నీసొమ్మనియు నతఁడె ఱిఁగి చెప్పినది కాదు. కావున నీమానసౌకంబు నీకియ్యంబనిలేదు.

దేవ—(కోపముతో) సేవకా! వీనితో వాదంబని యేమి? వీని స్వభావమిదివఱకే యెఱింగియుంటిమి. నానాఁటికి నాత్మదము ప్రబలముగుచున్నది. తొండముడిగి యూసరి వెల్లియయ్యె. వీనిం గూర్చి వీనితండ్రికడ నెఱింగింపవలసిన విషయము చాలఁగానున్నది. పోదము. రమ్ము.

(అని సేవకునితో నిష్క్రమించుచున్నాఁడు)

సర్వా—అవురా! కాలగతి! ఎంత విపరీతముగానున్నది? మనమాత్సర్యాది దుర్గుణ సమేతులై క్రూరులును, హింసాపరాయణులునగు మానవులకన్నులకు దయాసత్యాది సాత్త్విక గుణంబులధర్మంబులుగానే తోఁచునుగదా!

గీ॥ పదుగురాచరించు పాపమే ధర్మంబు
నీతిఁగఱపఁబోవ నిందయగును
కామలోపహతుల కన్నులకఖిలంబు
లేనిపసిమివన్నెఁ గానిపించు॥

(అని ఛన్నునితో నిష్క్రమించుచున్నాఁడు)

సంగీతరసతరంగిణి

యను

బుద్ధ నాటకము.

ద్వితీయరంగము—రాజసదనము.

(శుద్ధోదనుఁడు మంత్రి దేవదత్తుఁడు మిత్రాచార్యుఁడు ప్రవేశించుచున్నారు)

శుద్ధో—దేవదత్తా! నీవు పల్కినరీతియెల్ల నాహృదయంబునకు నిక్కువముగా నెకసప్పట్టుచున్నది. చూడఁజూడ నాకొమరుని చర్యలెల్ల నాశ్చర్యము నెకల్గించుచున్నవి.

సీ॥ శాత్రవసంహారపాత్రంబులైనట్టి శాస్త్రవిద్యలబుద్ధి నలుపఁడౌర
రాజ్యతంత్రక్రియా ప్రాభవ్యమార్గములందు ప్రాజ్ఞుఁడై బుద్ధికిన్నుఁ జనఁడౌర
రమ్యహర్మ్యవతీరాదికామ్యార్థవితతిపై సౌమ్యశుభబుద్ధిఁ జూడఁడౌర
శృంగారవైభవా సంగప్రియాలాప భంగుల్లసితబుద్ధిఁ బడయఁడౌర
గీ॥ పలుకఁబలుకుచు నేలొకొండు తలఁచునౌర
విజనతలమున నేమొ భాషించునౌర
తోడివారలజత నెడవాడునౌర
జేలవలెనుండు నెఱుఁగంగఁ జాలనౌర॥

దేవ—మహాప్రభూ! ఆపక్షి నివసనయొడిలో నిడుకొని యాతఁడొందిన దుఃఖమింతని వర్ణింపఁజాలనుగదా! ఇట్టిమూర్ఖతగల రాజకుమారుఁడెట్లు నీరాజ్యంబు పరిపాలించునో చెప్పఁజాలను. నూరెత్తిన నాతోడ యుద్ధమునకు సిద్ధమాయెను. వీని నేమి సేయఁదలంచితివో నీవే యోజించవలయును.

శుద్ధో—ఆచార్యవర్యా! నాసుతుని జననంబు మహత్తరంబయినదనియును, సతఁడు నిరుపమశుభలక్షణలక్షితుఁడనియును, నఖండతేజోధనుఁడనియును సప్తద్వీపసంయుతంబగు భూతల్లంబేలు చక్రవర్తియైనఁగావలయుననియు లేకున్న ననమానతపోబలార్జిత తత్త్వజ్ఞానసంపన్నుండైనట్టి ధర్మసంస్థాపకుఁడైనను గావల

యనియు నసితుండను యోగిపుంగవుండు నాఁడు వచియించియుండె. సిద్ధార్థుఁడని యతనికిఁ బెద్దలు సార్థకనామధేయ మొసంగియుండిరి. ఈతని లక్షణంబులెల్లఁ జూడఁజూడ వైరాగ్యసూచకంబులుగా నున్నయవి. నాయట్టి చక్రవర్తికిం బుత్త్రుఁడై మహారాజ్యవైభవంబు లనుభవింపుచు జననీజనకులను మిత్రామాత్యవర్గంబునుఁ గడఁద్రోసి పూవుగాకమున్నె పురువుబ్రైనచందంబున సన్న్యసించెనేని నాకయ్యది యెంతటివంత కలిగించునో నానోట నుచ్చరింపఁ జాలనుగదా! కావున మీరెల్లరు నవహితమనస్కులై పూర్వపర్యాలోచనము చేసి నాప్రియపుత్త్రుని రాజ్యవ్యవహారపరతంత్రుఁ జేయు నుపాయంబు సెప్ప వేఁడెదను.

మిత్రా—(ఆలోచించి) రాజా! భయంబునొందకుము.

ఉ॥ సన్న్యసనంబు గొప్పయని సంస్తవనంబున నున్న యట్టి సా
మాన్యులు నైజధర్మములు మానినిర్గతప్రాపు రేమొ స
న్మాన్యుఁడు శాక్యవంశజుఁడు మానఘనుండుఁ భవత్సుతుండు రా
జన్యకులోక్త ధర్మముల సారమెఱుంగనివాఁడె చింతిలన్॥

రాజేంద్రా! దైవజ్ఞులవాక్యంబు లొక్కయెడ నమోఘంబులుగాఁ జూపట్టినను వేఱొక్కయెడ నిష్ఫలంబులుకానోపవు. కావున నవ్యవస్థితఫలసంధాయకంబగు దైవజ్ఞవాక్యంబునకుగాను నీవింతవలవంత నొందంబనిలేదు. దైవవిధానంబెట్లున్నను పౌరుషప్రయత్నంబెట్లైన నావశ్యకంబును గర్తవ్యంబును నగుటంజేసి నీకొమరుని బ్రాపంచికసౌఖ్యంబుల మార్గంబునఁ బెట్టుట మాకెల్లరకును విధి. కావున నట్టియుపాయము నాలోచింప మనమంత్రివర్యుఁడే యర్హుఁడని యోచించెదను.

దేవ—మహాప్రభూ! మహాయోగులననైనేమ భోగులనఁ జేసి వేదాంతుల యుదంతంబులను గంతలుకట్టి కన్నులుమూసి మహర్షుల మనస్థైర్యంబును వెన్నవలెఁ గరఁగించి పరమహంసలయంతఃకరణంబుల నుయ్యేలలూగించి పరివ్రాజకులఁ బరిపరివిధములఁ బరిభ్రమింపఁజేసి యాచార్యపురుషులనెల్ల జారులంగావించి కాషాయవసనదండకమండలువుల వేసంబులనిపించి, సోకినమాత్రానవలపించి, యలయించి, సోలించి, సొక్కించి, తాలిమిఁదూలించి, కాలుఁగదలనీక బంధించి వైవఁజాలునట్టి లీలాదృష్టిపాతములఁగల జగ్జిగిప్రాయంపు వాలుగంటుల క్రొఁగంటిచూపులకుఁ జిక్కనియతీతులగు మానవులెవ్వారేని కనుఁగొనియుం

టివే ? నీకుమారుండింక యౌవనక్రీడావిలాసముల చవియెఱుంగక బాల్యవి ద్యాపరాయణుండైయున్నవాఁడు. అతని కొకగుణవతియుఁ గోమలాకృతి యునగు యువతినారసి వివాహము కావింపుము. వెనువెంటనేయిప్పుడాతని కింగల వికారంబులెల్ల నంతంబునొందఁగలవు.

సుగ్రో — మంత్రివర్యా ! నీహితోపదేశంబున నామనఃపరితాపంబు నిర్వర్తించెను. అయిన నాకొమరునకుఁదగిన యువతీమణి నెట్లు సమకూర్పఁగలము ?

మంత్రి — రాజా ! నీకుమారుని డెందము నానందపఱుపఁగల కన్యాలలామయెవ్వరో నీవును నేనునుజింతింపఁజాలము.

ఉ॥ ఒక్కఁకకంటికొక్కరితయుద్దిగఁ దోఁచు నెవండు దేనికే
చక్కఁదనంబుఁజూచి మనసావరియించిరమించుస్వామిఁడౌ
దక్కఁగలారికయ్యది వితర్కముసేయఁగరానిదొభళీ !
తక్కరితుంటవిల్తునకు దారులుతుంటరిదారులేసుమీ॥

కావున నీకుమారుండు తనయిచ్ఛమెచ్చిన మచ్చెకంటినిఁగూర్చికొనుట కొక యుపాయముఁజెప్పెద నాలకింపుము. శాస్త్యలలో స్త్రీ పురుషులెల్లరునుగలసి లీలోద్యాన విహారంబులు సేయుటయు విలాసగోష్ఠిప్రసంగంబులును స్వాదు ఫలాహారంబులును సేయుటయు నాచారమైయున్నదిగదా ! కావున రాఁగల పర్వదినంబున సాయంకాలమున భవదీయభవనోద్యాన వాటికిం బురంబునంగల రాజన్యబాంధవులయందలి స్త్రీ పురుషులనెల్లరావించి విందారగింపించి యచ్చటికేతెంచు ననుద్వాహితలకెల్ల నీకొమరునిచేఁ దత్తదుచితంబులగు బహుమానంబులొసంగునట్లొక యేర్పాటుకావింపుము. తత్సమయంబున నీసుతునకు వారిలో నేకన్నియపైపు మనసునిల్చునో నీవునుబరీక్షించి యాకన్నియనే పరిణయమగునట్లు చేసెదవుగాక.

మిత్రా — మంత్రీ ! నీబుద్ధిబృహస్పతికిని లేదుగదా !

కవిరాజవిరాజితము.

మనుజహృదంతరమానితవృత్తుల మారవిలాసవిహారములౌ
గనుఁగొనదక్షుఁడొకండిలనెవ్వఁడు కామవశుండగుమాత్రినెబం
ధనములఁజిక్కనదర్పితుఁడందురు తద్దయుఁగన్నులమూసికొనన్
మునియునిజ్ఞానముపూనెనటందురు బొందనుగూలుచుభూమివరా॥

(అందఱు నిష్క్రమించుచున్నారు)

టివే? నీకుమారుండింక యౌవనక్రీడావిలాసముల చవిఁయెఱుంగక శాస్త్రవిద్యాపరాయణుండైయున్నవాఁడు. అతని కొకగుణవతియుఁ గోమలాకృతియునగు యువతినారసి వివాహముకావింపుము. వెనువెంటనే యిప్పుడాతనికింగల వికారంబులెల్ల నంతంబునొందఁగలవు.

సుఘో—మంత్రివర్యా! నీహితోపదేశంబున నామనఃపరితాపంబు నిర్వర్తించెను. అయిన నాకొమరునకుం దగిన యువతీమణి నెట్లు సమకూర్పఁగలము?

మంత్రి—రాజా! నీకుమారుని డెందము నానందపఱుపఁగల కన్యాలలామయెవ్వరో నీవును నేనును జింతింపఁజాలము.

ఉ॥ ఒక్కొకకంటి కొక్కరితయుద్దిగఁ దోఁచు నెవండు దేనికే
చక్కఁదనంబుఁ జూచి మనసావరియించి రమించునో మదిన్
దక్కఁగలారికయ్యది వితర్కము సేయఁగ రానిదౌ భళీ!
తక్కరి తుంటవిల్తునకు దారులు తుంటరిదారులే సుమీ॥

కావున నీకుమారుండు తనయిచ్ఛ మెచ్చిన మచ్చెకంటిని గూర్చికొనుట కొక యుపాయముఁ జెప్పెద నాలకింపుము. శాస్త్రములలో స్త్రీపురుషులెల్లరును గలసి లీలోద్యాన విహారంబులు సేయుటయు విలాసగోష్ఠిప్రసంగంబులును స్వాదుఫలాహారంబులును సేయుటయు నాచారమైయున్నదిగదా! కావున రాఁగల పర్వదినంబున సాయంకాలమున భవదీయభవనోద్యాన వాటికిం బురంబునంగల రాజన్యబాంధవులయందలి స్త్రీపురుషులనెల్ల రావించి విందారగింపించి యచ్చటికేతెంచు ననుద్వాహితలకెల్ల నీకొమరునిచేఁ దత్తదుచితంబులగు బహుమానంబులొసంగునట్లొక యేర్పాటు కావింపుము. తత్సమయంబున నీసుతునకు వారిలో నేకన్నియ యావైపు మనసునిల్పునో నీవును బరీక్షించి యాకన్నియ నే పరిణయమగునట్లు చేసెదవుగాక.

మిత్రా—మంత్రీ! నీబుద్ధి బృహస్పతికిని లేదుగదా!

కవిరాజవిరాజితము.

మనుజహృదంతరమానితవృత్తుల మారవిలాసవిహారములన్
గనుఁగొనదక్షుఁడొకండిలనెవ్వఁడు కామవశుండగు మాత్రనె బం
ధనములఁ జిక్కనదర్పితుఁడందురు తద్దయుఁ గన్నులు మూసికొనన్
మునియు నిజ్ఞానము పూనెనటందురు బొందను గూలుచు భూమివరా॥

(అందఱు నిష్క్రమించుచున్నారు)

మద్రి—అతికించున్నాయి. తీయడమెట్లా. యేదుపు పోనిస్తూ.

భద్రి—వుమ్మిరాచి తియ్యరాదు. చదుబుకొన్న భామ్మర్లుకూడా వుమ్మిరాచి వుత్తరాలతికిస్తూవుండారు.

మద్రి—ఆజిగురేమిటనుకున్నావు. కోడిగుడ్డుసొన. అయితే సర్కారువుత్తరాలెవ్వళ్లూయిప్పకుండా యిసంగల్పుతారంట నిజమేనా?

భద్రి—యిసంగల్పితే నాకిమోడేసస్తాడుగాని అందులో యేముండదోనూతూ: యిందులో యిసంలేదులే.

మద్రి—(విప్పిసూచి) "మీపుత్రమిత్రకళత్రసహితముగావిచ్చేసి" అందరినీరమ్మన్నమాటేరా.

భద్రి—అయితే సాధారణంగా శుభలేకల్లో "సకుటుంబసపరివారసహితంగా" అని వ్రాస్తారు. వీడిట్లారాశారేమిరా?

మద్రి—ఇదిగో యీమధ్యరాజుగారి పురోహితుడు మిత్రయ్యగారికిన్నీ వోరో సదువుకున్నాయనంట ఆయనకిన్ని దెబ్బలాటొచ్చింది. ఆసుబలేకల్లో రాసేది సుద్దబూతంట. తెలిసిందా.

భద్రి—సరిలే. పేర్లుసూత్రింబాగా గ్యాపకంబెట్టుకో మరిల్సిమోకు. పోదాంరా.

(అని నిష్క్రమించుచున్నారు)

చతుర్థరంగము—ఉద్యానవనము.

(సర్వార్థసిద్ధుడును, ధన్నుడును బ్రవేశించుచున్నారు.)

సర్వా—ధన్నా! నేడు నామానసమునకింతటి యుత్సాహముకలుగుటకేమి కారణము?

సీ॥ పేదపెద్దయటంచు భేదంబులరయక బంధువులరాకడుసంభ్రమమొయేమొ?
అన్యోన్యసంప్రీతి కాకరంబగునట్టి కూటంబుసమకూరుకూర్మియేమొ?
దుఃఖంబులనుబారదోలిసౌఖ్యముగ్రోలు సఖులఁగాంచెడిసంతసంబొయేమొ?
పూవుఁదోటలఁగమ్మతావులీనెడు మేలుతీవచెట్టులఁగాంచుతృప్తియేమొ?

గీ॥ పూర్వభవకృతసంస్కారబుద్ధియేమొ
యూహసేయంగరాని యుత్సాహమొదవె

మానసంబునకొకరీతి మార్పుకలిగెఁ
జిన్నె లివియెట్టిఫలము సూచించునొకొ॥

ఛన్న—రాజకుమారా! ఈయుత్సాహము శుభమునే సూచించునుగదా! అదిగో! రాజబంధువులందఱును విచ్చేయుచున్నారు. శుద్ధోదనమహారాజును గౌతమీదేవియును వచ్చియున్నారు.

(మంత్రి బంధువులు మొదలగువారితో శుద్ధోదన గౌతములు
ప్రవేశించుచున్నారు.)

గౌత—నాథా! మనముద్దులకొమరుఁడగు సర్వార్థసిద్ధునిగూర్చి జనులాడికొనుపలుకులు విశ్వసనీయములుకావుసుమీ! ఆతనిమొగమెట్లువికసించుచున్నదో వీక్షింపుము.

పంచచామరము.

మొగంబునంగణింపరాని మొల్కనవ్వులూరగా
సగంబువాంచియున్న కన్ను జాణయంచుఁదెల్పఁగా
వగల్ నిగుడ్పఁగాఁబటారు వన్నె మేల్మిమేనితో
మృగాంకబింబమోయనంగ మించియేగుదెంచెడిన్॥

శుద్ధో—ప్రాణేశ్వరీ! నేఁడీతనిముఖవికాసము నాకునువింతగనేయున్నది. ఇట్లుండుట మనయదృష్టమే. వేగమేయాతనింబిలిచి యిచ్చటికివిచ్చేసియున్న రాజశేఖరుల సన్మానించెదముగాక. (ముందునడచి సర్వార్థసిద్ధునిజూచి) కుమారా! సిద్ధార్థా! నాకోరికకు మారుసెప్పకవిచ్చేసియున్న రాజన్యవరులనుచితరీతినిమన్ననజేయుము.

ఉ॥ మన్ననఁజేసియన్యులను మాన్యులుగా రెతలంపసజ్జనుల్
మన్ననుమిన్నుఁగానక పరిమత్తులుగా రెగణింపదుర్జనుల్
కొన్నెలఁగాంచిసంతసిలి కోరిలుఁజకోరముసన్న వెన్నెలన్
గన్నులునెత్తిఁబెట్టుకొని కాంచదుఘూకములోకబాంధవున్॥

సర్వా—తండ్రీ! నీయాజ్ఞశిరసావహించెద.

పాట. శంకరాభరణము—ఏక.

ఎంతయుసంతసమందుచున్ దయసేయున్ వేడెద - భూవరులనువినుము॥ ఎ॥
ఇంతులుబాలురునెల్లరుగూడన్

ఇంతయుసందియమందకయెందుఁ
వింతలెల్లఁగడువేడ్క జనింపఁ
విలసిలుమనసుల వేమఱుఁగనుఁగొన॥ సె॥

రాజులు—నయవిశారదులును నీతిపారగులును రాజకులాగ్రగణ్యులునైన మీయట్టి వారలకీమర్యాదలు సహజములేకదా! రాజా! మాకెల్లరకును సేకొ అంతయును లేదు. అందఱము నాసీనులమైతిమి. (అనికూర్చుందురు.)

మంత్రి—మహాప్రభూ! విచ్చేసియున్న పెద్దలకెల్లరకు శ్రవణానందకరంబుగాఁ గన్యకామణులు, గానరసామృతముగ్రోల నిచ్చవుట్టుచున్నదికదా!

శుద్ధో—అట్లయిన సిద్ధార్థా! నీస్థానమును నీవుగ్రహింపుము. కన్యలారా! కిన్నరలంబోలు మీమృదుకంఠనాళంబులతో గానంబుచేసి యెల్లరనానందింపఁజేయుఁడు.

కన్యకలు—(వరుసగానిల్చి)

పాట. యమున—ఏకతాళము.

మంగళమోహనశౌరీ - మంజులకంజవిహారీ
రంజితగోకులనారీ - భంజితనిర్జరవైరీ
నందసుతామురహారీ - బంధురమురళీధారీ
బృందావనసంచారీ - మందరభూధరధారీ॥

మంత్రి—బాలికలారా! గంధర్వకాంతలకును సందరానిస్థాయిప్రచారముచేసి మీరుపాడినపాటలకీసభికులహృదయంబు లానందపారవశ్యంబునొందియున్నవి. రాజకుమారా! వీరలకింక యథావిధిఁబారితోషికములీయ వేఁడెదను.

సర్వా—మంత్రీ! అట్లేకావించెదఁగాక. (కన్నెలతో) కన్యకలారా! మీరెల్లరు నొక్కరొక్కరుగానేతెంచి మీరుచదివినపాత్రంబులంగల క్రొత్తపద్యము లెవ్వియైన మీయిచ్చవచ్చినవానింబఠించి బహుమానంబులంగైకొనుఁడు.

కన్య—గీ॥ సింగమువసనోట శిరముఁబెట్టఁగవచ్చుఁ
ద్రాచుబాముకోఱఁ దాకవచ్చుఁ
గఱకుటమ్ముపైనఁ గన్ను మోపఁగవచ్చుఁ
జెడిపతోడిచెల్మిసేయఁగరాదు॥

సర్వా—బాలికామణీ! ఈయంగుళీయకముఁగొమ్ము.

కన్య ౧—మహాప్రసాదము (అనిపుచ్చుకొని స్థానమునుజేరును).

కన్య ౨—గీ॥ దొండపండుఁగోరుఁ దోరంపుకీరంబు
నంబుజంబుఁగోరు హంసయెందు
కుసుమరసముఁగ్రోలఁ గోరుఁదు మ్మెదయేఁటు
వారివారిరుచులు వేఱుగావె॥

సర్వా—యువతీమణీ! ఈరత్న కంకణమునుగొనుము (అనియిచ్చును).

కన్య ౨—(స్వీకరించి) మహాప్రసాదము (అని స్థానమును జేరును).

కన్య ౩—గీ॥ పూపజాబిలివలె మోముగల్గినగాని
వారిజాక్షికీరవాణియైన
కొలముగొప్పదైన కోరెననితులున్న
గానములేకయున్న వనితకాదు॥

సర్వా—పాలతీ, యీముత్యాలసరముగైకొనుము (అనియిచ్చును).

కన్య ౩—చిత్తముదేవా! (అనిపుచ్చుకొని స్థానమునుజేరును).

కన్య ౪—గీ॥ కార్యకుశలుఁడు మగవాఁడు శౌర్యవంతుఁడుగాఁడు
ధీవిశాలుఁడెపుడుఁ దెలిసెననుఁడు
జ్ఞానియైనవాని జనులెఱుంగఁగలేరు
నివురుగప్పియున్న నిప్పుసుమ్ము॥

సర్వా—వధూమణీ! నీవాక్యములు కడుహృద్యములు. ఈరత్నహారముఁగైకొమ్ము (అనియిచ్చుచున్నాఁడు).

కన్య ౪—మహాప్రసాదము (అనిపుచ్చుకొని స్థానమునుజేరును).

సర్వా—ఇతరబాలికలారా! మీమీబహుమానములు స్వీకరింపుఁడు॥

ఇతరకన్యలు—మహాప్రసాదము. ధన్యులమైతిమిదేవా! (అనిపుచ్చుకొని స్థానముఁజేరుదురు).

యశోధర—(చేతులుహృదయమునందుంచి కనులెత్తి చూచి)

గీ॥ పొంగుచున్న ప్రేమపొరలిపైఁబడుగాని
దాచియుంచనేరితరముగాదు
వెల్లివిరిసియేఱ్లువిచ్చలవిడిపారు
కడలిఁజేరనిలుచుఁగలకవిడుచు॥

సర్వా—(తనలో) ఔరా! ఈనిర్మలాంగిసౌభాగ్యమేమి? ఈలెక్కలేనిచక్కఁదనము, ఈకన్నియ మున్నెన్నఁడోనన్నెఱింగియున్న చందమునఁ గన్నులతో సన్నఁజేయుచున్నట్లున్నది. (పాదముఁజూచి) కానిమ్ము. (వెదకిచూచి ఁగిన యాభరణముఁగానక).

ఉత్సాహ॥ జనమనోహరాంగినీదు చక్కదనమునెంచినన్
ఘనమనీషనెంచిచూడఁ గాన్కయేమొసంగినన్
దనివిఁదీరరామినేమొ దైవికంబుగానిటన్
గనులకొక్కభూషణంబు గానరాకయుండెడిన్॥

ఔరా! యిప్పుడొక్కభూషణమైనను లేకయుండెఁగదా!

యశో—కం॥ భూషణముకాదు గౌరవ
భాషణములెవిలువలేని పసదనములగున్
యోషాహృదయాకర్షణ
భూషణభాషణములేల బుధజనవర్యా॥

సర్వా—(తనలో యశోధరనుజూచి) భళీ యీయెన్నరానిమిన్నదనము. ఇట్టియంగసౌభాగ్యమెందుగనుంగొనగలము?

సీ॥ మేనివెల్గులగుంపు మించిచెంతలముంచి పాలసంద్రమురీత్రిఁబరిఢవిల్ల
లేమతీరగుమోము లేఁతవెన్నెలఁగాయు బాలచంద్రునిభాతిభాసిలంగ
కొమ్మవాతెఱమీఁది కమ్మపల్కులపొల్పు లమృతధారలఁజిమ్ములాడుచుండ
తరళాక్షికనుచూపు కిరణంబులుడివోని వజ్రకాంతులవైభవంబుసూప॥

గీ॥ భువనమోహనరూపంబుఁ బూనిభువిన
లంకరించెడుశృంగార లక్ష్మియనఁగ
నెదురనిల్చినయీకన్నె నెన్నరాని
సంతసమునించెనామదిసంచలించె॥

(అని తనమెడలోనున్న హారమొసంగఁదలఁచి) మనోహారిణీ! అచ్చమైన యీపచ్చలహారము నీయిచ్చసమకూర్చు గాత. (అనియిచ్చుచున్నాఁడు).

యశో—(గ్రహించి స్థానముచేరును).

గౌత—ప్రాణేశ్వరా! నీకుమారశేఖరుని ముఖవిలాసమునుజూచితివే చక్కఁదనాలయిక్కయగు నిక్కన్నియ యున్న తెఱంగునుగనుంగొనుము.

ఉ॥ మున్నొకవేళ నెక్కుడెడఁ బూర్ణపు నేస్తము సల్పినట్టి లీ
కన్నియతోడ నీసుతుఁడు గన్నులు కన్నులఁ జేర్చి పల్కుచో
స్విన్న సుధాకర ప్రతిభఁ జేకొనె మోముకళాకీర్ణమై
వెన్నెలఁ గాచె లేనగవు వెల్లుల పేరిటఁ బేర్మి నెంచుచున్॥

శుద్ధో—ప్రాణేశ్వరీ! పరమేశ్వరుని కరుణాలవంబు మనపై నుండె నేయని విశ్వసింపుము. సర్వార్థసిద్ధునకును యశోధరకును బరస్పరానురాగ ముదయించె ననుకొనుటకు సందియంబేల? కానిమ్ము. ఇంతటనీ సామాజికుల నెల్లర వారి వారి నెలవులకు వీడ్కొల్పి యా వెనుక నీ ప్రసంగము ననుందము గాక: (సర్వార్థసిద్ధుని జూచి) కుమారా! విచ్చేసియున్న బంధుమిత్ర బృందమ్ములకు విందొనర్ప నానావిధ ఫలంబులును భక్ష్యంబులును నావలిదెసను సమర్పఁబడియున్నవి. కావున నెల్లరు నటు బోవలయును. బంధులారా! మిత్రులారా! మీ రెల్లరు నట్లు విచ్చేయ వేఁడుచున్నాఁడను.

మంత్రి—సేవకులారా! సర్వమును సిద్ధముగానున్నదికదా!

సేవ—దేవా! సర్వము నీవలకే యమర్చబడియుండెను.

దేవదత్తుఁడు—(కోపములో) ఔరా యీ రాజపుత్రుని కపటవేదాంతము. ఇహలోక వాజనుల చిత్తములను విత్తములను హరింపవలయును. (అని గగ్గున వెడలిపోవును)

శుద్ధో—బంధువులారా! మిత్రులారా!

అందఱు—శాక్యవంశభూషణా! జయమగుఁగాక.

పాట. కనడా.

రాజచంద్ర భూజనేంద్ర సుధీజనాగ్రణీ
తేజోరాజిత ధీరపరాక్రమ దివ్యకృపాబలధీ
రాజులశాక్యుల రాజపదంబున రమ క్రీడించుచు మించుచున్
వాజిహస్తిచయవాహనాది బహువైభవములు విలసిల్లన్
బహుతర ఘనతర పటుతర గురుతర ధరణీధర వర శ్రీ॥

(అని యందఱు నిష్క్రమించుచున్నారు)

ఇది

ప్రథమాంకము.

ద్వితీయాంకము.

ప్రథమరంగము—పురవీథి.

(ధన్యుఁడును దేవదత్తుఁడును బ్రవేశించుచున్నారు).

పాట. అఠాణా—ఏక.

దేవద— తగదుతగదిక తగదునీకిది
తరవుగాదని తగ నెఱుంగుము
మగువపైనిటు మరులుగొలుపఁగ॥ తగ॥
వలదువలదిటు వలదుగరువము
తులువతేనమునఁ బలుకులాడఁగ
బలముదెలియక చలముబూనుట॥ తగ॥

ధన్యా! యాకన్యకై మీ రాజకుమారుని బరితపించకుమనియడుగుము. నిరర్థకమైన యాసచెందవలదని వక్కాణింపుము. ఆసుప్రబుద్ధుఁడైనను తన కూఁతునీతనికొసంగనతని సామర్థ్యమునలేదుసుమీ! శాక్యులలో ధనుర్విద్యానైపుణ్యములేనివానికిఁ గూఁతునొసంగినవెలివెట్టుదురు. వేయేల? స్వయంవరప్రకటనంబుసేసి యోధకలానైపుణినరసి యందుమెప్పువడసినవానికేగాని యన్యులకాకన్యను సుప్రసిద్ధుఁడీజాలఁడు. మీ రాజకుమారుఁడో యడవులలోఁ గందమూలములభక్షించి తపమాచరించుకొనవలసినవాఁడయ్యెను. ఎందుననో యానారీమణిపై పిచ్చిమోహమువహించియున్నవాఁడు. వలదనివారింపుము. ఈదేవదత్తునకారమణీలలామంబు హస్తగతంబైయున్నదని యెఱుంగుము.

ధన్య—ఆకామిని కామించియున్న కాముకునకుంగాక యన్యులకాకన్యయెట్లులభింపఁగలదు.

దేవ—కామినులమోహమనఁగ నేమోయెఱుంగుదువే?

ఉ॥ చందురుశీతరశ్మి మెయిజల్లునవారిబుహిమాంబుశీకరం
బెందునిజంబులేక మిడిమెండనుఁబుట్టెడియెండమావులే
లందునఁబాంథులక్కు వెసనలంచెకుదోఁగవెలుంగుదానికై
డెంవముగాసిపెట్టుకొని డీబుపడందగునేబుధాళికిన్॥

ఛన్న—అట్లైన నాచిన్నది నీకుమాత్రమునిశ్చయమెట్లు?

దేవ—ధనుష్కలాకలాపంబెల్ల విలాసంబుగానవలోకించునాకుంగాక యన్యులకాకన్యదక్కునా?

(ఇద్దఱుబ్రాహ్మణులు ప్రవేశించుచున్నారు).

బ్రాహ్మ ౧—(కోపముతో, తొందరతో) ఆశే యేనాఁడూలేనిది యీనాఁడురమ్మంటే వస్సుందషయ్యా! యేకులంలోమర్యాద ఆకులంలోందే. "అష్టవర్షాభవేత్కన్యా" అన్నాఁడు. గనుక యెనిమిదేండ్లువచ్చేసరికి ఆఁడుపిల్లకు మనలో వివాహంఅయితీరవలె. ముక్కుపచ్చలారని మూఁడేండ్లకూనను మూఁడువేలుపుచ్చుకొని ముసలివానికి అంటగట్టించావు. ఏదీ ఆపనిచేయమని ఆరాజులతో చెప్పు, చెప్పుతీసుకొనితన్నుతారు. స్వయంవరంలేకుండా పెళ్లిచెయ్యమంచావేమిషి? యేదీయేగృహస్థుయింట్లోనైనా భోగంమేళం సంభావనాలేకుండా పెండ్లిచేయించు. చూస్తాం. పెళ్లికట్నాలుమానిపించు పెద్దలంతాచేరి ఆవరుసనుసభలుచేస్తారే.

బ్రాహ్మ ౨—అదికాదయ్యా! స్వయంవరం అంటే భాగానేవుంఛుంధిగాని కోరినవారినిపెండ్లాడడానికి ముందుగావచ్చినవాళ్లందరికీ దెబ్బలాటపెట్టడంవస్తుందయ్యా.

ఛన్న—దేవదత్తా! యీబ్రాహ్మణులెవ్వరో స్వయంవరమనుచున్నారు. ఏస్వయంవరమో అడిగిచూచెదను. బ్రాహ్మణులారా! స్వయంవరమనుచుంటిరెవ్వరిదయ్యా!

బ్రాహ్మ ౧—సుప్రబుద్ధమహారాజు ముద్దులకూఁతురు యశోధరకు.

దేవ—(తనలో) యశోధరకు. అవురా! ఈనామధేయము నావీనులకెంతరుచ్యముగానున్నది? (ప్రకాశముగా) విప్రులారా! ఎప్పుడుజరుగఁగలదు?

బ్రాహ్మ ౨—ఎప్పుడోనా వచ్చేబృహస్పతివారమువాఁడు. ఇవిగో రాజులకందఱికిని శుభలేఖలిచ్చినారు. మహారాజా మీరెవ్వరోతెలియదు. మావాఁడు వర్రికొంతికాయ. తెలిసికొంత తెలియకకొంత పేలుతూవస్తూవున్నాఁడు హెచ్చుతగ్గులుక్షమించండి మహారాజా!

దేవ—విప్రులారా! ఆసుప్రబుద్ధమహీపతి తనకూఁతునెవ్వనికొసంగఁ దలంచియున్నాఁడో యెఱుంగుదురా?

బ్రాహ్మ ౧—(రెండవవానితో) ఓయేయి వీరెవ్వరో రాజబంధువులు. జాగ్రత్త. నోరుగాచిమాట్లాడు. మహారాజా! ఎందుకు. అడుగుచ్ఛారూ. కూఁతురుంకీ తండ్రికీ యెట్లావుండాలో అట్లావుంది. ఆచిన్న దానికేమో రాజుగారి కొడుకు మీఁదవున్న దహ. తండ్రికేమో మరెవ్వరిమీఁదనోవున్న దంఛారు.

దేవ—ఛన్నా! విన్నావుకదా! మరెవ్వరోయనఁగా నీదేవదత్తుఁడేయని యెఱుంగుము.

చన్న—దేవదత్తా! దంభప్రలాపములేల? స్వయంవరమునాఁడుగదా యెవ్వరిశక్తి సామర్థ్యములెట్టివో తేటపడును. నాకిక సెలవిమ్ము.

(అని నిష్క్రమించుచున్నాఁడు).

బ్రాహ్మ ౧—అయ్యా! మీరెవ్వరో యెఱుఁగమని మనవిచేస్తే సెలవివ్వకపోతిరి. మాటలధోరణిచూస్తే అందుకోసమే తంటాలుపడుతూవున్న ట్టుతోస్తుంది. ఎవ్వరైనాపరే మామీఁదమాత్రం సంపూర్ణానుగ్రహంమాత్రంవుంఛాలే మహారాజా!

దేవ—(తనలో) ఔరా! యీవిప్రులఛాందసవృత్తి. (ప్రకాశముగా) బ్రాహ్మణులారా! మేముకోరినకార్యము ఫలించినవెనుక నడుగవలసినదానినిప్పుడే వేగిరపడియడిగెదరేల? ఇదియేమియవివేకము.

బ్రాహ్మ ౨—ఒరేయ్. నీకుబుద్ధిలేదూ. ఆయనకే యేమీలేదు నీకేముందిరా. ఆలూలేను చూలూలేదు కొడుకుపేరు సోమలింగమన్న ట్లున్నది. అయ్యా! తమ సంగతికాదు. తమమాట అనుకోవద్దు.

బ్రాహ్మ ౧—లేదుమహారాజాలేదు మీరనుకొన్నదికాదిది. అదికాదు. తప్పుమాటాడితిమి క్షమించండి. మహారాజా! సెలవిప్పించండిపోతాము.

(అని ఇద్దఱు నిష్క్రమించుచున్నారు).

దేవ—ఆహా! యీబ్రాహ్మణులు క్షమార్పణముగోరవారవలెవచ్చి పరమనికృష్టవాక్యములాడిపోయినారు. అయిననేమి.

గీ॥ సందియపుమాటలెవ్వరేమందురేని
పట్టువీడుటసరిగాదు పతువుగాదు
సుప్రబుద్ధుఁడునావంకఁ జూచుచుండఁ
గన్యకామణిచిత్తంబుకరుగకున్నె॥

(అని నిష్క్రమించుచున్నాఁడు).

ద్వితీయరంగము—ఉద్యానభవనము.

(కమలయు, కాంతిమతియు, యశోధరయు బ్రవేశించుచున్నారు).

పాట. జంఝూటి—ఏక.

యశో— చిత్తము దాఁచఁగఁజాలా—చాలా॥ చిత్త॥
చిత్తజుఁడీగతి చిత్తము నేచఁగ
చింతలవంతలనింతల జీవింతునా॥ చిత్త॥
మనసునఁగోరిన మనసిజాకారుని
మానుగమానఁగలేనుగా మనలేనుగా॥ చిత్త॥
వినఁజాలవీనుల జనకునిపల్కుల
వేడుకఁగోరఁగ నేరఁగా మనసారఁగా॥ చిత్త॥

చెలులారా! దైవమునన్నీ యెనలేని యాపదలపాల్సేయ నేటికి? ఎన్నఁడు నే పూరుషునిపైని బ్రసరింపనేరని నామానసము నాఁడా రాజకుమారుని మంగళాకృతి నాకంటికొనచూపులనంటినంతనే పూవుమొగ్గవిచ్చినచందంబున వికలంబుగా నేటికి? కానిమ్ము. నాఁడే యా సకలగుణాభిరాముఁడా మనోహరమూర్తి నాపైఁదనకుజనియించినమరులు కమ్మతేనియలుఁ బొఁజిమ్మ తనమన్ననమాటలఁచే సన్నచేయ నేటికి? ఇన్నియును గుఱుతెఱింగియును నాజనకుండును నాపురుషాగ్రగణ్యుండు మహారాజకుమారుండని లేశమైనగౌరవముల జూపక యీరీతినిబట్టుపట్టియుండనే నేమి సేయుదానను.

కమల—కాంతిమతీ! ఈబాలికామణికేడివచ్చినను విపరీతముగదా! నిన్నమొన్నటిదాఁకఁ బెండ్లియనుమాట కొనపెదవినుచ్చరించినమాత్రనే నిన్నును నన్నును మిఱ్ఱింగఁజూచుచుండెను. ఆయుద్యానోత్సవము ఉద్యానోత్సవముగాక ఉద్వాహోత్సవమాయెఁగదా! ఆనాఁడావన్నెకాఁడు తనతోడనిచ్చదీర నిచ్చకములాడెనఁట. కనుసన్నలుచేసినాఁడఁట. ఈకన్నియయుఁ జిత్తమంతయును వెన్నవలెఁగఱఁగిపోయెనఁట. ఇంతమాత్రిన కనపడినవారిపలుకులన్నియు ములుకులాయెనఁట. ఈతన్వికినీవేమారుచెప్పుము. నావలనఁగాదు సుమా!

కాంతి—యశోధరా! మహారాజకుమారుఁడని గుణరహితుని బెండ్లియాడఁదలఁచితివే?

యశో—చెలులారా! ఏమీ మీమూఢత?

సీ॥ మర్యాదసహజమా మానవంతునితోడ జానకీవిభుఁడుసమానుఁడేమొ ?
శౌర్యమాతనిసొమ్ము శాస్త్రవిద్యలలోనఁ బరశురామునిఁబోల్పవచ్చునేమొ ?
సలలితాకృతిమహా బలపరాక్రమశాలి బలరాముఁడీతఁడుగావచ్చునేమొ ?
కరుణాంబురాశియా ఘనమనోహరమూర్తి యదుకులాగ్రణిసాటియౌనొయేమొ ?
గీ॥ శాంతకారుణ్యరసమగ్న శౌర్యయుతుఁడు
పరిబలగాంభీర్యచాతుర్య భాషణుండు
సమరసస్ఫూర్తి సజ్జన చక్రవర్తి
బుధజనస్తుతసత్కీర్తి పుణ్యమూర్తి॥

ఇట్టిపరమపావనమూర్తిగుణంబుల గుఱుతెఱుంగక తగనిమాటలుపలుకుట యుచితమా !

కమల— కాంతిమతీ ! తామునిఁగినదిగంగ తావలచినదిరంభ యను సామెతమనమెఱుంగమా ? ఆదేవదత్తునిపాపము పసివానికిని ముసలివానికిని దెలిసియున్నది. ఈలతకూనకింతటి భ్రాంతియేల ?

కాంతి— కమలా ! అన్నియుఁదెలిసి యద్వైతమునఁబడుచున్న యాపడఁతితోనేమి చెప్పుటకునుదోఁచకున్నదికదా ! (యశోధరతో) యశోధరావినుము.

పాట. బేహాగ్— అట.

కన్న జనకునిమనసు గాసిపెట్టెదవే
మన్న నసేయకమాటలాడెదవే॥ కన్న॥
కమల— పిన్న పెద్దలమాటచిన్నబుచ్చెదవే
విన్న వారలలోన వెలితినొందెదవే॥ పిన్న॥
యశో— రాచకన్నియనిట్లు వేచఁగఁదగునే
యేచరితమునన్నైననిదిగననగునే॥ రాచ॥
కాంతి— గొనముఁదెలియని వానిఁగోరఁగనగునే
యొనరలేనిసాహసమిటుబూననగునే॥ కన్న॥
కమల— మునువెన్కజూడక మూర్ఖింపఁదగునే
జనవాక్యమొక్కింతమనసుననిడవే॥ పిన్న॥
యశో— పాల్నీరువెదలింపబక్షములకగునే
పసగలరాయంచ పోసఁగించవలదే॥ రాచ॥

కమల—యశోధరా! మగవారిమాయమాటల కీకితిమోసపోవుటచెల్లునే. మఱియొ కి తెఱయైన యారాజకుమారుని యాదేవదత్తునిగూడ మారుమాటాడనిచ్చియుం డునే. ఇట్టిపురుషులకెల్ల మాయయేపుట్టినయిల్లుగదా!

యశో—చెలీ! ఆమహాపురుషుని మాయగాఁడనివచింప నీకునోరెట్లాడెను.

కాంతి—అట్లుగాకున్న నీపైనిక్కమైన మోహముపూనియున్న వాఁడని నీకెట్లుతెలి సెను:

యశో—చెలులారా! ప్రాణసఖులుగావున మీతోఁజెప్పెదనాలకింపుఁడు.

సీ॥ గండుతుమ్మెదరేపు నిండుకన్నులచూపు లేఁదమ్మిరెమ్మలీలఁజూపె
పండువెన్నెలగేరు పలుతీరుచిఱునవ్వు చెక్కుగులాబీలచెమరునించె
తేనెవానలనించు తేటమాటలచేత వలపువాకలనిండివరదలయ్యె
తోలకరికోలనితో దొరయుప్రేమఁడిదేలి యాత్మహంసంబునుయ్యాలలూగ
గీ॥ మనసుమనసునఁజేరె నిర్మలినభంగి
దనువులీరెండువేఱను తలఁపువీడె
పరిగణింపఁగనేర నాభావగతిని
క్షణపునేస్తముతొల్లింటి జన్మఫలము॥

కాంతి—చెలీ! యీలేమకింక మనముచెప్పియొప్పింపఁజాలము. ఆమఁదిమివిధాత తన ముదితనమ్మునూప నీసతీమణినిసృజియించె. కాకున్న నీకెట్టివేదాంతమె ట్లుగానలవడును? కమలా! ఈమగువ వలచిన మగవానిమగటిమియెఱుఁగుదువే?

కమల—ఎఱుఁగకుండుటయేమి? ఆశూరుఁడీగనైనఁ జంపరాదనిన నీనారీమణి చీమ నైన ముట్టరాదనుప్రతివచించును. సరిసమానమైన దాంపత్యముగదా!

యశో—చెలులారా! మీరునన్నెన్ని కేరడములాడిన నాడుదురుగాక. యీసుగు ణమూర్తిని నిరసనములాడిన నోర్వజాలనుసుఁడీ (తెరలోపల).

అమ్మాయీ! యశోధరా!

కాంతి—మీఅమ్మగారు పిల్చుచున్నది. పురమునకువెలుపలనున్న వ్యాయామరుగ మునకు నీవుచురావలయునని కాఁబోలును.

కమల—చెలీ! రాజన్యులెల్లరును నేఁడుతమతమబలాలు పరీక్షించుకొనియెదరు. మిక్కిలి వినోదముగదా! మాచెదముపోదమురమ్మ.

యశో—సఖులారా! నేనచ్చటికివచ్చునదిలేదు. నేయింటికిని సిద్ధార్థుఁడేజయము నొందునుగాక.

కాంతి—యశోధరా! నిశ్చయముగానే నీమనోవల్లభుఁడు జయముఁ నొందినయెడల మాకేమిబహుమానమిచ్చెదవు?

యశో—గీ॥ ప్రియుఁడు నిశ్చయముగ జయము నొందినవార్త
యెంటి నేనినాఁడు వీనులలర
సకియ నాఁడు నాదు సఖుఁడొసంగినరత్న
హారమొసఁగుదాన నడుగనేల?॥

కమల—కాంతిమతీ! కాంచితివే యీయింతికీవార్త యెంతటిసంతసముపుట్టించినదో. యశోధరా! నీహృదయము నెఱుఁగఁగోరి కాంతిమతియిట్లు వచించెను గాని నీహృదయప్రియుఁడు నీపై ప్రేమచే నీకిచ్చినహారమును మేమపేక్షింతుమా?

(మరల తెరలోపల)

కాంతీమతీ! కమలా!

కమల—అదిగో! గుణవతీదేవిగారు తిరిగి పిల్చుచున్నారు పోదమురండు.

యశో—చెలులారా! మీరలు వేగమేపోయి నేరాఁజాలనని జననితో వచింపుఁడు.

కమలా, కాంతి—అట్లే కానిమ్ము. (అని నిష్క్రమించుచున్నారు).

పాట.

యశో— ఏ—మీ—సేయుదునో—యీవిధి—ఏమగునో—యెఱుఁగ,
నేమని నామది నెంతునో—ఏమగునో యెఱుఁగనీయది॥ ఏమీ॥

(అని నిష్క్రమించుచున్నది).

తృతీయరంగము—రాజవీధి.

(దేవదత్తుఁడు, నందుఁడు, భుక్కుండుఁడు ప్రవేశము).

దేవ—చూడ నేతెంచినరాజులకందరికి నింతపక్షపాతమా! సర్వార్థా నీధార్ష్ట్యము చాలింపుము.

శా॥ వ్యర్థాలాపము దంభము క్ష్మాశమము దుర్వ్యాపార నైపుణ్యమీ
యర్థంబుల్ కొఱగావు చూపఁజనునీ దుర్వ్యర్థంబులైతోఁచవే
సార్థక్యంబు వహించె నంచు మదిలో సర్వార్థసిద్ధా మన
స్స్వార్థంబులని నరింప నేటికిక నీ ప్రాగల్భ్యముల్ మానుమా॥

ధనుర్విద్యాకౌశలంబు లేశంబును లేకయున్నను తనచేతికార్ముకంబు మంచిదై యుంటచే నంతవరకైనఁ గంతులువైచె. అట్లుగాకున్న నేమగునో. అశ్వారోహణమున నోనందరాజా! నీవెక్కినవాజికంటే నారాజతనయుని తేజీతేజుమీరి యుండలేదా. అన్నియును దెలిసియు వచ్చినరాజులుపక్షపాతము పూనుటకు గారణము నీవెఱుంగుదువుగదా.

నంద — ఆసుప్రబుద్ధుని చెల్లెలు మంజులాదేవి అన్నిటికిని నెఱజాణగదా. దానికైనను ముందుగా తలయూచి చిఱునవ్వునవ్వుటయును వచ్చియున్న రాజుల మొగంబుల నెగదిగఁజూచి కనుగీటి చప్పటులుగొట్టుటయు, వీరందరును, ఆతలిరుబోణి నేవరించుటకే తెంచినట్లు ఆమెవలలోఁబడి సిద్ధార్థుని మెచ్చుకొనుటయు నెంతవినోదముగానున్నది!

భుక్కుం — మీపరాజయమునకు మాత్రము వేఱుకారణమేమికలదు.

దేవ — ఏమిభుక్కుండా! అట్లాడుచున్నావు.

భుక్కుం — సీ॥ గెలుతుమైతూపుల గజితమైచూపుల సాధించితిరి రాజచంద్రులార
మేలైనరథముల మీమనోరథముల నెడలించితిరి మహావీరులార
మురువైనమీసల మరునిపేరాసల దిద్దియుంటిరి మేరుధీరులార
తురగంపుదాటుల గరువంపునీటుల చూపఁబూనితిరి దొడ్డశూరులార

గీ॥ వచ్చియుండినకార్యంబువాసిదక్క
మెచ్చులాడుల మెప్పించునిచ్చ హెచ్చె
డెందములు మీకు జిందరవందరయ్యె
చపలచిత్తులకేరీతి జయముగలుగు॥

ఆమంజులాదేవి చిఱునగవునవ్వి లీనపిజీపుగ్గల మీకేమైనన మాటగట్టుకొంటిరా ఆపాలత్రిపలుకులకు ఒక్కనచక్కని పలుకుల నేమైనఁజెప్పఁగలిగితిరే.

నంద — భుక్కుండా! నీపరిహాసమింకవలదు ఇదే తెలిసికొనము. తుట్టతుదిపందెమింకొక్కటి నిలచేయున్నది. అందు ఈనందుఁడు జయంబునొందకయున్న మీరీనందునెందును గణనకుం దేఁడు.

భుక్కం — అయ్యో నీమాటయనెట్టిదో మేమెఱుఁగము.

నంద — ఎట్టిదని యెంచుచుంటిరి.

భుక్కం — నీటిమూటతోటిసాటి.

నంద — అపజయమునకంటె నీవుకల్గించుపరాభవము హృదయభేదిగానున్న దికదా॥

ఆఁడువారిని చూచుటతోడనే. మేము ఓడిపోయినది. భుక్కుండా! కానున్నదాని నాలోచింపుము. వేయిమందిజవ్వనుల నవ్వుమొగములుశంక లేక నావంకఁజూచుచున్నను నాధీరతముంకింపఁజాలవని నమ్ముము.

భుక్కం—వేయిమంది మందగమనలు గావలెగా.

గీ॥ కాంతిమతిదాసిదాని శ్రీఁగంటిమాపు
బంధివలెనాటలాడించు బల్లిదులను
పలుకనేటికినీమనో భావములను
మంచునీరెండవలెఁగరగించుగాదె॥

దేవ—ఛీఛీ! భుక్కుండా. దాసిచేతనా నాకుపరాభవము. స్వయంవరమునఁ గృతార్థులమై యావెన్కమాపరిభావంబులఁ బరిశంసించుకొనవలయునుగాక. నందరాజా! పోదమురమ్ము. (నిష్క్రమణము).

భుక్కం—వీరికిప్పుడుబాగుగా పురియెక్కినది. భళి. వీరిదేహములే వీరికిఁదెలియకయున్నవి.

పాట. మోహన—త్రిపుట.

మీరెకోపము యారెయుల్లన దూరెనెమ్మదిజారెగా
కోరికలుమిత్రిమీరగను పలుమారుదలపునఁజేరెగా
సలుగునా బరగున అ నరుగునా తెలుగున అ
పదువుదొరగెను గరువమెసఁగెను చురితమెసఁగెను శిరమున॥ మీరె॥

(నిష్క్రమణము).

చతుర్థరంగము—స్వయంవరభవనము.

(శుద్ధోదనుఁడు, సుప్రబుద్ధుడు, దేవదత్తుఁడు, నందుఁడు,
భుక్కుండుడు, అర్జునుఁడు, సర్వార్థసిద్ధుడు, ఛన్నుఁడు,
మిత్రాచార్యుడు, మంత్రి, యశోధర, కాంతిమతి,
కమల, గౌతమీదేవి, గుణవతీదేవి, ప్రవేశము).

సుప్రి—రాజచంద్రులారా! ఇంకొకవిషయముమాత్రము పరీక్షకుమిగిలియున్నదికదా.

ఉ॥ సాలముజూడుడల్లదెలి శాలముమూలముదీని నెవ్వరే
వాలుననొక్క వ్రేటునన వారితభంగిఁగడంగి రెండుగా
లీలవెతుంపఁగావలయు లేశముఖండముఁ నట్టునిట్టుగా
దూలగ రాదు శౌర్యగుణ ధూర్వహులార బలంబుచూపుఁడీ॥

భుక్కం—భళీ! ఇదేటివింతపరీక్ష.

క॥ చెట్టులుగొట్టెడువానికిఁ
బట్టినెసంగాదనటంచుఁ బల్కితివిదియే
పట్టున మెత్తు రశూరులు
వట్టిదియాఘువతమాట వద్దునృపాలా॥

రాజా మాకీస్వయంవరమక్కరలేదు.

కాంతి—గీ॥ ఆడతేకయున్న నోడుమద్దెలగాదె
చేతఁగాకయున్న రోతగాదె
పండులందకున్న బండ్లుబులియుగాదె
మాటలేలధీరమాన్యులార॥

అర్జు—ఈపరీక్షలకుంగల ఫలమీవరకేమాకుఁదెలిసియున్నది. ఈవరకునడచిన అశ్వారోహణము ధనుస్సంధానము గదాచాలనము మొదలుగాగల పనులందీరాజన్యులెల్లరు ఎంతటిన్యాయబుద్ధిఁగనపరచిరో. ఇందును అంతేఅగును కానిండు. ఈవృక్షము నిప్పుడె తెగనేసెదఁగాక (కత్తియెత్తి చెట్టునుగొట్టి చేయినొచ్చి కూలఁబడి)

గీ॥ కేలుదద్దరిల్లె వ్రేలునొచ్చెనుగాని
చెట్టువీసమైనఁ జెదరదాయె

భుక్కం—(కత్తియెత్తిచూచి)

గీ॥ మొక్కవోయెఁగత్తి మొనయుఁదునిగిపోయె
నిలువనేలనిచట నేలఁగూలి॥

అర్జు—(దిగ్గనలేచి నిష్క్రమణము)

అందరును—(చప్పటులు)

నందు—జయాపజయంబు లొక్కరిసొమ్ములుగావు, ఓడిపోయినవారు పారిపోవలనా. ఈయశోధరపాత్రము రాజకన్యయై, ఇతరులుహాకపోయిరా,

భుక్కం—గీ॥ పరుగుబెట్టలేక పైబలాదూరని
పల్కుటెల్లవిధముగాదె ప్రబలులార

నందు—(తలయూచి) అట్లనా.

గీ॥ మేలమాడవలెను మెప్పులీవలయునో
కార్యసాధనమున గానుపించు॥

(కత్తియెత్తి కొట్టనేరక) ఔరా! అయఃపిండముకంటెను గాఢతరమైనచేవ గలిగిన యీవృక్షమెుక్కండును ఖండింపఁజాలఁడు రాజన్యులారా! మానవ బలంబున కసాధ్యంబయిన ఈకార్యమింకొకరు నెరవేర్చినఁగదా మమ్ముఁజెవ స్కరింపవలయును. చూచెదఁగాక. (కూర్చుండును).

ఘుక్కుం—అవును నేజెప్పియుండలేదా. ఈపనిమానవులకసాధ్యమని. ఆయాసపడితిరి. విశ్రమింపుఁడు.

దేవ—సుప్రబుద్ధమహీపాలా! ఆలకింపుము.

క॥ శూరులనేకులుగలరీ
ధారుణినీయట్టిప్రబల ధర్మక్షితిజుల్
పౌరుషమునెంతుఁరంత్రియ
నారీమణియిచ్చఁగొనరు న్యాయముగలదే॥

కావున నీపుత్రికమనంబున నన్యునిఁదలపోయుచుండెనని యూహించి యిూ వెన్కనీశపథంబునకు వెనుకదీసెదవేమో.

యశో—చెలీ! నామానసమిప్పుడెంతె భీతిల్లుచున్నది. ఈదేవదత్తుఁడీకార్యము నిర్వహించెనా నాకింకేమిశరణము. దైవమునేనమ్మియున్నదానగదా.

కాంతి—యశోధరా! భీతినొందకుము.

క॥ మాటలుకోటలుదాటును
పాటవమాసున్నయిట్టి బంటులకెల్లన్
బోటిరొనీవాంఛలకే
నాటికిభంగంబురాదు నమ్మసుశీలా॥

(ముందుకువచ్చి దేవదత్తునితో)

అయ్యా నీకేమిసంశయము, నిక్కముగా నీయశోధర యశోధరుడైన శూరవరునేవరించుఁగాని యన్యులదలంపదు.

సుప్ర—దేవదత్తా! కాంతిమతి యదార్థమువచించినది.

దేవ—(తనలో) ఔరా! యింకనీమాటకుసందేహముపలదు. ఈకాంతిమతి తప్పకగల రాజన్యులనెల్లనేమో యాక్షేపించుచువచ్చె నాయెడలనో మిగులగౌరముగా

బరీక్ష్యత్త్వమిచ్చె. అదిగాక ॥నీయశోధరయన్నది॥ నాయశోధరే అగునని కాఁబోలు. నాకేదక్కునని యర్థముతో నన్నదిసుమా, అయిన నీకాంతిమతి యింకేమి చింతించుచున్నదో చూచెదఁగాక (కాంతిమతినిజూచును కాంతిమతియుఁ దిరిగిచూచును) చిఱునవ్వుజూడ నాయెడనభిమానమునే సూచించుచున్నది. ఇదిగో రాజన్యులారా! వృక్షకాండంబు ఖండించువాఁడను (కత్తినెత్తికొట్టఁబోవుచు కాంతిమతినే చూచును చేయివదలికత్తిపడును).

భుక్కం—భళీ సభ్యులారా! రెండుఖండములయ్యె నింకేమికావలయును.

కాంతి—(ఆశ్చర్యముతో) ఏవీ రెండుఖండములు.

భుక్కం—దేవదత్తుని మనఃకాండము ముక్కలై తునియలై శకలములై భగ్నమైపోయినను భగ్నముకానిరీతినే కనుపించుచున్నది.

ఆనందు—(నవ్వి) చాలు. చాలు. దేవదత్తా. నీభుజబలము తెలిసినది. విచ్చేయుము.

దేవ—(కోపముతో) ఏమి యీపరిహాసము.

గీ॥ కత్తినెత్తి వృక్షకాండమే యఁగలేదు
కేలుసడలి నేఁగూలె కత్తి
పరువులెక్కఁగొనక పరిహసించితిరీరు
మొక్కవాఁడె వెడలిపోవువాఁడ॥

(నిష్క్రమణము)

సర్వా—(మెల్లనలేచి మిత్రాచార్యునిఁజూచి) గురుదేవా.

ఉ॥ పిన్నతనంబునం గఱచి విద్యలఁ బెద్దలయొద్దనాఁడు నే
నన్నిటఁ గాల్చియుంటి భవదంఘ్రిసరోజరజోజవంబునన్
బోరన్నభూజమున్ బరిబలభూపతిముఖ్యులు మెచ్చ రెండుగా
గ్రన్నన దుంపమద్భుజ బలంబు ఫలంబు నొసంగవే గురూ॥

(నమస్కరించును)

మిత్రా—(చేయెత్తి) సిద్ధార్థా సార్థక నామధేయుఁడవుగమ్ము.

సర్వా—(కత్తియెత్తి వృక్షమునుజూచి)

చ॥ జలజభవాండభాండమున సర్వచరాచరభూతకోటిలో
వెలసిసమస్తలోకములఁ బెంపభరింపహరింపనేమహా
బలము మొదల్తుదల్ కనక భాసిలునట్టిమహాబలంబుని
శ్చలితమనస్కతన్ దలతు సారభుజద్వయశక్తియుక్తకై॥

ఇదిగో వృక్షకాండము రెండుఖండములుగావలయు.

(కత్తితో నరకును)

అందఱు—భళీ సిద్ధార్థా భళీ.

సుప్రి—(యశోధర చేయిపట్టుకొని)

గీ॥ క్షత్రివంశమునను ఖ్యాతిఁగూర్చినయట్టి
ఘనుఁడు శాక్యశేఖరుఁడు నేడు
శాస్త్రవిద్యలందు జయమొందెనుగాన
పెండ్లియాడుమమ్మ ప్రేమమీర॥

యశో—(సిద్ధార్థునికంఠమునఁ బుష్పమాలికను వైచును)

కాంతిమతి, కమల—

పాట. మోహన—ఏక.

జయము జయము శాక్యభూషణా శత్రుసంహరణా
శత్రుసంహరణా సర్వభూభరణా॥

(యవనిక పడును)

తృతీయాంకము.

ప్రథమరంగము—ఉద్యానభవనము.

కాంతిమతి, కమల ప్రవేశము.

కాంతి—చెలీ! నేడుమనపరిజనులు, సంపంగిపూబోదలకును సన్నజాజులకును సవరించిన బోదియలంజూచి మావిగున్నలనడుమనున్న నడుభావికెత్తియున్న జలయంత్రమును వెడలిపైకెగయు నీటితుంపురుల రమ్యతనుగాంచుచు నచ్చటచ్చట నీచిన్నియరటిగానుదోన్నె నిండబువ్వులేరితెచ్చునప్పటికే సంజపడి పొద్దుగ్రుంకెను. ఇంక నీవీకుసుమసరములగ్రుచ్చి యశోధరకెప్పుడిచ్చివచ్చెదవు.

కమల—కాంతిమతీ! నీకింత వేగిరమేటికి. ఆడుచు పాడుచు నిమిషములోఁగ్రుచ్చెదను. ఇంతలో నీవీణగైకొని యొక్కగీతముబాడరాదా.

కాంతి—(పూవులు కమలచేతికిచ్చి వీణగైకొని)

కమలా ! అట్లనేకానిమ్ము. ఇదిగో నాకుందోచినట్లు పాడుచుండెదగాని జా
లముచేయక పూవులుగ్రుచ్చుము.

పాట. తోడి—ఉరోసంయామట్టు.

సఖీమణీ చాలుసెయూ—జాలమేలా తాళజాలా
అకటా మరులుదాపజాల నలరుతూపులకాగజాల
నంగజుబారికి నిలువజాల నలసిసొలసియుంటిబాల
జాలమేల తాళజాల॥ సఖీమణీ॥

యశో—(వచ్చి) చెలులారా ! నేడింకను పూవులుగ్రుచ్చుచునేయుంటిరే, యెన్ని సరములుగ్రుచ్చిరో చూడనిండు.

కమల—అవును నీజీవితేశ్వరుఁడేతెంచువేళయయ్యెనని మాకును దెలిసియేయున్నది. ఇవిగో గ్రుచ్చినసరములు. (సరములిచ్చును).

యశో—ఓహో నేడుమూడుసరములు రచించితిరి.

కాంతి—అవునే కమలా రెండుసరేకాని. మూడవదెందుకే.

కమల—మన యశోధరకడుపునఁ గనబోవుబిడ్డనికి.

యశో—పుట్టనిబిడ్డలకు పేరులుపెట్టెదని నిన్న౦దఱునెఱిగేయున్నారులే. ఎప్పుడు నింతేనీవు.

కమల—ఎవ్వరినైజములనెవ్వరుమాన్పగలరు.

కాంతి—కమలా ! వేగమేపోయి తీవపందిటిలోని గోర్వంకలకును కీరములకును ఫలంబులొసఁగి మన యశోధరకును మఱికొన్ని కొనివచ్చెదముగాకరమ్ము.

కమల—పోదమురమ్ము. (నిష్క్రమణము)

సిద్ధా—(ప్రవేశించి ఆలోచించి)

ఔరా ! నాజనకునకెంతవృధాభ్రాంతి ఎట్టితెలియనితనము. ఈశృంగారవనములా నామనోబలమునరికట్టునవి. ఈశిలాప్రాకారములా నాహృదయమును బంధించునవి. యింతమాత్రాననే శృంగారసాగరమున మునిఁగి మోహబంధములఁ జిక్కి—కట్టుబడియుందునని తలపోసెఁగాబోలును.

సీ॥ మణిమందిరంబులా మనసునాకర్షింపకడలేని బ్రహ్మాండగణముగాక
నేత్రావియలరులా చిత్తంబుమఱపింప తత్త్వమార్గానుచింతనముగాక
తలిరులశయ్యలా తాపంబులహరింప వైరాగ్యకృతదయావార్ధిగాక
సతులసావాసమా సౌఖ్యంబుసమకూర్ప నిత్యయోగాభ్యాసనియతిగాక॥

గీ॥ పూర్వభవసమార్జిత మోహబుద్ధిచేత
దగిలితిని గాక యిట్టి బంధనములందు
వడిగఁబోవ లెనిక కాలవశముచేత
జ్ఞానమార్జింపబోధింప జనుల కెల్ల॥

అట్లయ్యును నామనోరధమును నెరవేర్చుకొను నుపాయము గానకుండుటచే నామానసమెంతయును తహతహపడుచున్నదిగదా. ఏదియెట్లున్నను నాకీ యుద్యానభవన నివాసము కారాగృహవాసమట్లున్నదే. హా! నాసోదరుల తాపత్రియముమాన్ప నేనాడుసమకట్టువాఁడను.

సీ॥ నరులార మత్సహోదరులార మీ వెతల్ గనులఁజూడని వాఁడగాన జూఁడి
బునులార భరితదుర్విధులార మీపనుల్ గాంచియుండనివాఁడఁగానుఁ జూండి
ఘనులార సంపూర్ణధనులార మీచిత్తగతు లెఱుంగని వాఁడఁగానుఁజూండి
గురులార వంచనాపరులార మీ మూఢకర్మ జూడని వాఁడఁగాను జూండి॥
గీ॥ జ్ఞానపదులార నిరుపేదసాదలార
కష్టమెరుగనివాఁడను గాను జూండి
యజ్ఞపసులార మీబాధలడఁగ జూండి
వేచియుండుడి నేడింక వేళ గాదు.

హా! నాకిప్పుడు మనోవిశ్రాంతిగల్గునా ఎట్లయిన నొక్కింతఁ ఉపవనమం దిరంబునకేగి విశ్రమించెదఁగాక. (లోపలికిఁజని)
యశోధరా, ప్రాణేశ్వరీ, నాకై వేచియుంటివే.

యశో—నాథా! వేచియుండ నేటికి నీ వెందుండిన నేమి, భవదీయనిర్మల కోమలహృదయ సుధాకరకరంబులు మామకమానసోత్పలంబును దాకుచునేయుండును గదా.

సిద్ధా—ప్రాణేశ్వరీ! అట్లేకదా నీయంతరంగమునకు గుదురు నేకూరవలయును. జీవితేశ్వరి! నేడేమోనాకు మనోవిశ్రాంతి కలుగదయ్యె. ఒక్కింత విశ్రమించెద క్షమింపుము.

యశో—అదియెంతవలన నయ్యుండును.

పాట. బేహాగ్.

కలిగెనేలోపము నావలనను నీకు॥ కలి॥
తెలుపవె నాథా॥ కలి॥

సిద్ధా—కులసతిలోపముల దలపగఁదగునె॥ కులి॥
కూడునె బాలా॥ కులి॥
యశో—పరిజనులెవ్వరే పసుపులవిసరో॥ కలి॥
పసుపులవిసరో॥ కలి॥
సిద్ధా—పుడుపుతగద్దిన పరిజనులేలా॥ పరిజనులేలా॥
యశో—ఎవ్వరివెతల నెనఁదలచితివో॥ ఎదఁదలచితివో॥
సిద్ధా—పరులసబాధల బాపుదురెవరూ॥ బాపుదురెవరూ॥
ప్రాణేశ్వరీ! నీవును నాతోడనే యీయాయాసపడనేటికి పానీయమొక్కిం తయొసంగి నిదురింపుము.
యశో—కాంతిమతీ! చలువపందిటిలో నిసుకత్రిన్నియపై శీతలపాత్రములోనున్న పానీయమిటు గొనిరమ్మ.
కమల—కాంత్రిమతి (ప్రవేశింతురు).
యశో—కమలా! యీ చల్లనివేళ వల్లకిమీటుచు పాటఁబాడరాదా.
కమల—అట్లేకాఁవించెదను.
కాంతి—(ఉదకము తెచ్చి యిచ్చి పోవును).
యశో—(పవ్వళించును).
సిద్ధా—(కూర్చుండును).
కాంతి—(వీణగైకొని).

పాట. తోడి.

గండుగోయిలకూతలకు పండువెన్నెలపూతలకు
నిండుతుమ్మెదమోత్రలకు నిలువజాలా పలుకవేలా
జాలమేలా తాళజాలా సఖీమణీ॥

యశోధర నిదిరించియుండును నేనునుబోయి నిదురింతుగాక.

(నిష్క్రమణము)

సిద్ధా—ఔరా! నాకీరాత్రిరి యెట్లునిదురవచ్చును. నిరర్థకుఁడనై, నిర్వ్యాపారుఁడనై తుచ్ఛహీనమానవుండునుంబోలె, యువతీజనలోలుఁడనై మందురలోబంధింపం బడిన సైంధవంబువలె నీమందిరంబునఁ జిక్కువడియుండనేల. ఈభూతలం బున జన్మంబునొంది భూతలంబెల్ల నేయేకితినడచుచున్నదో జీవకోటికి సుఖ దుఃఖానుభవంబు లెట్లుగానున్న వో త్రిలకించు భాగ్యమైనను లేకయుండెఁగ

దా. ఆహా ప్రపంచస్వభావంబును సృష్టివిలాసంబును గణియించుట యెంతటిదో భాగ్యము.

పాట. మాయామాళవగౌళ.

ఎంతనితలంతు నీవింతప్రపంచము ఇంతని తెలుపఁగ నెవ్వనితరము
భ్రాంతమనస్కులై బంధనసంసక్తులై శాంతరహితులై చింతనసలుపరు
స్థూలములెన్నియో, సూక్ష్మములెన్నియో, కాలములెన్నియో గోళములె
న్నియో ॥ఎంత॥ ఔరా! చాలిచాలని యీమనుష్యశరీరంబుతో
ఎంతదూరము చరింపఁగలను॥

ఈదేహమునకు రెక్కలుండిన నొక్కసారిగా హిమవచ్ఛిఖరంబు నధిరో హించి యోజనసహస్రపర్యంతంబు నవలోకించి యుందునుగదా! సూచీము ఖంబులవంటి చూపులైనగలిగియుండెనా నెందేమి యిమిడియున్నదియు బరీ క్షించుదునే. ఇచ్ఛామాత్రంబున నెందెందుఁబోవలయునన్న, అందందుఁబో వుటకే మనుజకోటికేల స్వాతంత్ర్యములేకయుండె. కానిమ్ము శక్తికిమీరిన కోరికలుకోరిన ప్రయోజనమేమి. రేపు నామిత్రుఁడగు ఛన్నునివెంటంగొని చేతనైనంతవరకు పట్టణంబంతట నొకసారివిహరించివచ్చెదఁగాక (ముందుకు వచ్చి) తెల్లవారవచ్చె యశోధరను మేలుకొల్పెదగాక.

యశోధరా! వెడలుచున్నవాఁడ లెమ్ము.

యశో—(హఠాత్తులేచి) నాధా! యెచ్చటికి వెడలెదవు.

సిద్ధా—ఎచ్చటికినిలేదు. సూర్యోదయంబాయెగావున మేలుకొల్పితిని.

యశో—అప్పుడే సూర్యోదయమాయెనా.

సిద్ధా—అల్లదిగో దిక్కులువీక్షింపుము.

సీ॥ అజ్ఞానిమానసాహంకారమట్లుగా నాకసంబునదమంబణఁగిపోయె
స్వల్పవిద్యాకలాచాతుర్యమట్లుగా దారకాకాంతులుతరగి పోయె
ప్రాకృతజనమనో భావంబు తెఱఁగున దిఙ్మండలంబెల్ల తెల్లవోయె
సాధుసజ్జనమనః సంరంభమునుబోలె శుకపిక రావంబుప్రకటమయ్యె॥

గీ॥ జ్ఞానతేజోమహోదయంబైనయట్లు
భానుడుదయించెఁబూర్వ దిగ్భాగమందు
లోకముల నెల్లరక్షింపలోలనేత్రి
మేలుకొనుమింక యేశంక మేలుగనుము॥

యశో—నాథా! యిదేవచ్చుచున్నాను.

(ఇద్దఱు నిష్క్రమణము)

ద్వితీయరంగము—పురవీథి.

(ఇద్దఱు మాదిగవాండ్రు డప్పులతో ప్రవేశింతురు).

పాట.

కొఱ్ఱన్న మెడతా, సజ్జన్న మెడ్తా, కోరినసొమ్ముతెడ్తా
కోరినసొమ్ము లెడ్తా - మేలైనజల్తారుసీరెలెడ్తా॥ కొ॥
సుట్టిల్లాగడ్తా, సున్నాలుమెడ్తా, సుట్టాలనెల్లగొడ్తా
నాసామీ, సుట్టాలనెల్లగొడ్తా, నాసామీ సొమ్మంతాఁగూడమెడ్తా॥ కొ॥
పడ్డోటిగ్గొంటూ, పాడిసేయుమంటూ, పాలన్నీ తాగుమంతానే
యేపొద్దు, పాటుబడవద్దంతానే॥ కొ॥

భటు—(ప్రవేశించును).
ఏమిరా! వళ్లూపైదెలియకుండా, పొగరుబోతు కూతలుపాడుకుంటూ మరీ వెళ్లుతున్నావు.

మాది—(తనలో) ఈడబ్బాసిగదరగ, అప్పుడే వత్తావుండాడా? (ప్రకాశము) ఏమియ్యా నిన్న సాయంత్రి పేలగత్తెకూకేసి చక్కా మొత్తివే, మళ్లీ తెల్లారి నాకనీ కోసంగూకుండి కూకుండి కాల్లడిపోయినాయి, మరదేం చాటింపో నాకర్తమే కాలేదుగందా. ఎట్టా అనుకున్నావయ్యామరి.

భటు—నీకుచెప్పి చాటింపువేయించడానికే కాదూవచ్చింది.

మాది ౧—అచలు చంగతేంటయ్యా మరి తలతోక లేకండా మాత్రిరంచెప్పకయ్యా.

భటు—మనరాజుగారి కుమారుడుగారు పట్టణంలో రేపుషికారుతిరుగుతారు అయితే అందరూ యిళ్లుపరిశుభ్రించేసుకుని తోరణాలుకట్టుకొని అందముగావుండేటట్టుచేసుకోవలెననిన్నీ, కుంటివాండ్రు గుడ్డివాండ్లు కుష్ఠురోగులు ముసలివాండ్రు ముతకవాండ్రు ముష్టివాండ్రు అంగహీనులు కురూపులు. వీధులలో నడవకూడదనిన్నీ అట్లావెళ్లితే శిక్షింపబడుదురని అనిన్నీ చాటింపుచెయ్యవలెను

మాది ౧—చరే సువ్వాన్నా మాటలన్నీ చాలాసేపు మణుసులో గునించుకోండి యెయ్యడాన్కి యీలు లేదుగాని యీచాటింపుకర్థం యేంటయ్యా అంటే చెప్పవేమి ?

భటు—అర్థమేమిటిరా కుంటివాడు గుడ్డివాడు ముసలివాడూ అంటే నీకు తెలియదా.

మాది ౧—ఓయినాయనా అదిగాదయ్యా అచలు యీచాటింపు యెయ్యడానికి యేమేతువో శెప్పవయ్యా.

భటు—మరేమియును లేదు. పరిశుభ్రముగా పట్టం కనపడవలయునని, అంతయు శృంగారముగా నుండవలయునని.

మాది ౧—నిచింగా రందగలడా చింగారాలు మొంగారాలు అట్టా పెట్టయ్యా, అదిగో నేనోటడుగుతాను, మరిదోరోరితో సెప్పవుగంద.

భటు—చెప్పను చెప్పరా.

మాది ౧—మరిగత్తే, రాజాగారి కుమారుడికి మత్రిశలనం. మరి అదేటో యెర్రి యేమో దాంతం వుండదంట అందుకోసంగానే పెళ్లిజేసి తోట్లోనే వుంచుతావుండారంట, కుంటోడూ గుడ్డోడు కనపడితే మల్లీ రేచికెక్కుతుందంటారు నిజమేనా.

భటు—అదియేమో మనకు దెలియదు. అయినా చాలా తెలిసినవాడనుకుంటారు. అవన్నీ నీకెందుకు చాటింపెయ్యరా.

మాది ౧—అయ్యా యియ్యేల యిప్పుడేమద్ధ్యాన్నం అయ్యింది నేనెక్కణ్ణి యేమెక్కడేసి చత్తామూవోణ్ణి కూడా పెట్టి యియ్యేల జోడుటపటమాలు యెల్లితే గాని పూరంతా చాటింపు అవ్వదంటయ్యా.

భటు—అట్లే కానియ్యి.

మాది ౧—వోళ్లోళ్లు యీమలెంటెల్లగూడదో చెప్పవయ్యా భాభూ.

భటు—కుంటివాండ్రు, గుడ్డివాండ్రు, కష్టరోగులు, అంగహీనులు, కురూపులు, ముసలివాళ్లు.

మాది ౧—అయితే యిక పేదాసాదా బతికే యెత్తులేదు. యీళ్లందరికీ బుర్రతెగుతాయన్నమాటే. కానీలే. అవ్వూసు నాకెందుకుగాని ఆశివరిమాటలు రెండం మాత్రం మాట దిగగవయ్యా.

భటు—అంగహీనులు, కురూపులు పోనీలే. తక్కినవి చెప్పు.

మాది ౧—(దెప్పగొట్టి) అదిగో మల్లీ అడగవద్దు. తెలదనేద్దు. రేపటిరోజున రాజా

గారి కుమారుడికు యీదు లెంట మరిత్తిరుగుతాడు గన్క కుంటోళ్లు గడ్డోళ్లు కుట్టోళ్లు, ఆపైనేంటిబాబూ మరసిపోయాను.

భటు—ముసలివాండ్రు (చెప్పబోవును).

మాది—ఆఁ! తెల్సులే యిదోకదండకంలా గొత్తదిమరిగత్తే. కుంటోళ్లు గడ్డోళ్లు కుట్టోళ్లు ముసలోళ్లు ముదకోళ్లు ముష్టివోళ్లు యీదు లెంట నడవగూడదు. అగపడాగూడదు. అట్టాయెత్తె, బంట్రోతుల్ని యీపులుబద్దలేసి బుఁర్రలుఁదీయుమంటారు హాఁ.

భటు—ఛీ వెదవా! యేమికూస్తావురా.

మాది ౧—సరీగానే యేద్దారావయ్యా.

(నిష్క్రమణము).

తృతీయరంగము—రాజవీధి.

(సిద్ధార్థుడు, ఛన్నుడు, ప్రవేశము).

సిద్ధా—ఛన్నా! సుందరవస్తు సందర్శనమునగల్గు నానందమనుభవనీయమేకదా. యీపుర రామణీయకమును గనుగొన్న నెన్ని ధర్మములనెఱుంగవచ్చును. మనుష్యశక్తి నేకదా యీవిశాలంబైన సాలంబును గృహమార్గనిరోధకంబులగు నీప్రాసాదంబులును అనల్పశిల్పకలాకల్పనా విలాసవినిర్మితభర్మహర్మ్యంబులును కల్పింపబడియున్నవి: పట్టిచూడ మానవశక్తి కసాధ్యమైన దేమైనయుండునా యనిపించుచున్నవికదా. లౌకికబంధంబులంజిక్కియున్న సామాన్య మానవులే తమప్రాకృతశక్తిచే నిట్టికార్యములు నెరవేర్చుచుండ, జీవికిసహజమైన స్వాతంత్ర్యంబునకు నిరోధంబులేకున్న యోగవిద్యాబలంబుచే నెట్టికార్యంబులు సాధింపరాదు. యోగమహిమచే విశ్వామిత్రుడు బ్రహ్మసృష్టికి మాఱుసృష్టిచేయగలిగె (ఛన్నా ఆదెసకుఁబోదమురమ్ము ముందుకునడిచి) ఈ భాగంబుననున్న మార్గంబులెంతచక్కఁగానున్నవి.

ఛన్న—రాజకుమారా! యీదెసనంతటను నెచ్చోటఁజూచినఁ దోటలను గోటలనట్ట నడుమఁ గట్టబడి చుట్టునున్న చెట్టులకొమ్మల బచ్చనిపచ్చియాకులనుండి సగము సగముకన్పించు సంచిత్రభవనసంఘములును భవనపంక్తుల ముంగిళ్లనుండి

బయలు వెడలి సంజసికారునకేగు అరబ్బీ పారసీ గుఱ్ఱంబులబూన్చిన మే
శకటసముదయంబును శకటసముదయ సంఘట్టనలచేతను పథిక జనకోలాహ
ములచేతను నిండియున్న ఘంటాపథంబులను నేత్రానందకరములైయున్న
కదా. ఈఘంటాపథములెంతటి నేర్పరితనమును వెల్లడించుచున్నవో కన
గొనుము. నట్టనడుమ శకటంబుపోవుటకై తాఁజేటీవీవుచందంబున మృచ్ఛి
యోగంబుగల మార్గంబేర్పఱుపఁబడియె. ఇరుప్రక్కలలో నొక ప్రక్క ఱా
క్క్రంతయున్నతంబుగా పాదచారులగు పథికులకుపయోగకరంబుగా కాలిత్రో
వ నవరింపఁబడియుండె. ఆరెండవదెసనో, అశ్వారూఢులై స్వారి సేయుటకును
కుంతురంగంబులు జరుగులెత్తు మెత్తనిచెత్తచిదుకలతో గప్పియున్న పల్ల
బాటయును గన్పించుచున్నవి చూచితివే.

సిద్ధా—ఘన్నా! యెంతవైచిత్ర్యమిందు గన్పించుచున్నదో యంతటి వైపరీత్యము
గన్పట్టుచున్నదికదా.

సీ॥ స్వర్ణసౌధములందు సంచరించెడువారు పేదసాదకుముష్టి పెట్టరారు
హయయానములఁబూన్చి యరదమెక్కెడువారు కుంటిగ్రుడ్డికి మేలుఁగూర్పఁజాలఁబో
ఠ వ్యోమపవనవిహారములు సల్పెడువారు కష్టనిష్ఠురములఁ గాంచలేరు
భోగభాగ్యములందు ప్రొద్దుపుచ్చెడువారు మంచిచెడుగులఁ గుర్తించలేరు॥

గీ॥ కాలగతియెట్టిపటిలతఁ గాంచెనకట
కలిమి తావునఁ ధర్మంబు గలుగదయ్యె
బలిమిగలవారియెడ జాలి గలుగదయ్యె
స్వప్రయోజనపరులయో సర్వజనులు॥

(వేశ్యలమేళముతో, అలంకృతులగు కొందరు పురజనులు ప్రవేశము):

పాట. యదుకులకాంభోజి—త్రిపుట.

వేశ్య— సయ్యాటలేయాడ—సమయమిదేచూడ సయ్యారివగకాఁడా
చయ్యనబంగారుమేడా జాణలువీణబాడ
ఉయ్యాలయూగియాడ ఓరోరీనీతోఁగూడ॥ సయ్యా॥
ఉదుటిగుబ్బలరొమ్ము ఒత్తినీయధరమ్ము
బడసెదపానకమ్ము, ఓరోరీరారమ్ము॥ సయ్యా॥
కలువరేకులరెమ్మ, కన్నులదానజుమ్మ
చలమేలా వీదుమోము, చందమామందు లెమ్మ॥ సయ్యా॥

ఛన్న—రాజకుమారా! యీచోటు మిక్కిలి రమ్యముగానున్నది. కొంచెము నిల
చెదమా సరసవాక్కులు వినవచ్చుచున్నవి.
సర్వా—అదియేమో, యీకోలాహలము బొత్తిగా నామనస్సు నాకర్షించుటలేదు.
ఆదెస సందుగొందుల నేముందుకొని పరికించెదముగాక రమ్ము.
ఛన్న—రాజకుమారా! సందుగొందులలోఁ గనువిందు సేయు నదేమున్నది. కొంచె
ముసేపు ఇచ్చటనే నిల్చిన బాగుగానుండును.
సర్వా—అట్లుకాదు. ఈసందుదారినే పోదము.
ఛన్న—ఆజ్ఞప్రకారమే జరిగించెద, దయచేయుండు.
సిద్ధా—(ముందుకునడిచి)

చ॥ ఇఱుకుగృహంబులున్ మలినహేయనివాసము లెందుగాంచినన్
మఱికితనంబువాకిళుల మూర్కొనరాని జలప్రవాహముల్
(దుఃఖము, నారాయణరావు కవిత్వమిచ్చటికిసరి).
మఱిమఱికొక్కుకన్నములు మన్ను నుమిన్ను నమూగుదోమలున్
బొటిబోటిబారుపుర్వులును బ్రుంజులపెట్టలుగల్గుచోటులున్॥

ఆహా! యెంత చీదరగానున్నవి యీచోటులు.
(జాతరకుబోవు ఘటధరుఁడగు పంటకాపువచ్చును).
సర్వా—కుంభధరుఁడై పాటబాడుకొనుచుం బోవుచున్న వీఁడెవ్వఁడొకో.
ఛన్న—సీ॥ చల్దిపెరుగుబువ్వ చట్టిలోనిడి
గాముగంగగొల్చెడి పంటకాపువాఁడు॥

పాట.

పంటకాపు—గంగానమ్మా - మంగాళామమ్మా
వంగోలుబాలమ్మా - శింగారామమ్మా॥ గం॥
బెజవాడలోనున్న - కనకదురగమ్మ
ఉజ్జనీమాంకాళీమమ్మా - ఓ అంకాలమ్మా॥ గం॥
పొందిలెముత్యాలమ్మా - పోట్లూరిసోమమ్మా
ఈతముక్కలజాలా - ఓ యింద్రజాలా॥ గం॥
అల్లూరులుగులమ్మా - నెల్లూరిశిరగమ్మా
శెల్లింతూనీ మొకర్కొ - శివమాడవమ్మా॥ గం॥

(నిష్క్రమణము).

సిద్ధా—ఛన్నా! అదియేమో ఆవంకం జూడుము.

ఛన్న—రాజకుమారా! అదే కొల్లాకమ్మ యను గ్రామదేవతకు జాతర జరుగుచున్నది.

సీ॥ కొల్లాకశక్తికి గొఱ్ఱెవేటను బట్టి
కొట్టినిల్పిరి సుమ్మ గొల్లలెల్ల॥

సర్వా—అహో! ఆజంతువు చచ్చెనా?

ఛన్న—అంతపని జరిగినది. రాజకుమారా.

సర్వా—(కన్నులు మూసికొని బట్ట ముఖమునకడ్డము వైచికొని):

(జాతరవాండ్రు వత్తురు గొల్లలు యిద్దఱు).

పాట

గొల్ల ౧— కొల్లాకను గొల్చుదామ్ - గొఱ్ఱెపోతును దెచ్చుదామ్
కొల్లబండీమీద బెట్టి - గుచ్చుదాండీ, మనము గుచ్చుదాండీ॥ కొ॥
గొల్లలంతా గూడుదామ్ - కోలాటమేసుదామ్
గొల్లుగొల్లుమందామ్ - కల్లుదాగుదాండీ, మనము కల్లుదాగుదాండీ॥ కొ॥
సారాయి దాగుదామ్ - సాకలోళ్ళ్ని గొడ్డామ్
జోరూగా కాటన్న - సుద్దులాడ్డాండీ, మనము సుద్దులాడ్డాండీ॥ కొ॥

పాట

గొల్ల ౨— పంబలోడా బాగా వాసరా, మేమాడ్తామ్॥ పం॥
ముత్యాలమ్మ పాటబాడరా, మేమాడ్తామ్॥ పం॥

(గొల్లలు నిష్క్రమణము)

సిద్ధా—(పరితపించుచు) ఆహా! ఎంతపాపము, వీరల విహృదయములా, నల్లశిలలా, ఛీ యీ ప్రపంచమెంత దురితభూయిష్ఠము. సరిగాని దూరముగా మాంసఖండంబులు వ్రేలాడుచున్నట్లు కానవచ్చుచున్న దదియేమి.

ఛన్న—రాజకుమారా! అది మాంసవిక్రయార్థమేర్పడిన యంగళ్లు.

సిద్ధా—అబ్బా! ఘోరము, ఎన్ని జంతువులు నిష్ప్రాణము, వధింపబడినవో, అయ్యో. కాని, ఆకత్తిపై కత్తి యిఱుకుగోడలసందున నొకడు దెబ్బకొట్టుచున్నాడే అదియేమి.

ఛన్న—రాజకుమారా! బాగుగా క్రొవ్వబట్ట బెంచిన యావుపెయ్యను; కదలమెదలలేని యిఱుకుసందున నుంచి దోలి తనగుండ్రకత్తిచే మెడనఱుకుచున్నాడు.

సిద్ధా—అబ్బబ్బా! యేమిఘోరము. యేమిఘోరము. వీండ్రు మనుష్యులేనా జూడలేకయున్నాడనే. సరే యీవైపుగాజూడుము. ఒకపల్లకిమీద ఒక ఆడుశిశువును బండుకొనబెట్టినాడు ఒక పురుషుఁడు కుచ్చుబట్టుకొని కూర్చుండియున్నాడు. ఇదియేమి.

ఛన్న—రాజకుమారా! ఒక యేఁడాదిబిడ్డను ఒక దరిద్రుఁడగు బ్రాహ్మణుడు నాలుగువేలు పుచ్చుకొని డెబ్బది యేండ్లుగల ఒక శ్రీమంతుఁడైన ముసలి బ్రాహ్మణునకిచ్చి వివాహముచేసినారు. ఆవివాహమహోత్సవము.

సిద్ధా—ఏమి యనుభవించుటకా బ్రాహ్మణుడు వివాహమాడుచున్నాఁడో.

ఛన్న—ఆబ్రాహ్మణుఁడీదివఱకైదు వివాహములు చేసుకున్నాఁడు. అన్నియు గతించినవి. పౌండరీకమింకను చేయలేదట. అదిపూర్తి చేసుకొనవలెనని అర్ధము వెచ్చముచేసి యేడాదిపిల్లను వివాహము చేసుకొనుచున్నాఁడు. ఏమాత్రమైన భార్యపేరుకు ఉన్నంజాలునట. యాగముచేయవచ్చునట.

సర్వా—అహా! యేమివెఱ్ఱి, యేమివింత, ఎంతదుఃఖము. ఛీ! ఛీ! అదేమిటి. ఆ మొండిగోడదాపు. పదియారేండ్ల యీడుగల యొకస్త్రీని తనయెదుట గూర్చుండమనుచున్నాఁడేమి.

ఛన్న—ఆచిన్నది, అయ్యా బ్రాహ్మణస్త్రీ. అయిదేండ్లకే పెండ్లిఅయినది. యెనిమిదేండ్లకు వైధవ్యమువచ్చినది. తలవెండ్రుకలుండరాదట. అలా ఉన్నయెడల పెనిమిటికి నరకమువచ్చునట ఇది శాస్త్రమట. అందుకని, ఆచిన్నది నెలనెలకు మంగలిచేత క్షౌరముచేయించుకొనును.

సర్వ—ఓహో యిదియన్నింటికంటెను విచిత్రము దుఃఖకరముగాను ఉన్నదే. ఆహా! నేనిచ్చట నెయ్యదిచూచినను దుఃఖకరంబుగానే తోఁచుచున్నయది గదా.

పాట. జంఝూటి—ఆదితాళము.

ఈపురమెల్ల - హింసామయము
ఎట్లుచూచినను నీచాలయము॥ ఈ॥
కాపురములు - మానుటపరసుఖము
కానలందు దిరుగుటేనయము॥ ఈ॥
గోవుతల - బగులగొట్టెడివారు

తావులగల్లు దాగెడివారూ॥ ఈశ॥
మూడేండ్ల - యీడుబడుచు బట్టి
ముసలివానికంటఁ గట్టెడివారూ॥ ఈశ॥
వాఁడుబోవదాని - తలగొరిగించి
మోడుచేసి ముండాయనువారు॥ ఈశ॥

ఛీ! ఛీ! ఛీ! యింక నేమియింత లీపట్టణముసఁజూడఁగలనా పత్తనావాసముకంటె నరణ్యావాసము ఆనందదాయకమని తలంచెద. ఎందుజూచినను హింస నిర్దయ కాఠిన్యము మూఢత్వము లోభము మదము మోహము మాత్సర్యము కామము క్రోధము అసత్యము అశౌచము అజ్ఞానము నివియే కానవచ్చుచున్నవి కాని లేశమైనను పరోపకారాది సద్గుణములు ఎంతదరిద్రునంతునియందును గానరావే. దరిద్ర్యమెచ్చినకొలది లోభమెచ్చుచున్నది క్రోధమెచ్చుచున్నది మదమాత్సర్యములెచ్చుచున్నవి. మౌఢ్యమెచ్చినకొలఁది నానావిధములగు అపరాధంబులు హెచ్చుచున్నయవి. వేదశాస్త్రంబుల కసాగ్రంబులు సేయు పండితులును అపార్థంబులనునమ్మి ప్రవర్తించు రాజన్య వైశ్యశూద్రజనంబులును నెల్లయెడల తండోపతండంబులుగా నిండియుండి దీనిని నివర్తింపఁజేయు మార్గమాలోచించువాఁడెవ్వడు. ఎప్పుడు స్వార్థపరాయణత్వము ధాకినిచే నొడలెరుంగని యీమనుజులలో నెవ్వడు పరోపకార ప్రయత్నముచేయును.

(ఇంతలో వంగివంగినడచుచు నొకబోడిముసలి విధవవచ్చెను).

చెన్నా! ఆవచ్చుచున్న బోడియాడుదానింజూచితివా. ఎవ్వరో.

ముసలమ్మ—నా. నా. నా. యనా (అని చలికిలబడి కఱ్ఱకిందబడవైచి),

సిద్ధా—అవ్వగారూ యేమో చెప్పదలచినట్లున్నారు. చెప్పుడు.

పాట

ఒళ్లంతమొండాయెను నాపళ్లుజారిపోయె ఓర్పుతగ్గిపోయెనూ, ఓరామ, ఓరుప్ప
వెన్నువంగిపోయె వేసటబుమెండాయె కన్నులూగనరావుగా॥ ఓరామ॥
వినరావుమాటలూ తినలేను సెనగలూ వింతగాతలనెరసెనూ॥ ఓరామ॥

పాట మరియొకటి.

ఆశలేషునమాయె గోవిందారామ
ఆశలేమైండాయె గోవిందారామ

తట్టలోనూ పెడుదు గోవిందారామ
పెట్టమాకోడలూ గోవిందారామ
పొద్దుబోవగానె గోవిందారామ
పొట్టకేచింతాయె గోవిందారామ
కుడిచికూర్చుంటేను గోవిందారామ
కోడలూకొట్టునూ గోవిందారామ
తిరిగితిరిగీ నేను గోవిందారామ
తిరిపెమెత్తాలేను గోవిందారామ
ఎన్నాళ్లు బ్రతికినా గోవిందారామ
ఏమిసామ్రాజ్యము గోవిందారామ॥

ఛన్న — రాజకుమారా!

చ॥ ముసలితనంబు నెమ్మొగము మొత్తి రదంబులనూడగొట్టి బల్
కసినిజభాగ్యముల్గొనగ గబ్బితనంబిక చాలుసంచు నీ
రసమునగందరస్థితి పరాయణతంజనుమాడ్కి పొక్కిటన్
మెసలుచనుల్ దగున్ పథమునన్నిడి నిమ్మదిబోడి నేమనన్॥

సిద్ధా — (కొంచెమునవ్వి ఆలోచించి తలయూచి).

ఉ॥ ఎన్ని దినంబులీజగము నేలినమేరువు వెండికొండలోఁ
గొన్న సమస్తదేశ జనకోటుల దానము చేతఁదన్పినన్
మన్ననఁబొందినన్ ముదిమిమానదు చావును మానదయ్యయో
వన్నెయు వాసియుంబలిమి వ్యర్థము తానుశరీరమేల ఛీ॥
(అని ఆముసలిబోడికొక వరహాయిచ్చును).

ముస — (అదిపుచ్చుకొని నిష్క్రమణము)

సిద్ధా — ఛన్నా! ఆడిక్కున కంకగృధ్రాదులాడుచున్న యవి దుర్గంధధూమంబులెగ యుచున్న యవి. అవియేమైయుండును.

ఛన్న — సీ॥ మృతులైనమనుజుల మెడనిడికొనివల్లకాటికిఁగొంపోయి కాల్తురచట॥
అది మృతశరీరంబుల దహనంబుసేయుపల్లకాడు ఆశవంబులు దహింపఁబడి బూడిదయగుచున్నది. అచ్చటనే గృధ్రలు మొదలగునవి యాడుచుండును.

పాట. ముఖారి.

సిద్ధా — అయ్యోయీదేహ మేలను అగ్నిగాలను

నుయ్యోగొయ్యో పొయ్యో చచ్చు॥ అయ్యో॥
తెగులు నెగులో సెగలో చచ్చు॥ అయ్యో॥
త్రాడ్లో కోడ్లో కాడ్లో చచ్చు॥ అయ్యో॥
అపుడో ఇపుడో యెపుడో చచ్చు॥ అయ్యో॥

ఛన్నా! పొద్దుగ్రుంకవచ్చినది యికమనము గృహముప్రవేశింతమా.

ఛన్న — గీ॥ చూడఁజూడంగ డెందానశోక మొదవు
యెంచియివియెల్ల తలపుననుంచబోకు
పరమకారుణ్యరసపూరభరగభీర
మేదినీవల్లభకుమార మేరుధీర॥

రాజకుమారా! చిత్తము గృహమునకుఁ బ్రవేశింతము.

చతుర్థరంగము—అరణ్యము.

(సిద్ధార్థుడును, ఛన్నుఁడును ప్రవేశము).

ఛన్న — రాజకుమారా! పురంబుపరీక్షించితిరి నేఁడరణ్యంబునంగల వినోదంబులు జూడఁగోరితిరి గావున ఇచ్చటికిం గొనివచ్చితి. ఇది తుహినాచలమహారణ్యము చూడుండు. అల్లిబిల్లిగ నల్లుకొనిన మొల్లతీవులతాబంధంబులచే గట్టుబడిన యీపొన్న మావి మద్దిపనస గున్నలును వద్దిమావి పనసగున్నల నిండునీడంబ దిలంబుగా బెరిగి పచ్చనియాకులచే గ్రమ్ముకొనంబడి రేలుబవళ్లు దెలియక యంధకారబంధురంబులై దుష్ప్రవేశ్యంబులగు పొదరిండ్లును పొదరిండ్లఁజుట్టుకొని యందంబుగా మిగుల సన్నంబులగు పోగులతో సహజవిద్యానైపుణ్యంబున గూండ్లల్లు సాలెపురుగులును సాలెపురుగులంబట్టంగమకించుచు పాదంబులనెగదిగనిడుచు నిక్కిచూచుతొండలును తొండలుబెదర నలఘుజవంబులం బారుకుందేళ్లును కుందేళ్లను వెంబడించుచు పరువిడివచ్చు వేపిజాగిలంబులు వేపిజాగిలంబుల జాడలరయుచు నురులు వలలు చిక్కంబులు భుజంబులందగిలించుకొని మిట్టిమిట్టిచూచుచువచ్చు వేటకాండ్రును వేటకాండ్రవలలందగిలి కాళ్లాడకగొట్టుకొను మృగశాబంబులును శాబంబులవిడనాడనోపక నంతంత దూరంబున బెదరి బెదరి చూచుచు మేనులుముడుచుచు మెల్లనరచుపాడి లేడి

కొదమలును లేడికొదమలంబట్ట నుంకించుచు నేలంబాదంబులాని మెల్లమెల్ల బ్రాకుచువచ్చు సివంగులును సివంగిపిండునారయుచు గికురించిదుమికి మెడల మీదంబడు రేచులును రేచులనెత్తుల వ్రాలి నెత్తురులుపీల్చు పెద్దపులుగులును పులుగుల తోకలంబట్టి రక్తపానంబుసేయు జోరీగలును జోరీగల రెక్కలసందునవిల్చి గిలిగింతకొలిపి విసుకంజేయు చిట్టీగతండంబులును గలిగి నానావిధ జంతుజాలంబులకును వృక్షసముదాయంబులకును ధాతుపాషాణలోహాది శిలామయదృశ్యంబులకును నిలయంబైన యీవనంబు దేవతాఋషి సంచారయోగ్యంబై చెన్నలరుచున్నయది. ఆయావిశేషంబులు గనుము రాజకుమారా!

సిద్ధా—ఆహా! యేమి ప్రపంచమర్యాదలు మనమేమిచేయఁగలము. సర్వజంతువులు భగవన్నిర్మితములైయున్నవి. కాని, వానివాని స్వభావవిధులిట్లుగానున్నను దయలేక మనుజులు వీనిని హింసించుట మిగుల శోచనీయముగదా.

సీ॥ ఈగకేభయమని యెన్నంగరాదునూ కప్పనోటనుబడి ముప్పుజెందు
కప్పకేభయమని చెప్పంగరాదునూ యెలుకనోటనుబడి పొలియుసుమ్ము
యెలుకకేభయమని తలపంగరాదునూ పామునోటనుబడి ప్రాణమెడలు
పామునకేపాటి భయమనియనరాదు నెమలినోటనుబడి నీల్గుజూమ్మ॥
గీ॥ నెమలికేభయమనుచు గణింపరాదు
చెంచువిలుకానిచేతిలో చేటుమూడు
చెంచునకుభయమేమని యెంచరాదు
క్రొత్తవాగులనీటితో గోడుగుడుచు॥

ఏమీ! యిచ్చట ముత్యములు విశేషముగా రాలియున్నవి.

ఛన్న — సీ॥ ఖరతరహరినఖ క్రకచవిచ్ఛిన్న సామజ కుంభజంబులీమౌక్తికములు.

సర్వా—ఆహా! సింహములు పగలగొట్టగా పగిలిన యేనుగుకుంభములలోనుండి రాలినవాయివి. యేమి ప్రపంచవైచిత్రి. వధయే ప్రధానమైనట్లున్నదే. సరే కాని, నిడుదలై మెడతలారి రక్తమాంసంబు వెండ తెగిపడి తలలనంటి పొదలలోనిండియున్న యిన్ని శృంగంబులెచ్చటివి.

ఛన్న — సీ॥ దారుణశార్దూల దంష్ట్రావిఖండిత మృగశిరోగతములీశృంగతతులు.

ఆహా! బెబ్బులులు కోరలతో కొఱుకగా తెగిన లేళ్లతలలయొక్క కొమ్ములా యివి. ఎన్ని నిరపరాధములగు సారంగములు వధింపబడినవో, భువననాటకమిట్లుగానున్నదిగదా. అదిసరే, యిదేమిటి, యీప్రక్క జూచితివా కస్తూ

రిత్రిన్ని యలు గానవచ్చుచున్న వే.

ధన్న — సీ॥ భిల్లులేనవబాణ భిన్న జంతువిశేష సంజాతమృగనాభిసంచయములు.

సిద్ధా—ఆహా! చెంచువాండ్రు కొట్టినకస్తూరిమృగములనుండి వెడలినదా యీకస్తూరి యేమిచిత్రము. జగంబున జంతువులు మానవులకెంత యుపకారులుగానున్న యవి. చూచితివా ధన్నా! ఉపకారుల కపకారములే సేయుట మనుజులకు స్వభావధర్మముకాదని నేనుతలంచెదను. అట్లు అపకారము చేయుచుండును బుద్ధిస్వార్థపరాణత్వముపహించి తమయాశం గ్రమక్రమంగ బెంచుకొని మాయా మోహాపరవశులై దుష్టకిరాతాదులు తెచ్చిపెట్టుకొనినదియే సందేహము లేదు సుమా. అదియేమి ఆవైపుచూడుము గట్టములు దుఃఖములతోఁగూడిన సకిలింపులు సేయుచున్న వి.

ధన్న — సీ॥ ఆరణ్యకులులా యఘోరశ్వంగావిద్ధ పోటక శ్రేణి కాఘోషణములుః

సిద్ధా— మెట్టున జగమంతయు దుఃఖమయమే. ఇవి కారుదున్నలకు భయపడిన గుఱ్ఱముల దుఃఖారావములా. అవుగాని ఈదాదాపుల చిటచిట పెటపెట హాళ హాళ పెళపెళ ధ్వనులు వినవచ్చుచున్న వేమి.

గీ॥ చటులపర్వతపన్న గజాలవక్త్ర
సంప్రవిష్టవివిధ జంతుచయముపొట్ట
దట్టియురుగక యవిపెద్దచెట్టుమట్టి
పట్టుకొని పెట్టుపెళపెళార్భటులుసుమ్ము॥

ఏమాయిది. కొండపాములు పెద్దజంతువులను మ్రింగి అవి యరుగుటకు చెట్లను జుట్టుకొనునప్పుడు పుట్టిన ధ్వనులా యివి. అయ్యో యెంతబాధ.

పాట. వరాళి.

ఎంతబాధా - యెంతబాధా
జంతుతతికి - జగమునందు॥ ఎం॥

చీమలెన్ని, జెఱ్ఱులెన్ని, దోమలెన్ని, తొండలెన్ని,
పాములెన్ని, పందులెన్ని, పాడుజేయు పాడైపోవ॥ ఎం॥

క్రూరులైన వేటకాండ్రు - కొట్టిన జీవులనా
హారమునకనినరు లానందమునొందుదురు॥ ఎం॥

జాలిలేక రాతిగుండె - జాలరులుచేపలను
గోలపెట్టి చంపివండి, మేలనిభుజియింతురయ్యో॥ ఎం॥

ఎద్దులను పెయ్యలను - యెనుములను దున్నలను
గద్దరితనానజంపి, ముద్దగావండించి తిందు॥ ఎం॥
భూమిలోన బుట్టిపెరిగి - ఆముకవిసి ఆశబెంచి
యేమిసుఖము ననుభవించు, నెడ్డెమనుజుఁడు హింసజేసి॥ ఎం॥

(ఒక యతిప్రవేశము).

ఛన్నా! యెవ్వరోవచ్చుచున్నారు చూడు.

ఛన్న—యతివలె నున్నాఁడు రాజకుమారా!

సిద్ధా—అవును (యతింజూచి) ఎవ్వరయ్యామీరు స్వామీ.

యతి—నేను విరక్తుఁడనైన యతిని. సంసారత్యాగముచేసి తపంబున ముక్తిఁబడయుదునని యీహిమాలయ ప్రాంతారణ్యము ధ్యానంబునకు యోగ్యంబనితలంచి జనసంచారములేని యీపట్టున నిలచియున్నాఁడను.

పాట. ధన్యాసి.

యతిని నేను రాజకుమారా॥ యతి॥
వితతసంసార పతితుఁడగాన॥ యతి॥
తలనుబోడిసేసి, బిరాన తల్లిదండ్రిబాసి
కలితమోక్షమార్గము చింతించు॥ యతి॥
కావిగడ్డగట్టి బుజాన, గంతబొంతబెట్టి
ఏవేళనేని బ్రహ్మైవాహమస్మియను॥ యతి॥

సిద్ధా—స్వామీ! మీతలంపుమంచిదేకాని కావిగడ్డలును గంతబొంతలును బోడితలయు మోక్షమిచ్చునని మీరెట్లుతలంచితిరి.

యతి—వీనివలన మోక్షార్థియను గుఱుతుగనపడుటతక్క యితరఫలంబుకానరాదు. కాని మోక్షప్రతిబంధకంబు మాత్రము కాదని మహామహులు చెప్పుదురు.

సిద్ధా—మీకాహారమెట్లుగా సిద్ధించును.

యతి—ఆహా! యీయరణ్యములో ఆకులెన్నికలవు. పూవులెన్నికలవు. కాయలెన్నికలవు. ఫలములెన్నికలవు. స్వచ్ఛమగుజలంబులతో నిండిన నీకొలఁకులెన్నికలవు. కర్మవశంబున పురగ్రామవాస ప్రాప్తియగునేని భిక్షాపాత్రమే గతి. శయనంబునకంటివా నీలశిలామయవేదికలెన్ని, గుహలెన్ని కలవు. అదిగో మెత్తని చెత్త చూడుము.

సిద్ధా—శయ్యకా స్వామీ.

యతి—శరీరోప్యాప ధానంబుల కంతకంటె నేమికావలయును. ఇదిగో సొరకాయబుఱ్ఱ.
ఇదిగో నారికేళ భిక్షాపాత్రము. ఇదో త్రోలు. ఇంక నేమికావలయునయ్యా.

సిద్ధా—మీకు వివాహమైనదా, తలిదండ్రులున్నారా స్వామీ. వారంగీకరించిరా.
(మెల్లగా) ఎట్లు రాగల్గితిరి.

పాట. ధన్యాసి.

యతి— తలిదండ్రులనెడ బాసితి తరుణోపాయమె చూచితి
దొంగనైతి దొడ్డిజేరితి గోడదూకితి త్రోవఁబట్టితి॥ తలి॥
పెద్దలందరు పెళ్లిపెళ్లనగానే, వద్దంటి మెడకు
మొద్దంటి వీపు గుద్దంటి సుఖము వద్దంటి॥ తలి॥
కల్లకాపురము ఒల్లనంటి, కావిపుట్టమే కట్టుకొంటి
ఇల్లేలా పెళ్లేలా పిల్లలేలా జెల్లలేలా॥ తలి॥

క॥ పెండ్లాము కాలిసంకిలి
పెండ్లామే మెడనుగట్టు పెనుబొండయగుఁజా
పెండ్లాము పెద్దదెయ్యము
పెండ్లామనుమాట శ్రవణపీడాశరమా॥

గీ॥ అల్లుడైన నితరు నాశ్రయింపకపోడు
అధికుడైన నగలకాస హెచ్చు
పాటియైన కాలిసంకిలి గానుండు
ఆలుగాదు నల్లతేలుసుమ్ము॥

సర్వా—స్వామీ నమస్కరించుచున్నాను.

యతి—నిర్వాణ్. నిర్వాణ్.

సర్వా—సెలవిండు స్వామీ గృహంబుజేరెదము.
ఛన్నా! పోదమా.

ఛన్న—చిత్తము.

(అందఱు నిష్క్రమణము).

చతుర్థాంకము.

ప్రథమరంగము—కేళికామందిరము.

(ఎత్తైనహంసతూలికా తల్పముమీద నిద్రించుచున్న సిద్ధార్థుడు. ప్రక్కను సగము వేచియున్న యశోధర. వాకిట శయనించి నిద్రించు కాంతిమతి. కమల ప్రవేశము).

యశో—(జాలి నిద్రపోకు దీనధ్వని).
ప్రాణనాధా ప్రాణనాధా ప్రాణనాధా లేవరూ. లేవరూ. ఇదిగో లేవరూ. అయ్యో నాజీవితేశ్వరుడు సుఖనిద్రలోనున్నాడే. నేనెట్లులేపుదును. లేప కున్న నాదుఃఖంబునిలుచునట్లులేదే (ఏడ్చుచు) నామనోహరా! నామదన మోహనాకారా. రాజకుమారా నిన్ను సుఖనిద్రనుండి లేపవలసివచ్చినందుకుం గూడ దుఃఖమువచ్చుచున్నదే (వెక్కి వెక్కి) ఎంతసేపు నేనిట్లుబాగి లెద. లేవరూ లేవరూ.

సిద్ధా—(దిగ్గునలేచి) ఏమిప్రాణేశ్వరీయిది. ఇట్లు వెక్కి వెక్కి యేడ్చెదవేమి. జడిసి కొంటివా నాప్రక్కనే పండియున్న నీకింతదుఃఖమేల ఉరుకో (సందిటజే ర్చుకుని ఉరడించుచు) ఏలదుఃఖించెదవు, కారణముచెప్పరాదా. నేనుంటిగదా నీభయము నిప్పుడే తీర్చెదగదా.

సీ॥ కలువరేకులవంటి కన్నులువాఁడగా కలికి యీకన్నీళ్లుగారనేల
కోయలధ్వనివంటి గొంతుబొంగురుపోవ నతివ నీవీరీతినడలనేల
చిగురుటాకులవంటి చేతులుకసుగంద వెసమాటి మాటికిఁబిసుకనేల
నెలకూనవంటి నీనెన్నొసల్పసదూల నూర్చుచుజేతులుజేర్చనేల॥
గీ॥ తలనుజుట్టినపూవుల తావిఁబట్టి
తుమ్మెదో వేణిమొయిలని నెమ్మియొక్క
సొగసుమోవినిపండని శుకమొకటచె
గాకమతిరేమిదుఃఖైక కారణంబు॥

యశో—కాదునాధా, కాదునాధా!

సిద్ధా—ముగ్ధా! అట్లుగాదేని మరియేమిబాధకలిగినద్ది చెప్పరాదా? నన్నుఁగూడ దుఃఖపెట్టుట ధర్మమా!

యశో—(మిక్కిలి దుఃఖముతో) నాథా నాకొక పాడుకలవచ్చినది.

సిద్ధా—ఏమికలఅది. అంతమాత్రముచే నింతదుఃఖింపవలయునా, ముగ్ధవుగాక.

పాట. శ్రీరంజని.

కలగంటినీ, చెప్పలేనునే, కడుచెడ్డది కడుచెడ్డది॥ స్వామీ కొన్ని నెలలనుండి నాకేమో దేహములో నొకతీరుగానున్నయది. అప్పుడప్పుడు పైత్యాధిక్యము చే జ్వరము తగులుచు తలనొచ్చినట్లుండి ఆకలి త్రిన్నగాకాక నిదుర తప్పు వడై యుండున్నది. అయినను నానవమన్మథాకారా ప్రాణేశ్వరా! నీయందుగల ప్రేమాతిశయముచే నినుంబాయలేక అయల్పనిద్రతోనె ఆయాసమె ఱుంగక సంతోషముతో నేకశయ్యనే పండుకొనుచుంటి.

సిద్ధా—ఓహో యింతమాత్రమునకేనా యీనెగులు. వెఱ్ఱిదానవు. ముగ్ధవునీ వెఱుంగ వైతివి. ప్రౌఢస్త్రీలనడుగలేదా!

యశో—(సిగ్గుతోను దుఃఖముతోను సత్తువ) (మెల్లగా) గర్భచిహ్నములనిరి.

సిద్ధా—సరే తెలసెగా. ఇంక నేలదుఃఖించెదవు. సంతోషమేకదా.

యశో—(నెనిమిటింగట్టిగాం బట్టుకొని ప్రక్కంగాంగౌంగలించి) కాదు ప్రాణనాథా కాదు.

సిద్ధా—ఏమిటి మరిచెప్పరాదా!

పాట

మొదటిభాగమూ ముందుఁజెప్పెద
వెదకకొమ్మలవెల్ల యెద్దునంటీ॥ కల॥
వెల్లయెద్దుదా వీధిలోఁదిరుగా
కల్లగాదెవాడు కట్టుకేరై॥ కల॥
పట్టియెద్దును కట్టలేకున్న
నట్టెపోవుభాగ్య మని నింగిపల్కె॥ కల॥
అట్టెనేనుబోయి పట్టితిగదే
ఆమెనేమి నాథ నాగకదాటెగా॥ కల॥

(ఊరకుండును)

సిద్ధా—సరే యిది మొదటి భాగమంటివి, యిందులోనేమి చెరుపునులేదే. రెండవ దేమిటి చెప్పుము.

యశో—చెప్పలేను ప్రాణనాథా!

పాట

పురముులోన నల్వురు దేవతల్ తరలివచ్చిరి ధ్వజమునిల్పిరి॥ కల॥

(ఊరకున్నది).

సిద్ధా—ఇందులో మాత్రమేమున్నది.

పాట

ధ్వజదుకూలము వ్యాప్తమైనది, విజయాంకుర వితతిదోచెనా॥ కల॥

సిద్ధా—జేష్ ఇంక నేమి. వృషభము పారిపోయినను విజయము చేజిక్కినదే దీనికేల దుఃఖించెదవు చక్కనిచుక్కా!

యశో—ఇంతియకాదు వినుండుచెప్పెద జీవితేశ్వరా.

సిద్ధా—ఏమిటివినునది. ముద్దరాలవుగదా. అది యింతకంటె జయప్రదంబుగానుండునని చెప్పంబోయెదవా.

యశో—అట్లుకాదు హృదయేశ్వరా, నేను వచింపలేను. వచింపలేను. నోరురాదు.

పాట. కనడా.

నుడువ, లేను, నోరు - రాదూ

కడపటి, పాడుస్వప్నమూ - తడబడువాల్క దైవమా దైవమా॥

నాధా! యేమిచెప్పను అయ్యో, అయ్యో (వెక్కుచునుండి)

కాలముచేరువకువచ్చినది. కాలముచేరువకువచ్చినది అనుమాటలు వింటిని. నా ప్రాణనాధా! యేమిచేయుదు.

అంతట నేలేచి నీప్రక్కంజూచితి ప్రియవల్లభా ఆదేమో నీవుగానరావైతివి నీనిలువుటంగియు, నీతలక్రింది దిండునుమాత్రముగానవచ్చినవి. వినునాయకా.

పాట. ముఖారి.

మును పు నీవు నాకిచ్చిన, ఘనశోభా కలితమాల

పెనుబాముగా నాకుదోచె, దైవమా దైవమా॥

ముదువై-ట్టి నాచేతుల, మురుగులు జారిపోయెను

పసుపుగూలె పరబాగూలె, దైవమా దైవమా॥

అంతట మునుపటి యాభోతురంకెవినవచ్చినది కాలముచేరువకువచ్చెనను ఆకాశవాక్యము తిరుగావినవచ్చినది. ఇంతకీమకల నేనుగాంచి యెట్లుతాళుదు, మనయింటిపురిలో నేమియపాయము మూడునోగదా. అయ్యయ్యో. ఏమిగతి?

సీ॥ ఎల్లరాజ్యంబులు నేలుటనాకేల నీరేడుదీవులు నీవకావె
అన్న పానాది సౌఖ్యంబులేమిటికి నాజీవితంబెల్లను నీవకావె
ఆలయారామ విహారంబులేలనా నిత్యవినోదంబు నీవకావె
స్నానపూజావ్రత దానంబులేలనా యిహపరసౌఖ్యంబు లీవకావె॥
గీ॥ నమ్మినీచెట్టఁబట్టిన నాటనుండి
పూర్వభవములనెన్నింటి బోసఁగియున్న
స్నేహబంధంబు రెండైన దేహములకు
సంచితాద్వైతసుఖమబ్బె నాత్మనాకు॥

పాట. తోడి.

చిన్ననాఁడెనీ - చెట్టబట్టితి, వన్నె వాసిగల వారిల్లుబట్టితి
మిన్నయైయుందరి - మించిజీవించితి॥ చిన్న॥
పాడుస్వప్నము - నేడుబాపతించె, వీఁడకమనకేమి కీడువామూఁడునో॥

సిద్ధా—(యశోధర కన్నీరుదుడుచుచు) నాబంగారుబొమ్మా, నాముద్దులగుమ్మా నాయలయగొమ్మా నీవేల యిట్లుచింతించెదవు.

పాట. హనుమత్తోడి.

ఎందుకే, దుఃఖము - తొందరపడి మదిగుందించుటకె కాని॥ ఎం॥
ఈకలలో కీడేమున్నదే - నీకొకచక్రవర్తిని నిసువుగలుఁగుగాని॥ ఎం॥

ప్రాణేశ్వరీ నీయందు నాకుగల స్నేహము నిత్యమనినమ్ముము. అది భూతభవిష్యద్వర్తమానములయందు సర్వదా నాయాత్మనంటియుండునదియే. నేను పరోపకార పారీణుఁడనై జనులదుఃఖములను సహింపఁజాలని దయామయుడనై నామాటలయందు జనులకభిరుచి కలుగఁజేయువాఁడనై జ్ఞానసంపాదనముచేయఁగలవాఁడనైతినేని, యెంతజ్ఞానధనమార్జించెదనో అంతవట్టు ఓకుమారజననీ నాకుంగలదానిలో నీకును భాగముగలదని నమ్ముము నాయంతరంగంబున నిన్నెన్నడును విడువను. ఒకవేళ శరీరంబులకు వియోగంబుగలుగునను కొ.

సీ॥ పట్టణంబులనున్నఁ బల్లెలలోనున్న వెలఁదిరోనిన్నాత్మ విడువజూమ్మ
సభలలోనున్న నాశ్రమములలోనున్న పడతిరోనిన్నాత్మఁబాయఁజూమ్మ
పర్వతంబులనున్న బాధోధలోనున్న చేడెరోనిన్నాత్మ వీఁడజూమ్మ
వాగులదరినున్న వనములలోనున్న సుదతిలోనిన్నాత్మ వదలఁజూమ్మ

గీ॥ నాదుముద్దులమూటవు నాసుధార
సంపుటూటవు నావిలాసములపేట
వాలకింపుము నామాట యతివనాదు
చెక్కిలిని ముద్దుపెట్టుమీయొక్కసారి॥

యశో—(సిద్ధార్థుని ముద్దుపెట్టుకొని నిదురించును).

సిద్ధా—ఇదేకడసారిముద్దు (దుఃఖించుచు మెల్లగాతనచేతిలో యశోధరనుబండుకొ నిచ్చి తలగడచాటుపెట్టును).

యశో—(కలవరింపులు) ప్రాణనాయకా, ఎందుబోయెదు (కొంచెమాగి) అయ్యో! అయ్యో! మంచము తిరుగుచున్నదే. కాంత్రిమతీ (కొంచెము ఆగి) ఎద్దు తప్పించుకొని పోయినదే కమలా (కొంచెము ఆగి) కంకణమూడిపోయినదే కాంతిమతీ (కొంచెమాగి) ఆజండామీది అక్షరములుచూడు కమలా.

తెరలో—కాలము సమీపించినది. కాలము సమీపించినది. తడవు సేయరాదు.

సిద్ధా—(పైనజూచి మెల్లగాలేచి. ఓ యేమియిది చంద్రుడు కర్కాటస్థుడై యున్నాడే.

తెరలో— ఉ॥ రాజులరాజవై జగము రాజిలఁజేయుము జ్ఞానవృద్ధిమై
తేజరిలంగఁజేయుము సుధీవరసంస్తుతియేటికిఁబరి
వ్రాజకమౌళివై గృహము బాయుము సత్యదయామయుండవై
యోజఁబరోపకార మతినుండుము చెందుముసత్కృతంబులన్॥

లెమ్ము లెమ్ము. ఇదేసమయము.

సిద్ధా—(చెవియిచ్చివిని, పాన్పుడిగ్గి యశోధరమోముపంక దృష్టియిడి. కన్నీరు పెట్టుకొనుచు వాతెరముద్దుపెట్టుకొని).

పాట. శ్రీరాగము.

సెలవీవే వాతెరా - సెలవీవే వాతెరా
ఇలువెడలి వనములకేగెద॥ సెల॥
పలుసారులు మిక్కిలి వలపెక్కిన
పలుసారులునిను బాధించితి॥ సెల॥
దొండపండునీ తోసరియనుచును
పండితులాడుటబద్ధమే॥ సెల॥

ఓ నాప్రియురాలి కెంమోహ్మీ, అమృతరసములూరుభాషీ నాకుసెలవిమ్మ (యేడ్చుచు) నామనంబున నహింసపరమధర్మంబని యెఱింగియు ఎల్లధర్మంబులందును దయ యనునది పరమధర్మంబని యెఱిగియు నిన్ను విడిచిపోవుచున్నాను. స్త్రీమండలీ మదనమోహ పరవశుండనై నిన్ను మాటిమాటికి నిశితదాత్రింబులవంటి నానఖంబులచే మాటిమాటికి బాధపెట్టితిగదా క్షమింపుము.

పాట. కనడా.

నీలవేణీ ఆసతీవే - నీకునాకు ఋణముదీరె॥ నీల॥
మఱతునే యెన్నటికైన - మానినీ నీతోడిచెలిమి॥ నీల॥
ఈజన్మములోననిక - నెన్నడుముద్దిడబోను॥ నీల॥
ఘనపుమనము కలసియున్న - ముచ్చటలు నేడుబోయె॥ నీల॥

ఈగడియతో ఋణముచెల్లినది, ప్రాణసఖీ. ప్రాణసఖీ. (ముందుకునడిచి మఱలివచ్చి వెక్కివెక్కియేడ్చుచు మంచము చుట్టును మువ్మాఱుదిరిగి).

గీ॥ అంగనానిన్నుఁబాసినే నడవులకును
బోవుచున్నాఁడ నీదొంగప్రొద్దునందు
నిర్దయుఁడనైతి జ్ఞానంబునేగడించి
దయజగంబున వెలయింపఁదలచుకతన॥

గీ॥ జలమువెలికిఁదోడి జలముఁబూరింపంగ
జనుడునూయిద్రవ్వి జనులదప్పి
దీర్పఁదలచినట్లు లోర్చితినీయందు
నిర్దయుండనగుచు నిర్గమింప॥

(ముందుకునడచి మరలివచ్చి)

సీ॥ సెలవిచ్చిపంపుఁడీ జిలిబిలిపలుకుల చెలియపెంచిన ముద్దుచిలుకలార
సెలవిచ్చిపంపుఁడీ చిన్నారినడలప్రియాలుపెంచిన రాజహంసలార
సెలవిచ్చిపంపుఁడీ చెలువంపుఁగీల్జడ పొలఁతిపెంచిన కుంచెపులుఁగులార
సెలవిచ్చిపంపుఁడీ కులుకువాల్చూపుల చానపెంచిన లేడికూనలార

గీ॥ సెలవునాకిచ్చిపంపుఁడీ మొలకనవ్వు
బోటిపెంచిన మల్లెపూఁబోదులార
కొమ్మపైనున్న, నాప్రేమగుంటపెట్టి
గంటవాయించి పోయెదఁగానలకును॥

(తనమొగముచే యశోధరపాదములను స్పృశించి)

సిద్ధార్థ నిష్క్రమణము.

(తెరవూయఁబడును)

ద్వితీయరంగము—అశ్వశాలాబహిఃప్రదేశము.

(సిద్ధార్థుఁడును, ఛన్నుఁడును ప్రవేశము).

సిద్ధా—ఇదిగో ఛన్నుఁడు నిద్రించుచున్నాఁడు. ఛన్నా! (లేపి) కంటకము నాయితము సేయుము.

ఛన్న—రాజకుమారా! ఎన్నఁడును లేనివింత యేమియిది. ఈఅర్ధరాత్రియందు గుఱ్ఱముగట్టుమని యాజ్ఞాపించుచున్నారు. చిత్రముగానున్నది.

సిద్ధా—నేను సంసారత్యాగముచేసినాఁడను నేటనుండి సిద్ధుఁడనై నానాదేశపర్వతారణ్యంబులం బ్రవర్తించునట్టి గట్టియిచ్ఛపొడమినది. కావున మారుమాటాడక తుదిలేనిప్రశ్నంబులచే ప్రొద్దుపుచ్చక గుఱ్ఱము నాయితముచేసి నీవును నా వెంటరమ్ము వేగిరమపోవలయు

ఛన్న—ఏమి రాజకుమారా! నీయానతి నుల్లంఘించుటకు నాకు రాజాజ్ఞలేదు సత్యమే అయినను నీఐశ్వర్యమును నీయఖండరాజ్యపదవియు నీపిన్నవయస్సును నీచక్కఁదనమును నీభోగంబును నీభాగ్యంబును నీగుణగణాఢ్యతయుఁజూచి నీపూనినయత్నంబు సరిగాదని నామనంబునకుం దోచుచున్నయది గావున నాకొడవకొంచెము వీనులంజొన్పందగునని ప్రార్థించుచున్నాఁడను.

పాట. ముఖారి.

ఇదిమంచిదేనా ఏమిసిద్ధార్థా - సదనమువిడనాడి సన్యాసివగుట॥ ఇది॥
చక్కనిసతిని సద్గుణవతిని - పొక్కించివిడనాడి బోడివైచనుట॥ ఇది॥
నినుగన్నయయ్యా ఘనుడుగదయ్యా - నెనరేది విడనాడి వనముఁజేరుట॥ ఇది॥
నీసవతితల్లి నెనరులవల్లి - మోసానవిడనాడి మోక్షార్థివగుట॥ ఇది॥
ఈమంత్రివరుల ఈవేదవిదుల - ఇందఱివిడనాడి యెందేనిజనుట॥ ఇది॥
ఈదాసజనము ఈదాసీజనము - ఏలకవిడనాడి త్రోలుగప్పుట॥ ఇది॥
ఈహావేలీలు ఈబంగళాలు - ఎక్కకవిడనాడి యెక్కడవైచనుట॥ ఇది॥

సిద్ధా—ఓరీ ఛన్నా! ప్రజ్ఞానార్థినైపోవునాకు ఈప్రపంచప్రవృత్తిప్రజ్ఞకా అజ్ఞానుల కట్లుగానేతోచును జ్ఞానదయాసత్యశౌచంబులకంటె గృహారామక్షేత్రాదులు యోగ్యతరములని యెవ్వండువాదించఁగలఁడు, ఛీ యివియన్నియు నాకరుచింపవు నిరంతర దుఃఖహేతువులగు వీనినన్నింటిని నాకేలచెప్పెదవు త్వరగా నశ్వము నాయితముచేయుము.

ఉ॥ ఎవ్వఁడు జ్ఞానవంతుఁ డతఁడేసుఖి యెవ్వఁడు సత్యవంతుఁడై
యివ్వసుధం జరించు నతఁడే ఘనుఁ డెవ్వఁడు దాదయామయుం
డవ్విమలాత్ముఁడే యశమునందును శౌచపరుండు లోకమం
దెవ్వఁడు హింసకుం దొలఁగి యేగునతండె ముముక్షువెన్నఁగన్॥

పరోపకారశూన్యుండనై హింసకు వెనుకఁదీయక క్రూరదండనంబులను వెట్టనై యపరిశుద్ధమనస్కుఁడనై కాంతావిలాసకందుకంబనై రాజ్యంబు సేయుటకంటె నిశ్చలజ్ఞానధ్యానపరాయణుండనై సర్వసమత్వంబువహించి యాశాపిశాచంబును మారణహోమంబునవేల్చి కరతలభిక్షుయు తరుతలవాసంబునుఁజేయఁబూనుటను నిందించుచున్నావుగదా! ఛన్నా! మారుమాటాడకుము.

ఛన్న—(కన్నీరుబెట్టుచు నశ్వమునలంకరించి తెచ్చిముందునిల్చును)
ఇదిగో రాజకుమారా మనకంటకాశ్వము.

సిద్ధా—(గుఱ్ఱమునుజూచి)

పాట. పీలు.

వగచెద జవనఘోటకమా కంటకమా వాసవునుచ్చైశ్శ్రవము నీకుసమమా॥ వగ॥
ప్రకటవైఖరినీ సకిలించెదేమీ అకటా నేమరలిరా ననినమ్మిచాలా॥ వగ॥
శుభలక్షణములా శోభిల్లునీవు ప్రభహెచ్చవేవేగ పరువిడిచనుమా॥ వగ॥

(ఇద్దఱు గుఱ్ఱములతో నిష్క్రమణము)

తృతీయరంగము.—హిమాలయప్రాంతారణ్యము.

(గుఱ్ఱమునుదువ్వుచు సిద్ధార్థుడు ప్రక్కను ఛన్నుఁడు ప్రవేశము)

సిద్ధా—సాప్రియమగు జవనాశ్వమా నీవెంతయాయాసమునుపొందితివి యెంతదూర

మునుపటివలె కాని నేను నిన్ను మరువను నాపూర్వికమనుజ మాతృలకు మేలు చేయుటకేకాదు సకలజంతువుల రక్షయామయ్యెనుసుమా నిన్ను నేనిదేవిడచు ట. ఇఁకనిన్ను నేనెక్కడఁబోవుదునిదేనసుమా (కన్నీళ్లు పెట్టుకొంచు) ఛన్నా! యిటువినుమా.

సీ॥ పెక్కేండ్లుచెరలోనఁ జిక్కిసుఖ్రిక్కనివాఁడు పేరాసతోనిల్లువీడినట్లు
ఘోరదీర్ఘవ్యాధిగ్రందిలేచినవాఁడు కడఁగివీథులవెంటనడచినట్లు
కామినీగ్రహముచేఁ గడునిద్వృజడిబద్ధకాయుఁడై జనులలోఁగలసినట్లు
సంసారానఁబడి యీదిచాప్రకష్టించుక చక్కనిరేవున కెక్కినట్లు
గీ॥ క్షామపీడితమైన దేశమువిడచుచు
వాఁడునతనాలదీవికి వచ్చినట్లు
వికృతసంసారబాధనువిడిచి నేను
సుకృతమయమగు మార్గంబుసొచ్చినాఁడ॥

ఛన్నా! యీరత్నాలమకుటము ఈబంగారుకడియములు ఈముత్యాలహారములు బనారస్ అంగీలు అన్నియును నాకు మిగులబాధకములుగానున్నవిగదా. వీనిని నేనుమోయలేకయున్నానోయీ యివియన్నియును నీచేతికిచ్చెదను గొనిపొమ్ము. (అవియన్నియు తీసినల్లరాతిమీఁదనుంచును)

పాట. ఖమాచ్.

ఛన్న — ఇవియేలా నేఁడిటునా కివియేలా కరవడచిన నే కదలఁగజాలా॥ ఇవి॥
పురమునకు నేనిపు డరుగఁగజాలా భూవరునకిది జెప్పఁగలనా॥ ఇవి॥
చెలమునా నీవిటు సన్యసించుటా కలలోనైనా కాననైతి॥ ఇవి॥

రాజకుమారా నిన్ను నేవిడచిపోలేను. ఇట్లుగానీవు పలుకుదువని కలనైన నెఱుఁగనైతిగదా. అంతదయాపరుఁడైన మహా యిటువంటిపలుకులువింటినిగదా! హాదైవమా.

బుద్ధ—నాకు రాజశబ్దము తగదు నీవిక నన్నట్టుపిలువకుము. నామాటవిని యీయా భరణాదులను కంటకాశ్వమునుగొని మీపురమునకుఁబొమ్ము.

ఛన్న—మాపురమని సెలవిచ్చుచున్నారేమి యింతగానున్నది.

బుద్ధ—నాకిఁక నాపురమేలేదుగాన నట్లంటిని.

ఛన్న—అట్లైన కపిలవస్తుపురమును ఇఁక దేవరవారుమాడనే చూడరా!

బుద్ధ — చూడక యేమి రాకపోదుమా?

ఛన్న — రాజకుమారా! మీతండ్రి నీవెక్కడనున్నాడవని యడిగిన నేమిచెప్పుదు.

బుద్ధ — సీ॥ అరివర్గము జయింప నాత్మలోదలపోసి యడవిదారులఁబట్టి యరిగెననుము
దుష్టమానవకోటి ధూర్తవర్తనమాన్ప దేశదేశంబులఁదిరుగుననుము
జ్ఞానదయావృద్ధిగల్గించుకోఁగోరి భూమిసంచారంబుపూనెననుము
జంతుహింసనుమాన్ప సమకట్టియిల్లిల్లు శోధింపఁబల్లెలఁజూచుననుము
గీ॥ మంచివిద్యను దానభ్యసించుననుము
చెడుపనులుకలలోనైనఁ జేయఁడనుము
లోపమేమతనిదెయెల్లలోకమనుము
మఱలమీపురికరుదెంచు మానఁడనుము॥

(తెరలో)

ఓహోధర్మజ్ఞా ఓహోసుగతా ఓధర్మరాజా మాయాదేవీతనూజా. అదిగో నీపార్శ్వంబుననున్న శ్వేతశిలపై నీకనుగుణమగు కావివస్త్రంబులును దండంబును కమండలువు సిద్ధముగానున్నవి త్వరగాగైకొనుము బుద్ధుండవై లోకంబున జ్ఞానబీజంబునాటుము అప్రతిహతమైన నీవాక్కు సర్వజనశ్లాఘనీయమగుగాక.

బుద్ధ — (ప్రక్కగాబోయి బట్టలుధరించును దండకమండలు భిక్షాపాత్రలుగ్రహించును)

ఛన్న — (కంటకమును దోలుకొని యాభరణసహితుండైపోవును. తెరదింపఁబడును)

(నిష్క్రమణము)

చతుర్థరంగము — పర్వతప్రదేశము.

(బుద్ధుడు యతివేషముతో పద్మాసనస్థుండై యోగధ్యానపరుండై
ఆసీనుండైయుండును. నిమిషమాత్రము నిశ్శబ్దము)
(శబరుఁడును, శబరియు నిప్పపూబుంగతో వత్తురు)

పాట

శబర — జసురోదరా ఝుకూ స్లొలాయ వెల్లాలు
థైమంటెపయిక్క్మనరో॥ రామియ్యా॥
థైమంటెప యిక్కమనరో॥ రామియ్యా॥

ఖోసల్లెఖన్నాది - రామన్న రాజునో
ఖరిగిత్తవొంటివాడో - రామియ్యా॥
సూమింధ్రఖన్న దో - సొతురుఘ్నుంసుమన్న
జోడుగుళ్లంటివోళ్లో - రామియ్యా॥
ఖైఖమ్మఖన్న దీ - బరతన్న రాజునోగంగి
గోవంటివాడో - రామియ్యా॥

శబరి—నేను మాత్థాను యిశాౢిధొరా.

శబరు—మాధే నేన్కుడా నీధోమాడ్ధాక.

ఇద్దరు—(చేతులు యెదురుగాపట్టుకొని)

శబరి—ఆఖూలభుంగాలా యిప్పుప్వెట్టి
ఆభుంగమీధాను యీతాకువెట్టి
ధాయితక్క - ధాయితక్క - ధాయితక్కలే॥

శబరు—ఈధాకుమీధాను టేకాకువేసి
గుడిసెలోకిపోయి గుసగుసలాడి
ధాయితక్క - ధాయితక్క - ధాయితక్కలే॥

శబరి—తాటేళ్లప్రిల్లోను కోడ్ఫిల్లనెట్టి
మంధాపుకోట్లోను గొఱ్ఱిగింజలోసి
ధాయితక్క - ధాయితక్క - ధాయితక్కలే॥

శబరు—ఏంధో అదేంధో యెద్ధాలేంధి.

శబరి—అబ్బోదెయ్యాము సూధూ సూఘు.

శబరు—(చూచి బుద్ధసమీపముచేరి)
యారయ్యాభా భో మారిసల్లేవుంకేవే సెప్పయ్యామోఖుతాక, నాపెట్టామిల్లజడు సుకుంధాది.

బుద్ధ—(లేచి) కోయదొరా. నేను యతిని బుద్ధుడను.

శబరు—భాబూవాఢ్ధనూ రాజావయ్యా. బుద్ధయ్యాదొరగారు.

బుద్ధ—(శబరుని సమీపించి)

పాట. శ్రీరాగము.

ముద్దులమ్మాడారార ముచ్చటాడరా
సద్దుజేయంబోకుమంచి సుద్ధిజెప్పెద దొరా

శబరు—సుద్దులుజెప్రుధావు భాభూచెప్ప్రాయింధామ్.

బుద్ధు—సందేహమేమీ నేనుచెప్పునవి యన్నియు సుద్దులేనోయీ.

పాట

వద్దుకోపమునీకు కద్దుమోక్షము
నిద్దమైనమనసుగల్గి నిర్దయజూపకురా ఓరా

శబరు—భాభూ దొడ్డదొరవయ్యా మామేలుమాటలు సెప్తవుండవు.

శబరి—ఓరి శప్పనియ్యవు సేప్తడాని యింకామాడ్తక యింథయి పాడుధారా.

పాట

బుద్ధు— మాయజగమునమ్మబోకురా మంచిబుద్ధిగలిగిమనర॥ మా॥
చేయకురాజంతుహింస - చెరుపు చెరుపు చెరుపు చెరుపు॥ మా॥

శబరు—ఏమయ్యాభాభూ అట్టచెప్తవు. మెఖం మెటాప్రికొతుకొక మోతేమేము బత్రికేదెట్లాభాభూ.

శబరి—భోడిమిల్లా గొట్రిమిల్లా త్రిన్కపోతేయెతాదోరా.

బుద్ధు—ఈయరణ్యములో నెన్ని ఫలములులేవు ఎన్ని కాయలులేవు ఎన్ని దుంపలులేవు యేళ్లక్రింద నివ్వరిధాన్యములేదా ఆకులులేవా సమస్తమునుకలదే.

శబరు—మరిసెప్పయేమి. సింతపిక్క్యాలు పనసపిక్క్యాలు ఇప్పపువ్వు కొమ్మరిటిపళ్లు భాభూవుంఢాయిగాని పిఱత్నే సుకొంరేగాని తిత్నేముభాభూ.

బుద్ధు—మంచిది నేనుచెప్పినబుద్ధివిని ఆరుమాసములు మాంసాహారమును వర్జించిచూడుము, నీదేహము వజ్రదేహమగును నీవుపవిత్రుడవయ్యెదవు.

శబరు—భాభూ అతాగేచేస్తాముగాని యిఖణ్నే వుంఢావా, ఇప్పుఢింతావా నీటిశేమ.

బుద్ధు—అన్నియు దినియెదగాని మాంసము. సుర. గంజాయి మాత్రముతిననురాః

శబరి—కోడిగుడ్డుసానో గువ్వగుడ్లు పనికొద్ధాయా.

బుద్ధు—ఛీఛీ! అవికూడదుతల్లీ. నీవునూ గుడ్డునుముట్టరాదుసుమా.

శబరి—మాబంధోగులు ఒప్పుకుంధారా?

బుద్ధు—మీబంధువులకందరికి నేనుచెప్పితినని చెప్పి నాసమీపమునంజేర్పుము.

శబరి, శబరు—అతాగే (నిష్క్రమింతురు)

బుద్ధు—గీ॥ కర్మవశతను శబరపుల్కసకిరాత
దేహులగుచుజనించి యీతీరుసంగతొర

మానసులగుచునుగూ్రులగుచు
జంతువులఁజంపుదురరణ్యజనపదముల॥
సాధ్యమైనంతపనిచేసి మాన్పలేక పోదునా.

(నిష్క్రమణము)

పంచమాంకము.

ప్రథమరంగము—పూలతోట.

(మిశ్ర, విష్కంభము, ఇద్దఱు వనపాలకులు ప్రవేశము)

వన—౧ ఓయీచెలికాడా విన్నావా.

వన—౨ ఏమిటి చెప్పవయ్యా.

వన—౧ మనరాజుగారి కుమారుఁడు ఈరాత్రి తన యిల్లాలిప్రక్కనుండి లేచి ఛన్నుని కంటకాశ్వమునుదీసికొని యెక్కిడికోపారిపోయినాడట. యశోధరాదేవిగారు లేచిచూచి చాలాదుఃఖపడినారటోయి.

వన—౨ అయ్యో! యెంతదుఃఖపడియుండునోకదా. సిద్ధార్థునకును యశోధరకును అంతపరస్పర ప్రేమానుబంధముకలదుగదా. ఇంతవింతపనిజరిగినదేమి! సరే కాని మనప్రభువుగారును రాణిగారును ఎచ్చటనున్నారో.

వన—౧ ఈవృత్తాంతము వారికినిదెలసి రాజకుమారుడు క్షేమముగా మరలివచ్చుటకై ఈశ్వరాలయమందు జపహోమాధిషేకాదులు జరిపించుటకై వెళ్లియున్నారట.

కమల—(వచ్చి) ఓహోవనపాలకులార.

వనపాలకులు ఇద్దఱు—(వేగముగావచ్చి) ఏమి కమలమ్మగారు సెలవు.

కమల—(పచారముతో) మీరు విననేలేదా!

ఉ॥ ముద్దులమూట సోయగపుమొల్లలతోట యశోధరమ్మదా
దద్దయు వేదనంబడి నిదాఘజలంబులమేనునానగా
బొద్దుటినుండియొక్కగతిఁ బొక్కుచునున్నది రాజపుత్రిశ్రీ
యద్దమురేయిదన్ను విడనాడి తటాలునఁబారిపోయినన్॥

వన—౧ సర్వార్థకుమారరాజుగారు లేచివెళ్లినవర్తమానము జూచాయఁగా తెలిసినది. కాని యింకను రానేలేదా.

కమల—రానేలేదు వనపాలకా. అందుచేతనే ప్రభువుగారు కుమారునిక్షేమార్థము శివపూజాభిషేకాదులు చేయించుటకు మహాదేవాలయమునకు వెళ్లియున్నారు.

వన—౧ అమ్మా! ఒక్కరే లేచివెళ్లినారా?

కమల—కంటకాశ్వముతోను ఛన్నునితోను గూడవెళ్లినారు.

వన—౧ మేమీ యుద్యానమునకు వెలపలనుండి ఒకవేళతిరిగివత్తురేమో చూచుచుండుము.

కమల—యశోధరాదేవి యీనాడు జాముప్రొద్దువేళకు ఉద్యానమునకు దయచేయుదురు పరులనెవ్వరిని లోపలికిరానీక జాగ్రత్తతోనుండుడు వనపాలకులారా!

వనపాలకులు ఇద్దఱు } చిత్తము. (ఇద్దఱు నిష్క్రమణము)

(విచారగ్రస్తయై యశోధర, కాంతిమతి, కమల ప్రవేశము)

యశో—దైవమా యెంతపనిప్రాప్తైను. ఏమి కాంతిమతీ. ఏమే కమలా నాప్రాణనాథుఁడీయర్థరాత్రమున నన్నువిడిచిపారిపోవుటకు కాళ్లెట్లాడెనోకదా యీ పూలతోటలో నెచ్చటనైనదాగి యుండలేదుగదా. చూతురు.

కాంతి—మేముచూచితిమి యెచ్చటనుకానరాలేదు. దేవీ! మేమేమిచేయుదుము.

యశో—హాప్రాణనాథా! హాధర్మరాజా! హాభగవంతుఁడా! హాదేవరా! హారాజకుమారా! హాసుకుమారశరీర. నాదుఃఖమునెవ్వరు తీర్చగలరు నిన్నువిడిచి నేనెట్లుజీవింతు నీపొత్తున గుడుచుభాగ్యమీనాడు లేకపోయెనే అన్నపానములు విసర్జించి యీయాపదలంబునంజిక్కి శల్యావశిష్టనై నానెచ్చెలులకాయాసమిచ్చుటకంటె ఉరిబోసుకొని చచ్చుటయైనను మేలు ముక్కుమూసుకొన్న మూఁడుగడియలదీప్రాణము. దీనికింతవగచిననేమిఫలంబు హా! హా! హా! దైవమా! దైవమా! చెలియలారా!

ఉ॥ హానను బాసియేగెనకటా విభుఁడన్యసతీపరాఙ్ముఖుం
డౌనని యేనెఱుంగుదుగదా యిదియట్టిదికాదు ధర్మవే
పూనిక గామెలంగెడిని ఘట్టిననాటనుగోలెశాంతిమై
జ్ఞానదయాసముద్రుఁడ యికాంతను జింతను ముంపన్యాయమా!॥

కమల—ఇది న్యాయమైనపనియని మేమెవ్వరమునుఁగలము. ఆమహానుభావుని యంతరంగవృత్తియెట్లుగానుండి నిన్నువిడుచుటకు సాహసించెనో యెవ్వరికి దెలియును. కాని నేఁడో రేపో మరలి రాకూడదా.

కాంతి—ఇంతకేమి నేనొకప్పుడటచెప్పెదను «అవశ్యమనుభోక్తవ్యమ్ । కృతంకర్మశుభాశుభమ్» అనువాక్యము నీవెఱుంగవా నేను నీకు జ్ఞాపకముచేయుటయ కాని బోధచేయుటకాదు కానిమ్ము ఎట్లుజరుగునో చూచెదము.

యశో—కాంతిమతీ! ఇంతకంటె నీసమయమునందు దుఃఖహేతువు మరియొకటి కలదా? «హసద్భిఃక్రియతేకర్మ రుదద్భిరనుభూయతే» పూర్వమున నవ్వుచు నేదోషముచేసియుంటినో. ఇప్పుడది యేడ్చుచు ననుభవించుచున్నాను.

పాట. జంఝూటి॥

మును పెంత దుష్కృతంబుజేసి యుంటినో కదే
  ఘనమైన దుఃఖసాగరమున మునిగిపోతినే॥ ము॥
కలగాంచి మేలుగాంచి యేడ్చికష్టమంటినే
  మతికాదటంచు గనులనీరు గారదుడిచెనే॥ ము॥
నీకుగీడు గాదటంచు నిద్రబుచ్చి నేదిగఁ
  బ్రాకిపాన్పునుండి లేచిపోఁపోయెనే॥ ము॥

కాంతిమతీ! యింతవచ్చునని నేనెఱిగియున్న యెడల నాప్రాణేశ్వరుని నేగోఁకపోదునా, మాయనిదుర నన్నింతజేసినది. ఇంతకేమి «బుద్ధిఃకర్మానుసారిణీ» అను వాక్యమేలతప్పును.

పాట. పీలు.

మాయనిద్రబట్టెనే నేమగనిగోలుపోతినే
  కాయమే తెలిసియున్న చేయిఁబట్టివిడుతునే అమ్మో॥ మా॥
। కన్నులట్టెమూసితి కలవరమునొందితి అయ్యో
  కదలు బెరుగనైతి వానిగనులజూడనైతి అమ్మో॥ మా॥

సీ॥ చెలికానిజూడరే చెట్లలోనికి నేగి కోడిగానడఁదాగికొనియెనేమొ
నదయాతుమ్మఁగానరే పొదలడొంకలలోన నవ్వులాటకనిదూరినడచునేమొ
ప్రాణేశుఁజూడరే ప్రాణికొమ్మలమీద మునుకుశోధింపంగ మరిగెనేమొ
గుణవంతుఁజూడరే కొలఁకులదరిఁజేరి వింతఁజూ పెదనని విడిచెనేమొ॥

గీ॥ ధైర్యవంతునిఁజూడరే దట్టమైన
చలువపందిళ్లసురవేళ్ల నలరుపాళ్ల
మల్లెమాముళ్ల సెలయేళ్ల మంచిరాళ్ల
దళ్లసెగతాఁకనితారితెక్కసేమెు॥

(తెరలో)

ధన్నుఁడువచ్చుచున్నాడు. వచ్చుచున్నాడు.

యశో — (కన్నులువిప్పి దిగ్గునమొగమెత్తి)
కాంతిమతీ! కమలా! ధన్నుఁడు వచ్చుచున్నాఁడనుమాటలు వినవచ్చినవి.
అటుబోయిచూచి నిజమాయెనేని వానినిటుదోడ్కొనిరండు.

కమల — అట్లుగానే చేయుచున్నాను (వెళ్లును)

యశో — కాంతిమతీ!

పాట. ఫరుజు.

అయ్యోయేమిచెప్పనో ధన్నుఁడు
నయ్యో గొయ్యో చూపునో॥
నెయ్యుఁడునాగుండె వ్రయ్యలెసేయునో
వెయ్యేలనాకూ విషమేగతియనునో॥
కొమ్మనాయుల్లమిదే చాలఁగకొట్టుకొనుచున్నదే
లెమ్మలెమ్మబ్రహ్మలిఖితమెట్లున్నదో
కమ్మనివార్తలఁగాచిరక్షించునో॥ అయ్యో॥

(ధన్నునిందీసుకొని కంటకాశ్వము వెంటరాఁగా కమలవచ్చును) దూరము.

యశో — కాంతిమతీ! ధన్నుఁడేమి చెప్పనోకదే ఏమిసేయుదునే నాగుండెలుకొట్టు
కొనుచున్నవికదా నేనునిలువలేను ఎట్లోతెలియదు అయ్యో. ధన్నుఁడు
సమీపించుచున్నాఁడే దైవమా యేమిచెప్పనోకదా మొగమువాలియున్నది
నడవలేక నెమ్మదిగావచ్చుచున్నాఁడే కట్టా యేడ్చుచున్నాఁడేమి ఏదోపుట్టి
మునిగినదితల్లీ నామదిచెడిపోయినది. తాళ్రిదులేదుగదా గట్టితీగనుకొనిరమ్మ
కాంతిమతీ యింకనేమియున్నది. ఏలనన్నుబట్టుకొని యూరడించెదకే
(వెక్కివెక్కియేడ్చుచు) ఏ. ఏ. ఏ. మి. మి. మి. ధ. ధ. ధ. న్నా.

ధన్ను — (తొందరగా) అమ్మా సుఖముగానున్నారు.

యశో — వ. వ. చ్చి. చ్చి. రా.

ఛన్న—కొన్నాళ్లకు తిరిగివచ్చెదనని చెప్పినారు.

యశో—ఎం, యెం. దుకి, ప్పుడురాలేదూ:

ఛన్న—జ్ఞానము సంపాదించుకొనుటకు హింసనరూపుమాపుటకు పట్టుపట్టినారు.

యశో—ఏ. యే. మి. పట్టు.

ఛన్న—(యేడ్చుచు య య్యొ య్యొ య్యొ.

యశో—ఏమిటి. త్వ. త్వ. త. రగాఁజెప్పు ఛన్నా.

ఛన్న—య. తి, తి. తి. అయినారు (దుఃఖము)

యశో—అయ్యో యతియా యతియా ఆవేషమేధరించినారా.

ఛన్న—అవును.

యశో—ఇంకనేమున్నది. దైవమా. దైవమా నాజీవధనము నాకుఁదక్కదాయెఁ గదా (మూర్ఛ) ౨ నిమిషములు నిశ్చబ్దము)

కాంతి—ఏమికమలా మనయశోధరనెట్లు బ్రతికింపఁగలము. ఏమియుపాయము మనమాటలువినదు సాహసించి యేమిచేయునోకదా.

కమల—నాకేమి తెలియకయున్నది. మనముమాత్రము బ్రతుకువారమా! మనయశోధరకేగతియో ఆగతియేమనకునుకాని యెటులైన యశోధరను బ్రతికించగదవే.

కాంతి—ఆపన్నీరుబుడ్లుకొనిరమ్మా కమలా.

కమల—ఇవిగో తెచ్చితిని.

కాంతి—(యశోధర మొగమునఁజల్లుచున్నది)

యశో—(మూర్ఛతెలసి సగములేచి)

ఇస్సిరో. ఇస్సిరో. దైవమా! దైవమా!

పాట. పీలు.

నట్టేటినడుమను నన్ముంచితివా
కట్టడిదైవమా కారణమేమి॥ న॥
ఇంతదోసకారి నేనెట్లులైతి
పంతానసావిభుఁడు బొంతఁగప్పెనుగా॥ న॥
విడచెనన్నిటుడించి విభుఁడునాబ్రతుకు
అడవిగాసిన వెన్నెలాయెనేమందు॥ న॥

కాంత్రిమతీ! యింకేమున్నది.

పాట, ముఖారి.

ప్రాణేశుఁడిడమాయె బ్రతుకెల్లసరిపోయె
పజ్జనుమీరెలనే లేచీపోరే లేచీపోరే ఇఁకలేచీపోరే॥

కమల — కాంతిమతీ! యీయశోధర యేదోసాహసకృత్యము చేయఁదలంచినది సుమా మనము మిక్కిలి జాగరూకతతో నుండవలయు.

యశో — (కంటకమును జూచి)

సీ॥ ఛీఛీయిటేలవచ్చితివి నాప్రాణేశు గానలోదిగఁబెట్టి కంటకంబ
హాహావెనీమోము పోల్కఁజూడగరాదు ఘనుఁబాసివచ్చితే కంటకంబ
అత్యంతముగనాకు నార్తిబెట్టిననీవు గలవేరునిజమాయె కంటకంబ
బుడిబుడియేడ్పుతో మెడవ్రాలవైచెదే కంటబోనీటుక్క కంటకంబ
గీ॥ ఏడదిగడించివచ్చితో యెట్లునీవు
మరలి రామనసాయెనో మాన్యచరిత
దైవనాపతియత్రిఁజేసి యద్భుతంబు
దుఃఖమునుఁదోచునావ్రాలు తుడువగలవే॥

ఛన్న — అమ్మా మహారాజుగారింజూడఁబోయెద.

(అని నిష్క్రమణము) అశ్వముతో.

యశో — సీ॥ భూదేవినీవైన నాదీనదశజెప్పి మందలించఁగదమ్మ సుందరాంగు
జలవేణినీవైన తెలిసినావెతజెప్పి మరిద్రిప్పితేఁగదే మాన్యచరిత
అనలుఁడానీవైన వినినాగోడవఁజెప్పి బ్రతిమాలితో తెమ్ము ప్రాణవిభుని
అనిలుఁడానీవైన పనిబూనినామన్వి వినిపించిరావించు ఘనదయాళు॥
గీ॥ నింగి! నీవైననాపాట్లెరుంగఁజెప్పి
కన్నులనుఁజూపుమాధర్మకార్యనిరతు
సూర్యుఁడా చంద్రుఁడా నాకుఁజూపరయ్య
మీకుమ్రొక్కెదనిచ్చోట రాకుమారు॥

కాంతి — ఎందుకుతల్లీ యింతవెఱ్ఱి పూర్వజన్మకర్మమెట్లో అట్లుగా నడిపించును. నీ ప్రాణవల్లభుని యింగితము నీవెఱుంగనిదానవా! దయాళుఁడు గదా!

(తెరలో)

యశోధరా! నీగర్భస్థుఁడై యొకమహానుభావుండున్నవాఁడు నీవిభుఁడు నిన్నుంజూడ మరల కపిలవస్తుపురమునకువచ్చును. లోకరక్షణపరాయణత్వంబున యతియై దేశసంచారంబుసేయు నీవుదుఃఖింపవద్దు.

కాంత్రి—వింటివా! తల్లీ దేవతావాక్యము. ఇప్పుడింటికిబోవుదమా.

యశో—(లేచి దుఃఖముతో)

పాట. శ్రీరాగము.

దయాలేదుగా మగవారికి॥ దయా॥

అయో యేమనందు జగంబెల్లనాకు

భయదాంధకార మయమాయెగదే॥ దయా॥

అర్ధరాత్రియందు నట్టనడుమున

దిట్టతనమున పుట్టిముంచిపోయె॥ దయా॥

ఎన్ని నాళ్లు నేను ఈవిధముగానూ

చిన్న బోయివాని సేవమానియుందు॥ దయా॥

ప్రీతిగల్గినట్టి మెట్టమీదినుండి

లోతుగలగోతిలోనఁ గూలద్రోచె॥ దయా॥

(నిష్క్రమణము).

ద్వితీయరంగము.

(శివాలయము, శుద్ధోదనుఁడు, గౌతమి, బ్రాహ్మణుఁడు, మంత్రి ప్రవేశము)

పాట. యదుకులకాంభోజి.

శుద్ధో—(భక్తి) దేవదేవ దేవమహా దేవనన్ను బ్రోవరా

భావమందునిన్ను నిల్పి భక్తినీరగొల్తురా॥ దేవ॥

మేరుశైలధరశూర మారమారశంకరా

క్షీరవార్ధితూణీర ధారిదారితాసురా॥ దేవ॥

బాలచంద్రనాసమార హారిహారిసేలరా

తాళజాలజాలమేల వేళదైవశేఖరా॥ దేవ॥

ఉ॥ దేవజోహారు లోకములదిద్దినతండ్రిజోహారు భక్తసం

భావనసైపుణీసహితపాదజోహారు సమస్తదుష్టవి

దారణఘోరఘోరసమరక్రమధీరజోహారు సంతత

శ్రీవిభవప్రదానవరసిద్ధిజోహారు జోహారునీకగుణ॥

మంత్రి—ప్రొద్దు నడునెత్తికివచ్చినది. ప్రభువుగారు భక్తిపరవశత్వముచే నేదియుఁ దెలియకయున్నారుగదా సహస్రకమలపూజయు సహస్రఘటాభిషేకమును మహాన్యాసపూర్వకముగా జరిగినవిగదా మహాదేవునకు ధ్యానావాహనాది షోడశోపచారములును జరిగినవికదా ఇఁక నేమికావలసియున్నది.

బ్రాహ్మ—చిత్తము. అన్నియుజరిగినవి కాని ప్రభువుగారు భక్తిపరవశులై మహా! దేవునందే చిత్తమునిల్పియున్నారు. ఏమియుంజెప్పఁజాలకయున్నాము.

గౌత—(బ్రాహ్మతో) బ్రాహ్మణవర్యా! నాబిడ్డని క్షేమార్థమై గౌరీపూజసేయుచున్నాను.

బ్రాహ్మ—చిత్తము అమ్మా.

గౌత—ఉ॥ ఓపరమేశ్వరీ మనుసహోబహులార్తి సముద్రమగ్నులన్
బాపులనీచులన్ బరమపావనియేలవె మాకుమారునిన్
బాపనిగావవే విడచిపారెనెఱుంగమువానిజాడ వి
ద్యాపర యీవతన్గొనుకయుపాయము మాకిఁక వేఱయున్నదే॥

పాట. యదుకులకాంభోజి.

మహేశ్వరీ కృశోదరీ మతల్లితల్లి ప్రోవవే॥ మ॥
గుహాంబకష్టపాంబనా కుమారుధీరు నేలవే
గృహీతభక్తజననతీ కృతీసతీభరించవే
అహోనినుంభజింతుమమ్మ ఆదిశక్తికావవే॥ మ॥

ప్రతిహారి—(వచ్చి) మహాప్రభూ కంటకాశ్వముతో ఛన్నుఁడువచ్చియున్నాడు.

శుద్ధో—(దిగ్గునలేచి) ఏమియిది కుమారుడురాలేదా! ఏమిదైవమా. ఏమిసంభవించెనో. ఏమిఛన్నా ఉత్తగుఱ్ఱమును దోలుకొనివచ్చినావు. కుమారుఁడేడీ సుఖముగానుండెనా.

ఛన్న—మునుపటికంటె సుఖముగానేయున్నారయ్యా.

శుద్ధో—మఱియేలరాలేదు.

ఛన్న—కొంతకాలమునకు వచ్చెదరయ్యా.

శుద్ధో—అదియేమి.

ఛన్న—(దుఃఖముతో) వారిచిత్తమట్లుగావచ్చినది.

శుద్ధో—దుఃఖించెదవేల.

ఛన్న—యతీశ్వరులైనారు మహాప్రభూ.

శుద్ధో—యతియయెనా. ఆయెనా. ఆయెనా! శుభలక్షణసంపన్నుండై శుభముహూర్తమునంబుట్టి దివ్యసుందరవిగ్రహుండై యత్యంత సుకుమారసర్వాంగకుఁడగు నాబిడ్డ కావిగుడ్డలుగట్టి దండమును కమండలువుఁబూనెనా, ఆహా నారాచగద్దియపైఁగూర్చుండి రాజ్యముసేయు యోగ్యతలేకపోయెనే అడవులలోఁదిరిగి యాకలములుదిని పల్లెలు పట్టణంబులుఁజూచుచు భిక్షాపాత్రము చేబూనునట్టి పాటుసంభవించెనే.

సీ॥ ఎండకన్నెఱుఁగక యీసౌధములనుండు బిడ్డండు దానెట్లుభిక్షమెత్తు
మేలిబనారసు శాలుగప్పినముద్దు పోరండుదానెట్లుబొంతగప్పు
బంగారుకంచాన పాయసాన్నముదిన్న కట్టుఁడేగతిచేతికూడుఁగుడుచు
వలిపెజల్తారు దువ్వలువఁజీరుగగట్టి కొండికయేలీలగోచిఁబెట్టు॥

గీ॥ పూలతోటలజాజి పుప్పొళ్లమళ్ల
జలువపందిళ్లఁబరువేళ్లమలచుదళ్ల
దిరుగుగారాజుకొమరుండు దేశదేశ
యాత్రదానెట్లుసేయునో తెలియరాదు॥

గౌత—ప్రాణేశ్వరా! నాపత్ని పరమపావనియగు మాయాదేవి యీదుఃఖంబును తాననుభవించకయే ముక్తురాలాయెగదా నేనెంతపాపాత్మురాలనో నాకు బిడ్డలులేక పోయినను సిద్ధార్థునే నాబిడ్డగాఁగైకొని కనిపెంచినవిధంబునకంటె నెక్కుడుగా మనోవాక్కాయకంబులగు త్రికరణంబులచె నెల్లవిధముల ప్రేమచే జూచుకొనుచు మహారాజవైన నీచెట్టఁబట్టినది మొదలు దేవేంద్రభోగము లనుభవించుచుంటిని నేటితో నాదౌర్భాగ్యదశ వెలపటికివచ్చెగదా! నాయనా యిట్లుకమ్మని యెవ్వనికిల్లు తనకిచ్చుట నేమితక్కువయని సన్యసింపవలసివచ్చె బిడ్డనికి బంగారుకంచాన ఆవుపాలువఱగగాచి చల్లార్చితెచ్చి నేనువడ్డించినప్పుడుగదా సంతోషముతో అమ్మా! అనిపిల్చి చిఱునగవుఁనవ్వి నాయందుగల ప్రేమాతిశయమును జూపువాఁడు, ఏయదితనకుఁగావలసినను అమ్మా యనిపిల్చి నన్నేయడుగునే నన్నుఁబిలువనిగడియలేదే. ఎప్పుడైన తలనొచ్చికూర్చుండిన నాయొద్దనేకూర్చుండువాఁడు. అదియేమో చిన్ననాట నుండియు వానికి యీప్రపంచముమీద రోతయేపుట్టినది. ఎట్లులాయెనేమి పూర్వజన్మకర్మపరిపాకవశమున యశోధరను వివాహముచేసుకొనెను దాని కెంతదుఃఖముపెట్టెను గర్భిణికూడనైయున్నది తానెఱిగియేయుండెగదా తన

కేమియాడువచ్చినది వేయేండ్లను ఇరువది రెండేండ్లేకదా ఇంతవిరక్తి యెట్లు పుట్టెనో, చిత్రమాయెను. ఛన్నా! నీవువచ్చినప్పుడు నీతో నేమైన చెప్పినాఁడా !

ఛన్న—మాఅమ్మగారితో మరల నేనువచ్చెదనని చెప్పుము. జ్ఞానముసంపాదించుకొనుటకును దేశములుఁజూచుటకును వెళ్లినాఁడని చెప్పుము దుఃఖింపవలదని చెప్పుము. నేను సుఖముగానున్నానని చెప్పుము. అన్నారుతల్లీ.

ప్రతిహారి—(వచ్చి) అంతఃపురమున క్రొత్తమేడలో యశోధర అన్నపానాదులు విడిచి మిగులదుఃఖముతోనున్నది.

శుద్ధో—(మంత్రితో) అందరిని గృహంబునకుంజేర్పుము నేనునువచ్చుచున్నాఁడను

(నిష్క్రమణము)

షష్ఠాంకము.

ప్రథమరంగము—బింబిసారపురము.

(భిక్షుకుఁడగు బుద్ధదేవర ప్రవేశము)

బుద్ధ—(గృహాంగణముల యందిటునటుదిరుగుచు).

ఆహా! ఈప్రపంచ మెంతదుర్నీతినవలంబించినది. ఎంతెంతదుష్కృత్యములకు లోఁబడినది. ఈహింసలేమి ఈయసత్యములేమి ఈయపరిశుద్ధియేమి ఈసురాపానాది మహాపాతకంబులేమి శాంతియనునది యెచ్చటనులేదే దుర్వ్యాపార దురోదరములు మెండైనవి స్వార్థపరాయణులై యుద్ధంబులు సేయుచు ననేక జీవంబులనగ్గచేయుచున్నారుగదా రాజన్యులు ఇట్టిలోకమును బాగుచేయం బూనువాఁడొక్కఁడును గానరాఁడే. నేనొక్కరుండ సమర్థుండనా కాను అయిననేమి చీమ కొండఁబ్రాకినట్లు బ్రాకెద. ఈజగచ్చక్రములో నాకుసహాయపడు భాగముకొంతయైనను లేదా నాహృదయమును నిల్పనెట్టుకొనఁజాలకయున్నాను. ఇదిసత్యమని నాహృదయము నాకుపదేశించినరీతిని నేనును ప్రపంచమున కుపదేశించుచు నానావిధజాతులకు నుపన్యసించెద సాధ్యమైనయట్టు యర్థంబులును మనుష్యప్రోక్తంబులునగు శాస్త్రంబులను వర్జించెద గ్రహించెద. ఈతనువు శాశ్వతంబుకాదుగదా. ఈతనువున్నన్నినాళ్లు ఇదేదీక్ష

గాఁబ్రవర్తించెదంగాక. ఏకష్టము ఏనష్టమువచ్చినను సరే శరీరాయాసమున కోర్చి స్త్రీలకనక, పురుషులకనక బిడ్డలకనక పెద్దలకనక యెల్లవారికి నాకు న్యాయమనితోఁచినదియే చెప్పెద నామనస్ఫూర్తిగా యశస్సునకోరికాని దంభమునకైకాని స్వార్థమునపేక్షించి యేపనియుజేయదలంచినవాఁడనుగాను వ్యాధికిగాని ఆకస్మికములకుగాని శత్రువులకుగాని మృగములకుగాని మృత్యువునకుగాని కామక్రోధాదులకుగాని వెఱువక పురగ్రామ వన నదీసముద్రద్వీప ప్రముఖంబులనెల్లయెడల నెల్లఋతువుల నొక్కరీతిగాదిరిగి దయను అహింసను నీతిని సత్యమును ఆశ్రమవివేకము నిదిధ్యాసనమార్గమును నిర్వాణేచ్ఛను జనులకుపదేశించెదగాక సురాపాన మాంసభక్షణ ద్యూతాచరణ కేవల యుద్ధపరతంత్రిల గృహంబులందక్క తక్కిన గృహంబులం భిక్షుకైకొనియెద గృహస్థులకు నీతియు సన్యస్తులకు జ్ఞానంబును బోధింపయత్నించెద జగచ్ఛక్తీ నాకుందోడుపడుమా.

పాట. మోహన.

ఇదిమంచిమాట వరాలమూటా॥ ఇది॥
సుదతులను బురుషులనుఁ బహుసం
పదలబొదలఁగఁజేయుసదయాత్మ॥ ఇది॥

ఒకధూర్తస్త్రీ—(వచ్చి) ఏమిటయ్యా బాగా సేవున్నది తెల్లారలేదు వాకిట్లోవచ్చి యేమో ఇదిమంచిమాటా ఇదెమంచిమాటా అంఛూను వల్లకాట్లోశమ యిప్పుడే కొంచెము కునుకట్టింది మావారులేలే లేవరాదా అంఛూ నేవున్నారు. గడపమీదముగ్గైనా వేసుకోలేదు కలాపిచల్లుకోలేదు ఆవుపేడదెచ్చుకోవలె పోవలె ఈవేళ శుక్రవారంకూడాను మావారు నన్ను సోమిదేవమ్మనంఛూ వకపేరుకూడా దెచ్చిపెట్టారు దిక్కుమాలినశ్రమ యిప్పికూడా యిప్పుడేవచ్చినది పశువుకూడాగాబోలు యేమీతోచకుండా నేనుకొట్టుకుంఛూవున్నాను తెల్లవారిలేవగానె యేదోవకటిగదా ఎందరికిముష్టి కంటికిపెట్టాలె గడ్డికిపెట్టాలె రోగికిపెట్టాలె బీదకుబెట్టాలె సావసబెట్టాలె చచ్చేయోగంవచ్చింది నూత్రికిబోవాలె మడిబట్టలువుతుక్కోవలె ఆఁవేసుకోవాలె పువ్వులుఁజేవాలె పూజకు పాత్రిలుతోముకోవలె వచ్చేవారూ పొయ్యేవారూ, అబ్బా నాశట్యాలు రాలుతూవున్నాయి దిక్కుమాలినముష్టీ దిసమాలినముష్టి మళ్లీరా యిప్పుడుపల్లకాదు.

పాట

బుద్ధ— వ్రతమేలానమ్మా మాయమ్మా ప్రియమునకేసుమ్మా
కతలుగావివిసతము మీకును వ్రతమదొక్కటిజెప్పవాఁడను
సతతమునుదయగలిగి జంతుప్రతతి కుపకారంబుసేయుడు॥

ధూర్తస్త్రీ—(మిక్కిలికోపముతో) ఎంతచెప్పినా వినిపించుకోవేమయ్యా! మా నోములజోలెందుకు మావ్రతాలజోలెందుకు మానుగ్గులజోలెందుకు ఏమిషియిది అంటాను నాకువేదాంతాలు చెప్పమని నిన్నుఅడిగినానా యేమిషీ అంటాను సరేలే (బారసాచి) మావారికంటె మాయెరుగుదువా యేమిషి పాండరీకంకూడా చెయ్యమోతూవున్నారుగదా వూళ్లోఅమ్మవారిజాతరకూడాను అమ్మవారికి వారబొయ్యాంది ముష్టిపెట్టేదిలేదు యెందుకూఅంటా పోతే యేమిషి సుక్కరాఁ పుప్రొద్దూ యెందుకు వాగిస్తావు కాస్సేపువుండిరా పెడ్తాను.

బుద్ధ—అమ్మగారూ నాకుభిక్షము పెట్టవలసినదనికాదు నేను మొఱపెట్టుకునేది ధర్మములు పలుకుచున్నానుతల్లీ కొంచెము చెవియొగ్గివినుము.

ధూర్తస్త్రీ—మాధర్మాలు చెప్పేవాఁడవు బయిలుదేరావు ఏదీ చెప్పూచూతాము.

పాట

బుద్ధ— తల్లీశాంతిల్లు అదినీకుజెల్లుం ధరణినీయిల్లూ
చల్లగావర్ధిల్లుకోపమువల్ల ఫలమింతయును గానము
కల్లగాదిదినమ్మునిజమని యెల్లయెడలనుకాలిచుల్లు॥ తల్లీ॥

దయయేవ్రతము దయయేధర్మము దయయేజపము దయయేయజ్ఞము దయయే పుణ్యము దయనుమించినది మఱియేదియునులేదు శరీరమును కృశింపఁజేసి వ్రతోపవాసదీక్షవహించి కడపటమోక్షము సంపాదింతుననుట సర్వాబద్ధము తనువుపోయినవెనుక పరలోకంబున మరలి దుఃఖభాజనంబగు శరీరంబునే గ్రహించి తుచ్ఛభోగంబులగొన్నిటి ననుభవించి పునర్జన్మంబుగాంచుటకుగాని మఱియేమియుఫలములేదు తల్లీ పునరావృత్తిరహితమైన కైవల్యము నిర్వాణంబనంబడునదిగదా ఆనందము కావున సర్వభూతములయందు సమదర్శనముగల్గి దయగల్గి యింద్రియములనిచ్చవచ్చినట్లు పోనీయక దేహమును నిష్కారణము ఆయాసపెట్టక తుచ్ఛమైన విషయభోగముల కాశపడక హింసచేయక బ్రతుకుటయే మోక్షసాధనము. మాయమ్మా కోపగింపకుము.

మంచిపుణ్యస్త్రీ—(వచ్చి) ఏమి షేఅది వూవిసిరికొడతాషేమిషీ మంచిపల్కులు చెప్పతూవుంఛే వినలేవాయేమిషి నేనేగాగాపడి మేకలను యేలాగైతేనేమి కుయిక్కుమన్పించి సోమిదేవమ్మను అయినానసా యేమిషి ఊవిట్టివిగుఛావు ఓశేవు వింటావే యిదిగోచూశావు (మెల్లగా) రాజుకొడుకల్లేవున్నాడే అంచక్కాను ఆమాటలుమూడు అమృతగుటకలేమే విందాము వూరుకోవే.

ధూర్త స్త్రీ—నీకేమి తెలియదులే మావారుయెన్ని కట్టలుతిరగవేసారనుకున్నావేమిషి ఆయనకుతెలిసిన వేదాంతాలకంటె యీయన యెక్కువచెపుతాడుషే పోని యియ్యగాని శుక్కురారవేమిషి వ్రితమేమిషి ఉపవాసమేమిషి యఙ్ఞమేమిషి అంఛాడేమే మరి.

మంచిపుణ్యస్త్రీ—వోషేవు తొందరపడకే విఁఛూవుందాంగా చూశావుషే ఏమిమధురధ్వని యెంతఅందంగావుంచున్న యొూచూశు ఆజానుబాహుడు ఇన్నిశుభలక్షణములుగల యీమహానుభావుడు యీప్లాదిరుగుచున్నాడేమోషుమా.

బుద్ధ—అమ్మా నేనీప్రాంతమున దిరుగుచుండుట కుద్దేశించినజోగిని నాకుభిక్షుకావలయునని రాలేదు తోచినమంచిమాటలు నాలుగు చెప్పుచుండును అనుదినము ఈవాడలందు సంచరింపగలను రేపునురలవచ్చెద సెలవు.

పుణ్యస్త్రీ—స్వామీ మీరుస్వాములవారువలెనున్నారు ఈరోజున మాయింటికి భిక్షకు దయచేస్తారా.

ధూర్త స్త్రీ—ఓషో ముందుగా నేనుగాదుషేచూసింది మాయింటికేవస్తారు.

బుద్ధ—అమ్మలారా! తగువేల యెప్పుడువచ్చినను వచ్చెద మాంసాహార సురాపానాదులు వర్జించియున్న యందరిగృహములకుంబోయెద అయినను నాయిచ్ఛవచ్చినప్పుడు మీకాయాసము ఎప్పుడైనను కలుగునేమోకాని ప్రికృతమునకంతశ్రిమయిచ్చునదిలేదు తల్లీ పోయెద.

(అందరు నిష్క్రమణము)

ద్వితీయరంగము—శృంగారవనము.

మనుష్యవేషములతో.

(మన్మథుఁడు, వసంతుఁడు ప్రివేశము)

మన్మ—వసంతా! యేమి యీశృంగారవనము నేనీలోకమునందుగల స్త్రీ పురుషుల

నందరిని వశీకృతులంజేసికొంటిని సాఇక్షుకోదండంబునుండి వెడలు పుష్పబాణం
బులు దగిలినవాఁడు కామినీగృహకుంభదాసుండుగాని వాడెవ్వఁడైన గలఁడా
శంభుఁడు, స్వయంభుఁడు ఆదివిష్ణువునైతము గౌరీ సరస్వతీ లక్ష్మీకాంతల
కౌఁగిళ్లంజిక్కి క్షణమెడబాయలేక చిక్కుకొని నిరంతరము వారింగొల్చుచు
న్నది నీవెఱింగినదేకదా భూలోకంబునం గపిలవస్తుపురంబునంబుట్టి శౌద్ధోదని
యొక్కఁడు నిష్కామవ్రతంబుపట్టి యశోధరయను గర్భిణియగు తనభార్యను
విడిచి అహింస దయ లోకంబున వెలయింపంజేసెదనని పట్టుపట్టియున్నాడు
వీని నేవిధంబుననైన జయించి రెప్పదునిమిషములలో కాముకుంజేయగలవాఁడ
ను నీవుసహాయుండవుగానుండుము.

వసం—చిత్తము.

పాట. ఖమాచ్,

హోయ్ హోయ్ హోయ్ హోయ్
అఖిలభూజనానందకరము వసంతమా
శుకపికశిఖండిశోభితమా వసంతమా
మకరాంకశిలీముఖభూతమా వసంతమా
ప్రకటశిరీషకుసుమవాసితము
భళీ భళీ భళి భళిరే యీవసంతమా॥

బుద్ధ—(వచ్చి) ఓహో యీవనము వామనము నాకర్షించుటలేదు. ఇందుఁగల వింత
లేమున్నవి ఇవికామవికారహేతువులు కాని యివినన్నే మిచేయఁగలవు యీ
మామిడిక్రిందగూర్చుండి కొంతసేపు ధ్యానంబుజేసికొనియెదగాక (చెట్టుక్రిం
ద పద్మాసనస్థుఁడై ధ్యానముద్రలోనుండును)

మన్మథు—(మెల్లగా చెట్లచాటునవచ్చి బుద్ధుంజూచి) వసంతా నీవీవనంబున నచ్చ
చ్చటఁ శుకపికమయూరభసరాదులం బ్రేరేచి యొక్కముద్దులాడి నీమా
యాప్రభావంబున సృజించిపంపుము. ఈశౌద్ధోదని బింకంబు నేనుమట్టుపర
చెద.

వసంతు—చిత్తము ప్రభూ. (అని నిష్క్రమణము)

సుందరి—(వచ్చి బుద్ధునిసమీపించి) ఆహా యేమి యీసుకుమారశరీరుఁడు. ఇప్పుడు
పరమధ్యాననిష్ఠుడైయున్నాడు వీనిధ్యానము నేరీతిగామాన్పు కానీ మన్మథ
మహారాజాజ్ఞకలఁడుగదా నేను వసంతునివలన సృజింపఁబడిన వాసంతినైయుండి

కంతు మహారాజు సేవజేయుటయు అతని ముదలనిర్వహించుటయు విధికదా వీని నావలనుజిక్కించుకొనలేకపోదునా.

మన్మథు—వాసంతీ! నీకుభయమేల నేనుమెల్లగా వీనిపై బాణప్రయోగంబుసేయుచుండెద నీవు ముందుగా అంగసంయోగాదుల కారంభింపక మధురగానాదులచే యోగనిద్రనుండి లేపుము ఎట్లుంకెకురాదుచూచెదము.

వాసంతి—చిత్తము మన్మథమహారాజా!

పాట. పీలు.

రారాయిటురారా రాజకుమారా
సౌరైననీమోము చందమామరా॥ రా॥
ఇక్కడనొక్కముద్దిచ్చిలేవరా
చక్కనినీమోవి చక్కెరతీవి॥ రా॥
ఇతరులనేనొల్ల నిటుజూడవేరా
ప్రేమిదినిన్నే నే వలచితిగదరా॥ రా॥

బుద్ధు—ఎవ్వరది ఏమియమ్మలారి కొంచెముదూరముగాపోయి నేడ్సైన నీవేడుకలుచూచుకొనుము ఇచ్చట ప్రయోజనములేదు అమ్మా మాతల్లీ నీపాదములకు మ్రొక్కుచున్నాను.

వాసంతి—హరిహరిహరీ ఎంతనిర్దయుడవు జీవహింసాపరుడవుగా గన్పట్టుచున్నావే నీదిహృదయముకాదా నల్లశిలా నీకైవలచి నీమనోహరాకారమువలన నాకర్షింపబడి నీయొద్దజేరి ఇతరులజేరను నిన్నే కలసెదనని ప్రతమవలంబించివచ్చితినే అట్టి నను తల్లీ అమ్మాయని నిరాకరించిన నీయట్టికట్టిడి యెందైనగలడా నీవు నన్నిప్పుడే పరిగ్రహింపవేని యీరేల పూలచెట్లక్రిందబడియున్న చితుకులంచేర్చికొని నీయెదుటనే మరణమునొందెద ఈహింసవలన నీవుకృతార్థుండవగుదువుగాత.

మన్మథు—(తనలో) ఈజగన్మోహినియగు వాసంతి యెదుటనిలచియుండగా నాకోదండంబునుండి పుష్పబాణపరంపరలు గురియుచుండగా వసంతుడుపన్నిన ప్రద్యుమ్న వ్యూహంబున శుకపికశాలికామయూరబంభరాది సేనాసమూహంబునట్టనడుమంజిక్కువడియు మలయమారుతగంధగజంబుపై దుముకుచుండ చలింపకయున్న వీనిమనస్సు నేవిధంబున జయింపంగలను కానీ యెట్లుండునో చూచుచుండెదను.

పాట. హిందూస్థానీకాఫీ.

వాసంతి— వన్నెకాఁడా నిన్నే కోరితి నాకన్నులాన కౌఁగలీరా॥ వన్నె॥
చిన్నదానా నన్యమెఱుఁగరా నాచిత్తము నీవిత్తమేరా॥ వన్నె॥
దేహమెల్లపులకరించెరా ఓమోహనాంగా ముద్దివ్వరా॥ వన్నె॥

అని దగ్గరకుజని ముట్టుకొని ముద్దుబెట్టుకోబోవుచుండగా.

బుద్ధ—(దండమును అడ్డముగాబట్టి)

క॥ పొలతీయేటికితొందర
కలరెందఱుకోరితేని కాంతులుజగతిన్
వలదువలదు వలపుగొనని
యతినివలవంత పెట్టనగునే నీకున్॥

అదియుంగాక నేను నిష్కాముండనై యోగనియతినున్నవాఁడను నిమిషమాత్రసుఖంబునకై నానిర్వాణానుభూతిని నీరుజేసుకొనుట యోగ్యమా నీవు నావలన సంగస్పర్శసుఖంబుమాత్రమే కాక యేమిభోగంబులనుభవించెదవు ఛీ! ఈమలమూత్రాదికోశదుర్వాసితంబగు దేహస్పర్శంబునంగలుగు సుఖమెంత అది యేమిసుఖము మాయమ్మా నీబిడ్డనింగరుణింపుము.

మన్మథు—(తనలో) వీఁడేమి మిక్కిలి కంటివానికంటెంగూడ మిక్కిలి పట్టుదలవహించినాడే కానీ.

వాసంతి—నీవు సరసుఁడవనుకొంటిని గొల్లున గొట్టుకొనఁగా గోవులంజంపుదుర్జాతికంటెను పాపాత్ముండవు నీవేగతియని నీభోగంబుకోరివచ్చిన నన్ను నిరాకరించి తల్లీయని పరిశంసించితివి నీమీద నిడినచిత్తమును ఈశరీరముతో నన్యులకమ్మజాలను కావున ఇదే చిచ్చుచేర్చుకొని నీయెదుటనే మృతినొందెదఁజూడుము (అని చితుకులేరి నిప్పంటించి మంటయగుచుండగా)

బుద్ధ—(లేచి చేతులుజోడించి)

ఉ॥ ఏదృఢశక్తియీజగములెల్లనుజూపునుదారవృద్ధిమ
ర్యాదలఁబెంచుచక్కఁడచునంతయు దానయినిండియుండునే
భేదముదానెఱుంగక యభేదములంబొడకట్టమించునా
కావృషశక్తితోడయిసుధాధర యాపదదీర్చగావుతన్॥

కిరాతుఁడు—(వచ్చి) తత్క్షణమ్ముచిచ్చుమీద నీళ్లుపోసి వాసంతికనెత్తుకుపోవును.

మన్మథు—(తనలో) ఏమిచిత్రము వసంతమన్మథులశక్తికి మించినశక్తి కలదే ఓరీ!

దుష్టబుద్ధా నీపని చూచుకొనుము.

(అని నిష్క్రమణము)

(రాళ్లవానపటిమయును మహావాయువు వీచుటయు చెట్లుపడినట్టుకనపడును)

బుద్ధ—ఓహో యేమి యీవాన యేమి యీగాలి యేమి యీరాళ్లు కానీ యీపాడచాటునకూర్చుండెదను నాయుద్దిష్టకార్యంబు నెరవేర్చుకొనకముస్నే యంతంబునొందెదగాబోలును ఏది యెట్లుజరిగిన నేమిసేయంగలవాఁడను చూచుచుండుటయే నాపని (ధ్యానము) వానవెలియుచున్నది. వేచి నేటికి యేడు అహోరాత్రములు నిద్రాహారములులేక రాళ్లుపడి శరీరంబంతయు గాయములయ్యె బ్రతికియుంటిగదా యీరాలిన ఫలంబులు భక్షించి యీనీళ్లు పానముచేసితినా కొంచెము శక్తివచ్చును.

(అని నిష్క్రమణము)

తృతీయరంగము—పురమార్గము.

(గొల్లవాఁడు, మేక, బుద్ధుడు ప్రవేశము)

బుద్ధ—(మేకను దయతోపట్టుకొని దువ్వుచుగూర్చుండును).

గొల్ల—తానెతానె నీదొమ్మదగలా అట్టామోతాయే యేనీగొంతుగ్గాయ నిన్నతోడెతెయ్య ఇట్ట యిట్ట యిట్ట యిట్ట టుర్రు టుర్రు టుర్రు ఏఁ ఏఁ అదిగో అదిగో మల్లుమంటే మల్లవు యాచి యాచి తిరగోసి బామ్మర్లు మట్టుకొని ముకూకోరూమూత్తారే యేచ్చేటప్పు తెలుత్తుంది వోరయ్యో వోరయ్యో అడ్డం రామోకయ్యో మేక మేక మేక పోనియ్యయ్యో తోలుకుపోతావాయేంటి (అని గద్దించును).

బుద్ధ—నెరికిగొల్లా తొందరపడ్తావేమి మేక కాలుకుంటుచున్నది నడవలేకయున్నది నీవెక్కడికి దోలుకొని పోతావో అక్కడికి నేనుయెత్తుకొని వస్తానులే.

గొల్ల—యేంతయ్యో నీఖెందుకంతేను యినవేమియ్యో అధిగో ఆభాంఢేటి ఆగంఫేంటి ఆకాయగడ్డలేంటి అఁ అంటాగందా అఁ ఆవశాఖదేంఠి సద్దిగంజికా యేంబో అన్నిశరేకాని అంతాయిసిద్దరం యేంతయ్యో నీఖెంఢుసమోవయ్యో వొంగా

లెవ్వుంఢా వేంఠయ్యా యియ్యాల యీ మేఖను కుయిక్కమన్పించాలెననాయేఁటి పో పోవయ్యా.

బుద్ధ—తమ్ముఁడా! నేనటువంటివాఁడనుకాను.

గొల్ల—అదిగో తమ్ముడా అంఠావుంఢావు ఆఁ ఆఁ అదేంఠయ్యా నీవ్వోడవు నేనో ణ్ని నా పెళ్లాముకూడా వత్తాందిగందా మరదలా యిఠారా అంఠావు చఠే భాగావుండదిలే.

బుద్ధ—వోరి తమ్ముఁడా నీభార్య నాకుతోడబుట్టువుగాని మరియొకటికాదు సంశ యింపకుము యీ మేకను యెక్కడికి దోలుకొని పోయెదవు.

గొల్ల—(నవ్వి) ఏంఠిబాబూ యిదీ నేంఠమ్ముఁణ్నేంది నా పెళ్లాముతోడబుట్టినదేఁటి యేపిచ్చెత్తిందాయేంఠి విడువు విడువయ్యా విడువుమంఠేను.

బుద్ధ—నేను ప్రపంచములోనుండు స్త్రీలను పురుషులను సహోదరులుగాను భావిం చి ప్రవర్తించుజోగివాఁడను అందరు సమానమే మాఆచారమిదే కోపముచేయ కుము ఈ మేకను ఎక్కడికి దోలుకొనిపోయెదవో చెప్పుము.

గొల్ల—అట్టచెప్పుబాబూ మరిగత్తేఁ మా రాజుగారు యాగం శాత్తావుండారు యి య్యేల పచ్చువు పడ్తానంటారంట ఆడేంఁదా నాకుతెలియదు ఘాని ముక్కు చెవులు నోరు అన్నీ మూసి చంపుతారు అగ్గిలో బామ్మర్లు గొణ్ణులుగొణిగిన ట్టు గొణుక్కుంటా యేలుస్తారు తర్వాత తలాకాత్తంతా తింఁటారు.

బుద్ధ—ఎంతపాపము! ఎంతపాపము! పోదాముపద రాజుగారికి కోపమువచ్చునే మో నేనీమేకను యెత్తుకొనెదలే!

(నిష్క్రమణము)

చతుర్థరంగము—రాజగృహము.

బింబిసారమహారాజు హోమకుండము.

(ఇద్దరు బ్రాహ్మణులు కుండమునద్ద దూరముగా నొక. గొల్లవాఁడు గిఁడ్డముక్రింద కఱ్ఱతో మేకను యెత్తుకొని బుద్ధుడు ప్రవేశము)

గొల్ల—ఏంఠిభాభూ బామ్మనయ్యవేసంవుండారు వక్కొంటికైనా తెల్లగావుండకూడ దంటాను అట్టే. వ్వారికే యెక్కడమడితే అక్కడవుంఠయ్యా తోంఠి యింద

కోసమే ఒకనల్లమేకను నల్లమోతును సంపాదించానుబాభూ వకనల్లపిల్ల పెట్టింది దాన్ని దీసుకొచ్చాను దీనికి యిచ్చేదేంటో యిట్లామడెయిస్తే పోతానుబాభూ.

బ్రాహ్మ—(దగ్గరకువచ్చి) ఏమిటిరా వరహా మామూలుయిప్పిస్తాలే రేపు పోరాదా యేమి ఇప్పుడేమితొందర.

గొల్ల—బాబో యేంతమాట జోగయ్యచేత్తుల్లుకెగారు రాలేదుటయ్యా బాబూ.

బ్రాహ్మ—వచ్చినారు యెవ్వరైతేనేమిరా (మెల్లగా) సఘుంమాది, సఘుంమీది కాదు.

గొల్ల—అవునుమాని భాభూ మామూలుమాడగాదంటయ్యా వరహా అంతావేమి నాకొద్దుభాభూ మీగొల్లిమీద మడ్తుంది వరావద్దు మాడాయిప్పించండి.

బ్రాహ్మ—ఓరివెర్రివాడ నీకుతెలియదు (మెల్లగా) నీవు మాడేయిప్పిస్తాపో మేకను దింపించు.

గొల్ల—జోగులయ్యగారు దింపండిభాభూ.

బుద్ధ—(బింబిసారమహారాజుకై చెయిసాచి) మహారాజా! యీమేక నెందుకు తెప్పించితిరి.

బ్రాహ్మ—యజ్ఞార్థము.

బుద్ధ—దీనినేమిచేసెదరు.

బ్రాహ్మ—వేదోక్త మంత్రములతో హననముచేసి వేల్చెదరు.

బుద్ధ—గీ॥ అయ్యయో అన్న లారకటా యాత్మలందు
కరుణయు మనస్తువున్న దో కలిగనేని
స్వప్రయోజనపరులై స్వర్గమునకు
పోనుమృగలమేక లంటపడగునె॥

పాట. ఫారసీమెస్త్రు.

పాపముపాపమహా ఈపశుహింసా
ఎంతకూదోసమే మీతమాసా యిదీయేల యేల॥
అయ్యభాగ్యమునకేమి ఆపదంజేసె
చాలాగ మూలాగ జాలిమాలి తూల్చి
పాపిక్రీ కూలగా పేశీపడా ఈలానుం
పా వంపా మేలగునా యిదేల॥ .. పాపా॥

మఱియొకపాట. జంఝూటి.

చంపుట సులభము సాకుట దుర్లభము
తెంపున చర్మము చింపి నాడులను
తెంపివహ్ని లోదింపి చిటికలో॥ చంపు॥

మహారాజా! మనుష్యులకును ఇతరజంతువులకును సుఖదుఃఖానుభవంబులయం దు భేదంబుకానరాదుగదా. ఈమేక తల్లిగర్భంబునంబుట్టి తల్లిపాలు గుడిచి గునిసి గునిసి యాడుచు పెరిగి పెద్దదై దుష్టమృగబాధలనుండి రక్షకులు తొలగించి కాపాడగా పెరిగి పెద్దదై వేడుకతో పచ్చికమేసి జీవించుచున్నది. ఇట్టి సాధుమృగమును తుచ్ఛభోగంబులకాసపడి నవరంధ్రంబులు మూసిచంపి యగ్నిలోవేల్చుట ధర్మమా! అయ్యో బ్రతుకవలయునను ఆస దానికిమాత్ర ములేదా! ఆసమయంబుననది యెంతగిలగిలకొట్టుకొనునో ఎంతదీనధ్వనితో నేడ్చునో బ్రాహ్మణోత్తములారా! మీరెరుంగనిదేమున్నయది హింసకం టెను దోషముకలదా! దయకంటెను పుణ్యముకలదా మనుష్యనకుంగల విశే షమిదియేకదా.

ఉ॥ మేకనుజంపి రంభనురమించి పదంపడిక్షీణపుణ్యులై
నాకమునుండిక్రిందఁబడి నక్కయొకక్కయొయ్యై జనింపఁగా
శాకలపాకలంభవ పరంపరకంతెనులేక శోకమే
చేకుఱువేఱపుణ్యమునుఁజేసిన ముక్తిఘటింపకుండునే॥

బింబిసా—యతివర్యా! నీసిద్ధాంతము క్రొత్తదిగానున్నయది సత్కర్మంబులు పు ణ్యంబునకు హేతువులని పూర్వమీమాంసకులు కంఠాప్తిగావచించుచుండగా వేదంబులు కర్మాచరణంబును గూర్చియేపుట్టియుండగా ఉత్తరమీమాంసయు నిషేధించకుండుటయేకాక ముక్తికిపరంపరాసాధనముగా నంగీకరించియుండ గా యోగంబు చిత్తశుద్ధికొఱకుంగొంతవరకు కర్మంబులు యోగ్యంబులేయని చెప్పుచుండగా న్యాయవైశేషికంబులు కర్మంబులను నిందించకయుండఁగా కేవలసాంఖ్యంబు నాశ్రయించి మీరిట్లుపలుకుచున్నట్లు తోచుచున్నయది పితామహాచారము సత్కర్మానుష్ఠానవిషయమున నవశ్యానుష్ఠేయమని ధర్మ శాస్త్రములు చెప్పుటంబట్టి మాపెద్దలమార్గము నవలంబించి యాగముచేయుచు న్నారను ధర్మమని నాయభిప్రాయము.

బుద్ధు—దయారాహిత్యమును హింసాకృత్యమును మంచివియని నూరశాస్త్రములు చెప్పినను హృదయమంగీకరించునా? నీహృదయమును పరిశుద్ధిచేసుకొని ముందు దానినడిగి అదియేమిచెప్పునో విని యట్లుగా జరిగించుటకంటె ధర్మమువేఱ యొకచోటనున్నదని శాస్త్రములను వెదకివెదకి యాచరించవలసిన పనియేమి. అదిగాక సమస్తశాస్త్రములు దర్శనములు వేదములు సర్వమును ముఖ్యమైన ధర్మములు సత్యజ్ఞానదయాశౌచంబులుగా వక్కాణించుకదా దయలేని ధర్మ మెక్కడిది శ్రీకృష్ణుడు చెప్పిన గీతోపనిషత్తులో "త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యోభవార్జున" అనిచెప్పలేదా. భక్తియోగములో "సంనియమ్యేంద్రియగ్రామం సర్వత్రసమబుద్ధయః। తేప్రాప్నువంతిమామేవ। సర్వభూతహితేరతాః" ఈధర్మము మీరంగీకరించదగినదా కాదా హింసకూడునని యొకరుచెప్పిరి హింసకూడదని యొకరుచెప్పిరి యీరెండును విని మీహృదయము మీకేమిచెప్పుచున్నది వాదములెట్లుగానున్నవి సిద్ధాంతము హృదయము న్యాయకర్తకదా తీర్పును హృదయమను న్యాయకర్తతీర్చునట్లు సిద్ధాంతము గ్రహించనియెడల హింసచేయుటయు చేయకపోవుటయు గూడ నొకని యందెట్లు ప్రవర్తించును గావున మీహృదయము చెప్పుసిద్ధాంతమును నాహృదయము చెప్పుసిద్ధాంతమును వేఱైయుండవు హింస సర్వదా నిషేధమేయను సిద్ధాంతము నవలంబించుము రాజా!

పాట. మోహన.

పునర్భవంబులేక యుండమూలమైనదే
దయా దయా దయా దయా దయా॥
పరోపకారబుద్ధికిక్ సదాయుపాయమే దయా దయా దయా॥
జగంబునందుప్రాణికోటి సౌఖ్యమైనదే దయా దయా దయా॥
సదాసుధీజనాళికెల్ల శాంతిహేతువే దయా దయా దయా॥

పాట. హిందూస్థానీభైరవి.

హింసా చెడు హింసా
హింసమానియున్న వాడె హంసా పరమహంసా॥
మాంసరుచికైనపటు రిగఁసపడియుఁ చెడునట్టి
హింసచేయు నేటికి ఛీ హింసా పాడుహింసా॥

ఆనార్యా యీమేకనుజంపి యీవేడుక కనులంజూచెదవా రాజా! స్వర్గలోకమునందు రంభకౌగిటిలోనుండి రంభను కుంభదాసుండవగుటకా అనార్య దు:ఖము (ఊర్చి) మీపాదములను నమస్కరించెద నామనవినివిని యీమేకను స్వేచ్ఛగాయుండునట్లు విడిపింపుము.

గొల్ల—బాగుందది నాకూడుమూడనుద్దావాయేంది బాబా మాకులాట్లోమన్నె స్తావా బాబూ బాగుంటదిలే యెక్కడదాపరించావు తెలెగయ్యా లెమ్మంటేను.

బుద్ధు—ఓరీ యిదిగో రామాడా (యిచ్చి)

గొల్ల—(పుచ్చుకొని) మనపియ్యిండిబాభూ శెలవుచేసుకుంటా.

బింబిసా—(కొంతసేపు చింతించి) యీమేకను విడిచివేసితిని తోలుకొనిపొమ్ము.

(మేకతో నిష్క్రమణము)

(తెరలో)

జయజయజయ మహారాజ
జయకారుణ్యనిధీ ధర్మరాజ॥

బింబిసా—కారుణ్యనిధీ యతిశేఖరా సర్వజ్ఞమూర్తీ దయాధర్మస్వరూపా నీకుసహస్రవందనంబులాచరించెద ఇంతటినుండి మీరుచెప్పినచొప్పున నటించెద నాకుం బలియాగంబులవర్తనంబుల యీడుగల పద్మయను నొకచిన్నదియున్నది దానిం బరిగ్రహించి యీరాజ్యంబును బాహ్యంబుగానేలుము నేను నీవేషమును ధరించెదస్వామీ!

బుద్ధు—అట్లుకాదుమహారాజా నేనిదివరకు వివాహితుండనయ్యు సంసారత్యాగంబుచేసి యీవృత్తి నవలంబించినాడంగావున పునస్సంసారగ్రహణంబు నిష్ఫలంబు నేను నీరాజ్యంబున నాన్యభూముల సంచారించుటకు మాత్రమాజ్ఞయిమ్ము నేబోయిన యథాప్రకారరాజ్యంబుసేయుచు దయాసత్యశౌచంబులు విడనాడక హింసయనునది నీరాజ్యంబున లేకయుండునట్లు కట్టుసేయుము.

బింబిసా—అప్పుడప్పుడు ధర్మాంబోచ్చు మలమడుదు మీరుకోరినట్లనే యీయఙ్ఞంబున నెప్పటినేని దేవరవారి యాజ్ఞచెల్లనలిసినదిగా కట్టుచేసెదను స్వామీ.

బుద్ధ—నిర్వాణ్ నిర్వాణ్.

(అని నిష్క్రమణము)

బింబిసా—ఓంటిగా బ్రాహ్మణోత్తములారా! యింతటినుండి మన రాజ్యమంతయు హింసారహితమై యుండవలయు దేవర సెలవిచ్చినవిధంబున బౌద్ధమతవ్యా

ప్తి సేయింపవలయు.

బ్రాహ్మ—అట్లు గానే జరుగును. (అని అందరు నిష్క్రమణము)

సప్తమాంకము.

ప్రథమరంగము—పద్మాపురము రామగిరిక్షేత్రము

మిశ్రవిష్కంభము.

(బుద్ధ శిష్యులు, దయానందుడు ప్రవేశము)

దయా—ఓహో మహానుభావులై భగవంతులని పేరుకనడసిన శ్రీసర్వజ్ఞ బుద్ధదేవుల వారు దక్షిణాపథంబున దమ మతమును వ్యాపింపఁజేయుటకుఁబోవుచు దమ శిష్యులమైన మాలోఁగొందఱినిఁ బశ్చిమంబునకునుఁ గొందఱినిఁబూర్వదిగ్భాగంబునకునుఁబంపి నన్నును యోగానందుని నుత్తరాపథమునకుఁబంపిరి యోగానందుఁడు కాశిలోనన్ను విడిచి కాశ్మీరంబునకుంబోయెను నేనీరామగిరికి వచ్చితిని ఇచ్చట యీకార్తీకమాసములో నీపద్మాపురంబున నన్నుగలిసెద నని చెప్పియుండియు నింకను రాలేదే.

(సత్యానందుడువచ్చును)

దయా—ఓహో సత్యానందులవారా నిర్వాణ్ నిర్వాణ్.

సత్యా—ఓహో దయానందులవారు ఇచ్చటనేయున్నారే నిర్వాణ్ నిర్వాణ్.

దయా—అయ్యా! మీరుదయచేసిన యెల్లరాజ్యములందును జయసిద్ధియేకదా.

సత్యా—సుగతకటాక్షమువలన సర్వసిద్ధి.

దయా—మీ రేయే దేశములనుజూచితిరో సెలవిచ్చెదరా.

సత్యా—చాలదేశములఁజూచితి మీతో జెప్పఁదగిన యొకశుభవర్తమానముగలదు వింటిరా.

దయా—సెలవిండు, ఏమిటి.

సత్యా— క॥ దేవియశోధర మనఁజిన
దేవఁగిడెనాడి దుఃఖతీవ్రతయుడుఁగం
దావెడలె దండ్రియింటికిఁ
భోక్షేగమె సౌగతుండుప్పుళ్లైనటమహాత్మా॥

దయా—ఆహా! యెట్టిసుఖవర్తమానము వింటిమి.

సత్యా—అయ్యా! ఆచిన్నవాని చక్కఁదనము చెప్పనలవిగాదని నేవింటిని.

దయా—ఎన్నాళ్లైనదో అయ్యా.

సత్యా—మనకేవల బింబిసార రాజగృహమునకు రాకముందేనా.

దయా—అట్లైన సుగతులవారు కపిలవస్తుపురము విడిచిన రెండు మూడు మాసములకే అయియుండును అదిగో యోగానందులవారుకూడను వచ్చుచున్నారే ఓహో! యోగానందులవారు కాబోలును నిర్వాణ నిర్వాణ.

యోగా—దయానంద సత్యానందులవారు ఇరువురు నిచ్చటనేయున్నారే నిర్వాణ నిర్వాణ.

దయా—మీరువెళ్లిన సత్కార్యములయందును జయసిద్ధియేకదా.

యోగా—సందేహమేమి జయసిద్ధియేకాని మీకు తెలియఁజేయవలసిన యొకవిశేషమున్నది.

దయా—ఏమిటో విననిచ్ఛయించెదము త్వరగా సెలవీయుఁడా.

యోగా—చెప్పెదగాని పురబోధార్థము సత్యానందునిం బంపుము పొద్దెక్కుచున్నది.

దయా—సత్యానందులవారు ఈదినము పురబోధార్థము దయచేయవలయును.

సత్యా—చిత్తము (వెళ్లును)

యోగా—గీ॥ మనసుగదెప్పచాను గానసుకుమారి
సుప్రసిద్ధమహారాజు లాఁచినాడె
స్వామికిడ నాఁడె వుఁబ్బి ప్రేమతోడ
లోకము మొగిదక్కఁడానెక్కి పెక్కువేఁద్చె॥

దయా—అయ్యా! యెంతకుపకరించినారు.

యోగా—క॥ భగవతి యై యశోధన
సగమైకృపయించిదుఃఖసాగరమున నీ
దగలేకయున్న దేవి
తిగనైనజే సుగతునటపదెమ్మరిపనచుజే॥

దయా—శ్రీమతి యశోధరాదేవికిఁ గుమారుడుగల్గినాఁడటఁగా.

యోగా—అవును నేనుజూచితిని ఇప్పుడా చిన్నవానికా రేండ్లున్నవి అహాహా! ఆచిన్నవాని చక్కఁదనమెన్నదరమా.

దయా — పేరేమో.

యోగా — రాహులుఁడు.

దయా — బహుశః మన దేవర యొక్క రూపరేఖావిలాసములతోనే పుట్టియుండును.

యోగా — సందేహమూ విను.

చ॥ హలిపలిశాంపశాదిక సమస్తశుభాంకములంగనాబ్జసం
కలితములా మొగంబు సరిగాఁ బొడఁగందు మనోహరంబు వి
మలదయలందనర్చిన కనుంగొనలందును నంపుసొంపు నిం
డలు నిడుపైన యొప్పుగల చేతులు జానువు ముట్టు నేమనన్॥

దయా — ఇప్పుడు చిన్నవాఁడును దల్లియు నెక్కడనుండిరో.

యోగా — ఈకార్తికములోనే కపిలవస్తుపురంబునకు అత్తవారింటికి వెళ్ళునట్లు యున్న
దు యశోధరాదేవి పుట్టినింటనేయున్నది. నన్నుఁ బిలిచి యట్లుగాఁ జెప్పినది.

దయా — యేమని పలికిచ్చినారో చెప్పుము.

యోగా — ఉ॥ నా పెనిమిటి [illegible] జననభూపణమావసుంధరా
లోకసమాన [illegible] పుయిలోకమునందు [illegible]
[illegible] అ
మ్మాకని [illegible] చెప్పినదిట॥

దయా — బుద్ధుని [illegible] మీరామెగారితో చెప్పినారా లేదా?

యోగా — కాశి [illegible] గారితో చెప్పుమనెను చాటుగానుండి విన్నది కాబోలును.

దయా — ఏమని చెప్పినది.

యోగా — ఉ॥ [illegible] బాలకవేల [illegible]
లేఖ [illegible] వృథా [illegible] చేసి నీ
[illegible] మనము [illegible] యుం
[illegible] నీవు [illegible] లేవకో॥

అని నా [illegible] పలికించినది.

దయా — [illegible] ఫలమునని.

యోగా — [illegible] కదా.

దయా — నే [illegible] బోయెద.

(ఇద్దఱు నిష్క్రమణము)

ద్వితీయతరంగము—సుందరీపాణిగ్రహణము.

(యశోద, రాహులకమలలు.)

యశో—నాయనా యేమియిది దేవునిపూజకుఁ బోవానివాఁడు వున్నాఁడు (దృష్టిదీసి) నాయనా మొదలువచ్చినావున్నాఁడు.

పాట. సారంగ—త్రిపుట.

నాయనా యెందుకేగానము నుండితివి
నీయన్నప్రతిమాగాను నున్నది నీవు నమస్కరించవు రా॥
జడుసుకొంటివా యేమి యడుగవలెనా నిన్ను
బడిబడిగాంచెదవేమి ...॥

రాహు—లేదు అమ్మా! కాదు.

యశో—ఏమిటి నాయనా నా ముద్దుల కొడుకు ... దిగులుగా ... గుమ్మన్నావు గదా యెందుకు.—కమలా!

కమల—అమ్మా! ఇంకనుండు నాయనా ... యేదో ఆటలాడుకొనుచు ... అయ్యగారి అంటుకొని పోయి తోటలో ... తిరుగుచున్నాడు.

యశో—తాతయ్యగారి చిన్నతోటలో ...

రాహు—అమ్మా! ... అమ్మా ... నా ... ఏ ఏమ్మ ఎగ్గి కంపె ...

యశో—కమలా!

కమల—(వచ్చి) అమ్మా యేమి పిల్చినారు.

యశో—కొంచెము మంచినీళ్లు తెమ్మా నాయనకిమ్మా.

కమల—(రాహులునకిచ్చి మొలలోనించి) ... నాన్న ... ఇదిగో దానిమ్మపండ్లు ...

రాహు—బాగావుందే ...

కమల—మాల వెట్టుచున్నది.

రాహు—(సమాలుదు) బాగుంది ... అమ్మా ... నాకల్లు.

యశో—నాయనా నాకేగానున్నదిగాని యేమిటిన్నావు చెప్పవూ.

రాహు—ఏమిటేని చెవవిప్పి యెగ్గానును మాటే యగ్రగావున్నగే యేమిటో అప్పచ్చి అని తింగోనాన్నడే నాకుగాత్త చెట్లాగను నోట్లోవేసుకున్నాను దోసుకున్నానే [illegible] అమ్మా కళ్లుగనుకది పటుగేస్తుకొన్నాను వాడూ సితల [illegible] తేను మాంసమంతాడే.

యశో—ఏమి నాయనా అంనను మాంసముతిందవు మాయింటిలోనికి అదిరానీక పోవున్నది [illegible] నాబాబూ.

రాహు—మాంస [illegible].

యశో—[illegible].

రాహు—[illegible].

యశో—[illegible].

రాహు—[illegible].

యశో—[illegible].

రాహు—[illegible].

యశో—[illegible].

రాహు—[illegible] చిల్కలు పాలసలు [illegible] చంపతినడానికేనా

యశో—వాటిని [illegible].

రాహు—[illegible].

యశో— ఉ॥ ఏమిరా నాయనా! తెగువ యీవుపతెంద్రుణిబోలి వావుటే
[illegible] నెనిన [illegible] మునినిన్న నన్నన
[illegible] సదయుండనాశిపించుసుండాత్మ [illegible] యశో
[illegible] నానిసూటుండెవు ఆట్టివాడవా॥

రాహు—[illegible] నామీతం [illegible] వచ్చునా.

యశో—నాయనా [illegible] నేనేమి చెప్పుదురా తండ్రీ (దుఃఖము).

ఏంటి. [illegible]

రాహు— [illegible] యుండదే అమ్మా
[illegible] అమ్మా
[illegible] పోయుండదే
[illegible]
[illegible] అమ్మా [illegible]॥

యశో—గుమ్మపాలెక్కడ యిప్పుడుదొరుకుతవితండ్రీ.

రాహు—ఏమీ.

యశో—తాత్తయ్యగారి ఆవునూడలను విడిచివేస్తిని కుడుచుకొనిపోయెను.

రాహు—మూడలూ వాటి అమ్మలదగ్గరకేవెళ్లి కుడుచుచున్నాయే.

యశో—మనకు పాలేలాగుతండ్రీ.

రాహు—మరెట్లా.

యశో—కొన్ని మనముపితికికొని కొన్ని వానికి వదలిపెట్టవలయును.

రాహు—అట్లాఅయితే సరే నేనూ ఇకనువిడువనూ సగంపాలు మూడలకిమ్మని తాతయ్యగారితో చెప్తాలే.

యశో—నాయనా అచ్చినగుద్దినాపురా తండిగుణాలే అడుగునదేమున్నది.

రాహు—తండ్రేమిటీ చెప్పవుగా ఊ.

యశో—ఏమి చెప్పదు నాయనా.

పాట. కనాడా.

నుడువలేనురా తండ్రీ॥ నుడు॥
నడునేయిలేచినన్ను విడిచిపారిపోయెరా॥ నుడు॥
నేనెంతనిర్భాగ్యురాలనో నాయనా॥ నుడు॥
దీనురాలనగుచునేనీనోటితోనునీకు॥ నుడు॥

అయ్యో దౌర్భాగ్యదశ పూర్వజన్మమందు నేనెంతపాపము చేసుకొంటినో నా ముద్దుబిడ్డ పెదవిగదల్చి నాయనా అనుచుండగా వినుభాగ్యమునాకిప్పటికి లేకపోయెనే అఖండజ్ఞానసంపన్నుడై యెక్కడనో బహుశిష్యావృతుండై యున్నట్లు వినవచ్చెడిని యీబిడ్డను ఏడీనాయనాయని యడుగుచున్నాడే దుఃఖాగ్నిలో సమిధలువేసి ప్రజ్వల్లజేయుచున్నాడే ఏమిగతి ఎటులైన నాప్రాణవల్లభుని నొకసారి నాకన్నులంజూచినం జాలునే నాబిడ్డకితడేమీ తండ్రియని చెప్పియొప్పించి నాప్రాణంబుల విడచెదంగాక (అని) కమలా యిటుదగ్గరగూర్చుండుము.

కమల—ఏమి సెలవు.

యశో—కమలా! ఇదిగో ఎవ్వరికినితెలియకుండ మన ఉదయన అన్నయ్యనిటుబిల్చెదవా.

కమల—(వెళ్లి ఉదయునునితోవచ్చును)

ఉద—అమ్మాయీ! యేలనన్ను బిల్పించితివి.

యశో—అన్నా నాదురవస్థ నీకుంజెప్పవలసినదేమున్నది. రాజకుమారులు గయా సమీపంబున వటవృక్షముక్రిందనున్నారట ఆమహానుభావునితో నేనుజెప్పినట్లు కొన్ని సంగతులుచెప్పి మనసు కపిలవస్తుపురంబునకుం ద్రిప్పఁగలవాఁడవు నీవేయని నమ్మిపిల్పించితిని నేనును రేపుబయలుదేఱి రాహులునితో గపిలవస్తుపురంబునకుం బ్రవేశించెదను. నావచనంబులుగా ఈమాటలను జెప్పుము.

సీ॥ చిక్కారికట్టిన చింతకాయలతల కట్టుతోనెన్నాళ్లు నెట్టికొందు
వ్రితపట్టితాల్చిన ముతకజిల్లెడునార వలువతోనెన్నాళ్లు నిలచియుందు
కొలపోసిరెండుపూటలకద్దనేరావు పాలతోనెన్నాళ్లుబ్రతికియుందు
మూలగాబడియుత్తనేలపైకొంగిడి మైవాల్చియెన్నాళ్లు మనిసహింతు

గీ॥ ఇదిపగటివేళ యిదిరేయి యిదియుదయము
ఇదిగదా యస్తమయమనియెఱుఁగకొక్క
సరిగ నేడ్చుచునెన్నాళ్లుచావకుందు
దయగలదయేనియిమ్ము నీదర్శనమ్ము॥

ఇంకను.

సీ॥ ప్రేమతోనాపేరు జెట్టిపల్కించిన చిల్కలన్నియు నెట్లఁజేరెఁజామ్ము
ఆటకైనాకొంగు నంటిరాఁదోలిన హంసలన్ని కొలంకు లందెననుము
కోడిగానసనాదు కొప్పుపైనాడించు నెమలిపిల్లలుదారెనింగికనుము
గిఱరించిచెవియొద్దఁ గిచకిచలాడించు గొఱవంకలుపాలాల కరిగెననుము

గీ॥ కోరినాచేతఁబాడించు కొన్నవీణ
సాలెపురుగులగూళ్లతో జాలనిండి
మేడగదిలోన మూలవ్రేలాడుననుము
యువతిజీవచ్ఛవంబయి యుండెననుము॥

మఱియు.

సీ॥ చిన్ననాఁడెనీదు చేతిప్రసాదంబు స్వీకరించినదియీశిష్యురాలె
వయసువచ్చినవెన్క వదలకనీపాద సేవజేసినదియీశిష్యురాలె
అనుభవంబుననిన్ను నంటుచుదనలోనఁ జేర్చిపట్టినదియీశిష్యురాలె
మున్నున్నగానె నీమూలానవైరాగ్య సిద్ధిగాంచినదియీశిష్యురాలె

గీ॥ చెక్కిలిపదంబు పెట్టవే ఒక్కసారి
యనుపదద్వయమీరెంటికిని నడుమను
కూర్చితివి రెండువర్ణముల్ కోర్కెదీర
నవి యొకడసారి యోగమాయని యెనను॥

పదపడి.

సీ॥ అర్థరాత్రిని భార్యకావంత జెప్పక తారుటే కాఁబోలు దయయనంగ
ఎన్నటికాత్మనిన్నేడఁబాయనని చెప్పి జరుగుటే కాఁబోలు సత్యమనఁగ
ఆలిమూలాలిచేయటుద్రోచి మెత్తచాటిడుటకాఁబోలు నహింసయనఁగ
తల్లిఁదండ్రినిసతిఁదనయునాత్మఁదలంప మానుటకాఁబోలు జ్ఞానమనఁగ

గీ॥ మూఢురాలను దుఃఖసముద్రమందు
మునిఁగియున్నాను నాకొక్క ముక్కతనదు
పుణ్యమయమగు నోటితో బోధఁజేయ
రాదు గాబోలునని చెప్పిరమ్మపొమ్ము॥

మనసు నిలువక మఱియొకటి చెప్పెద వినుమనుము.

మీరుజన్మించిన యేడుదినములకే మీతల్లిగారు మాయాదేవి స్వర్గస్థురాలైనది మీవలన గర్భంబుదాల్చిన యేకు నెలలకే మీసాంగత్యంబు కపిలవస్తుపురంబునకు గరవాయె మీకునాయందు బొదమిన కుమార రాహులునకేడువత్సరంబులు నిండవచ్చుచున్నవి నాగతియెట్టులుండునో చూచెదము గాకయని నిరీక్షించుచుంటి నాయేమి! అక్రోధనులని బిరుదువహించిన పెద్దలుగదా మీరు. మూఢురాలనగు నామాటలకుం గోపింపరాదనియు మనవిచేయుము. అన్నా నీవువచ్చుదనుక ప్రాణంబులు నిలచియుండుసుమా త్వరగా జయసిద్ధింగనుము.

ఉద—చిత్తము అట్లుగానే పోవుచున్నాను.

(అందఱు నిష్క్రమణము)

తృతీయరంగము—వటవృక్షము

(బుద్ధుడు, శిష్యగణము ప్రవేశము)

బుద్ధు—అన్నలారా! ఇటువిండు ప్రత్యక్షానుమానాది ప్రమాణంబులవలన మానవులకుం దెలియనసాధ్యంబగు జగజ్జన్మాదికారణంబిట్టిదని చెప్పఁబూనువాఁడు

పరమమూఢుఁడు కార్యంబుచే కారణంబుండునని తెలిసికొనుట మాత్రిమే మనుష్యునకుం దెలియఁదగిన విషయము అదియెకించిద్జ్ఞత్వము సర్వకారణము దృష్టాంతరహితముగాన నవాఙ్మనసగోచరము అకారణంబగు కారణంబగు కారణము సత్యము ఏకము నిత్యమును జ్ఞానరూపంబునైయుండు దేశకాలనిమిత్తంబులచే ననవచ్ఛిన్నంబు అదియెట్టిదియైననేమి గుణరహితమును నిర్వికారమునునగు జ్ఞానియగు జీవి పరిశుద్ధవర్తనుండై ఫలంబనుభవించుట యనుభవసిద్ధంబు శమదమాదిగుణసంపత్తిగలిగి యహింసయేధర్మంబని యెఱిఁగి సర్వభూతంబులయందును దయఁగల్గి సమదర్శనుండై కామాదిశత్రువర్గంబుచే బీడింపంబడక స్వార్థపరాయణుఁడుగాక పరోపకారపరాయణతగల్గి జీవించుటకూడదనువాఁడు కలఁడా ఎల్లదేశంబులవారు ఎల్లమతంబులవారు పరమార్థకృత్యాచారణంబున నేకీభవించిన విషయమువినియే తక్కినమార్గములు పరస్పరవిరుద్ధంబులు మలినంబులునైయున్నయవి. ఇట్లు తెలిసికొనుటయే మోక్షము.

(ఉదయనుఁడు ప్రవేశము)

ఉద—(వచ్చి)

పాట

జోగీధర్మరాజా జోహార్ జోహార్ జోహార్ జోహార్॥ జోగీ॥
నరాధిపతనూజా జోహార్॥ జోగీ॥
విరాజన్మహారాజా జోహార్॥ జోగీ॥
అహోనాథతేజా జోహార్॥ జోగీ॥

బుద్ధ—(మాచిచేరుసట్లు) ఓహో ఉదయనుఁడు కాఁబోలును నిర్వాణక్షేమమా యేమివర్తమానములు.

ఉద—నన్ను మఱచితిరా.

బుద్ధ—కాదోయి క్షేమవర్తమానములడుగుచున్నాను.

ఉద—నేను నీచెలికాడనే.

బుద్ధ—(తనలో) ఏమియిది నేనొకటియడిగిన తానొకటిచెప్పుచున్నాడేమి (ఉదయనుని చెవులవంకఁజూచి) చెవులలో యేమొపెట్టుకన్నాడేమి తీసివేయుదునా (అని చేతితోదీయును).

ఉద—ఈమధ్య చెవులు జబ్బుచేసినవి వైద్యుఁడు మందిచ్చి చెవులలోనుంచినాఁడు

తీసివేయ్యవద్దు వద్దు.

బుద్ధు—నీవబద్ధములాడుచున్నావు (అని తీసివేసి) ఇప్పుడు చక్కఁగా వినఁగలవు.

ఉద—అయ్యో మీమాటలు చెవినిబడ్డతర్వాత నేనుతిరిగి కపిలవస్తువు ప్రవేశింతునా.

బుద్ధు—అవును గాని నీవుఅడిగినదానికి నేనుచెప్పనట్టి యుత్తరము లెట్లుగావిందువు పోనీ నామాటలువినినట్లయిన జ్ఞానధనము మూటగట్టుకొనియెదవు అక్కర లేదా!

ఉద—కపిలవస్తువునుండి అయిదువందలమంది తమదగ్గరకువచ్చినారు జ్ఞానధనము సంపాదించుకుని యిక్కడనేయుండిపోయినారు గదా నేనును అంతేనా.

బుద్ధు—అయిన నేమియిబ్బంది.

ఉద—అట్లాగేవినియెదగాని తమరు కపిలవస్తువున కొక్కసారి దయచేయవలయునని నాకోరిక అట్లుగానే వచ్చెదనని వాగ్దానముచేసినయెడల మీరెన్ని చెప్పినను వినియెద.

బుద్ధు—అట్లేచేసెదను గాని యేమితొందర.

ఉద—అయ్యా యశోధరాదేవిగారిట్లుగాచెప్పిరి (చిక్కురికట్టిన మొదలు నాల్గు సీసములు తుదివ్రాయు చెప్పును).

బుద్ధు—ఉదయనా నేనయిదారుదినములలో వచ్చుచున్నాడనని చెప్పుము.

ఉద—చిత్తము. చిత్తము. త్వరగా పోదునా.

బుద్ధు—మంచిది (శిష్యులతో).

అన్నలారా! నేను కపిలవస్తుపురంబునకుం బోయెద నామతవ్యాప్తియచ్చట నుంగూడ సాధ్యమైనవరకుం జేయవలసియున్నది. మీరును ఇష్టముచొప్పున నావెంటనుండుడు.

శిష్య—చిత్తము గురుస్వామీ.

(అందఱు నిష్క్రమణము)

చతుర్థరంగము—శుద్ధోదనమందిరము.

(యశోధర, రాహులకుమారుడు, శుద్ధోదనుడు, గౌతమి ప్రవేశము).

శుద్ధో—ఉదయనుఁడువచ్చి చెప్పినప్రకారము సిద్ధార్థుడు రావలసిన దినమిదేకదా,

రాహు—సిద్ధార్థుఁడెవ్వడే అమ్మా.

యశో—నాయనా నిలువనివ్వవుకదా వచ్చునుగా చూచెదవుగాని తండ్రీ ఏమియేడ్పిస్తావు మీనాయనగారే (కన్నీళ్లు పెట్టుకొను ముందుగాబిడ్డనితో నిలుచుండును).

(తెరలో)

శ్రీమన్మహారాజ రాజకిరీటవిరాజిత పద్మరాగ నీరాజితచరణయుగళ దివ్యజ్ఞానవిభవాభిరామ దయాసత్యశౌచాద్యనంత కల్యాణగుణసమేత అహింసాధర్మసంస్థాపనాచార్య ఆదినారాయణ నవమావతార నిఖిలదేవగంధర్వ యక్షకిన్నరకింపురుష సంస్తూయమాన మనోవాక్కాయశక్తి సంకలితపరమతత్త్వప్రకాశక జగద్దీపక ధర్మజ్ఞ సుగత సుమంతుభద్ర భగవత్ మారజిత్ లోకజిత్ జిన మాయాదేవీతనూజ శౌద్ధోదని గౌతమి అర్కబంధు ముఖబిరుదాంకితుండగు యతిశిఖామణి బుద్ధదేవ సిద్ధార్థ స్వాములవారు వచ్చుచున్నారు.

యశో—(రాహులుం బ్రక్కనుంచుకొని సిగ్గుతో భయముతో కంపముతో దుఃఖముతో అడుగులు తడబడ ముందుకునడచుచుండగా)

బుద్ధు—(పరిమిత శిష్యులతో వచ్చును).

శ్లో॥ దయా సిద్ధిరేవాస్త్వహింసాస్తులోకే
సదాన్తిస్సశాంతిస్సనీతిస్సదాపి
స్వరాదిప్రసక్తిః పునర్జన్మహేతు
ర్భజధ్వంనిరాకారనిర్వాణమేకమ్॥

యశో—(ఏడ్చుచు బిడ్డను పాదములమీద వైచి బుద్ధునింగాఁగలించుకొనియుండును).

పాట

నాథా నాథా నాప్రాణనాథా
నాటికి నేడా దర్శనము॥ నాథా॥

(తలయెత్తి చూచి)

మేలైనకాశ్మీర శాలుగప్పినమేను
రోలాయోర్చెను యిట్టిత్రోలుగప్పటకు॥ నాథా॥
కలవిప్పనిదురబొమ్మని నాకుసెలవిచ్చి
గడిగుమ్మముమదాట గాల్లెటులాడే॥ నాథా॥

ఎఱుగుదువేకదా యేనూగర్భిణినని
పురమైనదాటించి పోవైతివి గా॥ నాథా॥
మగబిడ్డఁబుట్టిన మాటైనదెలిసితో
తగదాయె నా నీమతంబేమిమతమో॥ నాథా॥

బుద్ధ — ఎందుకుదుఃఖించెదవు కర్మవశంబులై సుఖదుఃఖంబులుండు కామినీ నీవును సౌగతంబుపూని జ్ఞానంబున నిర్వాణంబునందుము శిష్యగణంబుతో నిన్నును లెక్కఁగొంటిని కపిలవస్తుపురనందేయుండి స్త్రీజనంబుల కహింసాదులుపదేశించుచుండుము నీకుపదేశంబుజేయుకొరకును పురజనులకు నామతంబువెల్లడిచేయుటకును రెండు మాసంబులిచ్చట నేయుండెద. లోపలికిఁబొమ్ము.

రాహులుని లేవనెత్తి (ముద్దుపెట్టుకొని)

చ॥ ఎఱుగుదునీవు నాతనువ వేయనియేడ్చెదవేలయూరకో
మ్మెఱుగవులోకయాత్రత్వదభీప్సితసిద్ధిఘటిల్లు రాజవై
ధరఁబొగడొందినామతము దప్పకయేలుముకొల్వుగద్దెపై
పరతరసౌఖ్యహేతువగు బాటకుజేరెదుగాక రాహులా॥

(ఇద్దఱు నిష్క్రమణము)

—(దుఃఖము) నాయనా నీకీపాటెక్కడవచ్చినదోయి అహో దైవమా నాకేమిగతి చెప్పెదవు బిడ్డా నీవేయేడుగడయని నమ్మితిగదా నాకన్నులుచేసుకొనిన పాపము నిన్ను సింహాసనంబునం గూర్చుండఁగాజూడనైతిగదా,

ద్ధ— క॥ అమ్మా యేటికిదుఃఖము
నమ్మిత్రిజగమెల్ల నేలజాలినవాఁడుక్
బొమ్మయనుకొమ్ము నిర్వా
ణమ్మును బొందంగఁగలఁడె జ్ఞానరహితుఁడై॥

దయాసత్యశౌచాదివిహీనుండై స్వార్థపరాయణత్వమున సింహాసనస్థుండగుటచే బుద్ధత్వమ్ము పీడితుండుగావుట యెన్నటికిందప్పదు నిరాకార నిరామయంబగు నవ్యయపాదనంబగు మార్గంబిదియని నమ్ముము నీవుదుఃఖింపఁబనిలేదు దయాహింసావర్జనంబులు ఆచరణంబునను బ్రచారణంబునను బరమధర్మంబులని స్త్రీ సముదాయంబుల కుపన్యసించుచు నీగోడలితోడంగూడ జీవితంబుంగడపుము. అదిగో అయ్యగారువచ్చుచున్నారు.

గౌత—(లోపలికి వెళ్లును)

శుద్ధో—(వచ్చిచూచి తలయూచి కొంచెమాలోచించి దయతోను దుఃఖముతోను కోపముతోను).

ఉ॥ ఓరకుమార చేసినమహావ్రితముల్ జపహోమదానముల్
భూరిధరామరప్రితతి పూజలునాకిటువంటిపుత్త్రినిం
గూరిచె నేరదండమును గుండికగంతయుఁబొంత దాల్పగా
గోరికయెట్లుప్రట్టె రిపుకోటికిగోరకదీరనేటికిన్॥

బుద్ధు—(తండ్రిపాదములకు నమస్కరించి)

క॥ పరమార్థమొకటిచెప్పెద
పరలోకము లెల్ల సకలబాధలకొరకే
తిరమైనదిజన్మపరం
పర నుందనిముక్తి లోకపాలకతల్లజా॥

ఈతుచ్ఛభోగంబులవలన నేమిప్రయోజనము వేయిమాటలేల సప్తద్వీపములం బరిపాలించినను మనుజుని యాశకుమేరయున్నదా ఏల ఈయాశ పరోపకారచింతరాకదా పుణ్యంబు ఇంద్రియనిగ్రహంబును శమదమాదిగుణసంపత్తియు సమదర్శనంబును భూతదయయు అహింసయు బ్రిజ్ఞానసాధనంబులై మోక్షంబు నిచ్చుగావున నేజేసినతప్పులేదు క్షమించి నామార్గము నెల్లరునవలంబించునట్లనుగ్రహింపుము. శాంతి శాంతి శాంతి.

యశో—(బాలునితోవచ్చి, మంగళమిచ్చును)

పాట. సురటి.

సదాస్తుశుభమంగళమ్ - నిరాకులమ్
మదాదితిప్రగుణ - భిదానిరర్గళమ్॥ సదా
దయాసత్యశౌచభూషితాయ - భయభ్రాంతిశంకారహితాయ
గయాకలితసౌగతసుమతాయ - గయావటసమీపస్థితాయ॥ సదా
తథాగతాయధర్మరాజాయ - పదాగ్రపతితసకలరాజాయ
విదారితాంబుచరధ్వజాయ - వదాన్యశుద్ధోదనతనుజాయ॥ సదా
సమస్తజనసుఖసాధనాయ - ప్రమాదాదిదుర్గుణమథనాయ
శమాదిసద్గుణధనాయ జినాయ - రమాధీశనవమావతరణాయ॥ సదా

బుద్ధనాటకము సంపూర్ణము.